ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 273 పేజీలు: 16 వెల: 6.50

**పరిశోధనలే దేశ భవిష్యత్తు: ప్రధాని మోడీ** 5లో

**పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది!: ట్రంప్**

# 20 వేల కోట్ల పెట్టుబడులు


సోమవారం లండన్‌లో హిందుజా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

## ముందుకొచ్చిన హిందుజా గ్రూప్

**సిఎం చంద్రబాబు సమక్షంలో ఎపి ప్రభుత్వంతో ఎంవోయు**

**విశాఖలో పవర్ ప్లాంట్ సామర్థ్యం మరో 1600 మెగావాట్ల ఉత్పత్తికి పెంపు**

**రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాట్లు**

**కృష్ణాజిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటు**

**విజయవాడ, నవంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు హిందుజా గ్రూప్ పెట్టుబడులకు ముందుకు వచ్చింది. లండన్‌లో వ్యక్తిగత పర్యటన నిమిత్తం వెళ్లిన సిఎం చంద్రబాబు మరో వైపు ఎపికి పెట్టుబడులను ఆక ర్షించే దిశలో అక్కడి పారిశ్రామిక వేత్తలతో విస్తృ తంగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరప్‌లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. రాష్ట్రంలో బలీయంగా ఉన్న ఉపరితల, రోడ్డు రవాణా, సముద్రయాన వ్యవస్థలను గురించి వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఎపిలో అందు బాటులోకి వస్తున్న విమానాశ్రయాలు, ప్రస్తుతం ఉన్న ఎయిర్‌పోర్టులు గురించి తెలిపారు. రహదారి రవాణా వ్యవస్థల గురించి వివరించారు. పోర్టుల అభివృద్ధిని గురించి వివరించారు. రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇతరంశాలపై వారికి వివరించారు. ఈ నేపథ్యంలో ఎపిలో >>2

## లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం భేటీ

**రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు ఈ నెలలో శంకుస్థాపన** 2లో



## నెత్తురోడిన రోడ్లు

**బాపట్ల జిల్లా కర్లపాలెం వద్ద కారు, లారీ ఢీ**

**నలుగురు దుర్మరణం, ఇద్దరికి గాయాలు**

**మృతులంతా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు బంధువులే**

**కర్లపాలెం,నవంబరు 3,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతి పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు ఇరువురి తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నరసాపూర్ నుంచి బాపట్ల వైపు వస్తున్న లారీని బాపట్ల నుంచి కర్లపాలెం వస్తున్న కార్ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరి గింది. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు వ్యక్తులు చనిపోగా ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. కర్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాసన సభ్యుని కుమార్తె పెళ్ళి సందర్భంగా నిర్వహించిన వేడుకల కార్యక్రమానికి హాజరై తిరిగి వెళుతూ ఉండగా సత్యవతి పేట వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు(65), ఆయన భార్య బేతాళం లక్ష్మి(60), బలరామరాజు వీపరాలు గాదిరాజు పుష్పవతి (60). ముదుచారి శ్రీనివాసరాజు (54) అక్కడికక్కడే మృతి చెందారు వీరితో పాటు >>2

## చేవెళ్లవద్ద బస్సును ఢీకొన్న టిప్పర్





**19 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు**

**మృతుల్లో శిశువుతో సహా 10 మంది మహిళలు**

**రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం**

**ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

*అమ్మా వెళ్లొస్తా... నాన్న వెళ్తున్నా... ఇవే ఆ చిన్నారుల చివరి మాటలు... భేటీ... పాప జాగ్రత్త... ఇవే వాళ్ల ఆఖరి పలు కులు... చివరి చూపులు... అమ్మా చదువుకోవాలి... ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నాయి... వెళ్లొస్తానంటూ చెప్పిన ఆ కూతుళ్ల మాటలు ఆగిపోయాయి. ప్రేమానురాగాలతో భర్తను చూస్తాననే ఆశతో బయలుదేరిన మహిళ... మెట్టినింటికి చేరకుండానే ప్రాణాలు కోల్పోయింది. భార్యను ఆస్పత్రికి తీసుకెళ్తూ దంపతులు కన్నుమూశారు. ఇలా ఎన్నో ఆశలతో బయలుదేరి ప్రయాణికులు గమ్యం చేరకుండానే అనంత లోకాలకు వెళ్లిపోయారు. సోమవారం ఉదయం చేవెళ్ల రహదారిపై ఆర్‌టిసిబస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులది ఒక్కొక్కరిది ఒక్కో గాథ. అంతా క్షేమం అనుకున్న సమయంలో బస్సు ప్రమాద సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు కన్నీరుమున్నీ రయ్యారు.*

వివరాలు '8'లో



## జైపూర్‌లో టిప్పర్ బీభత్సం 2లో

**పార్క్ చేసిన వాహనాలపై దూసుకెళ్లిన వైనం**

**14 మంది దుర్మరణం**

**50 మందికి పైగా గాయాలు**



## ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా బొజ్జిరెడ్డి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ (ఎస్‌టి)ఛైర్మన్, మెంబర్లను నియమించింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 155ను విడుదల చేసింది. కమిషన్ ఛైర్మన్‌గా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన సొల్ల బొజ్జిరెడ్డిని నియమించారు. మెంబర్లుగా గొర్లె సునీత(రంపచోడవరం ఎస్‌టి), కద్రకమల్లేశ్వరరావు (కురుపాం), కాకిలక్ష్మి (రంపచోడవరం), సాయిరాంకిల్లో (అరకువ్యాలీ) పి.వెంకటప్ప (గుంతకల్లు) నియ మించారు. వీరందరూ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగ నున్నారు.


## జోగి బ్రదర్స్‌కు 13 వరకు రిమాండ్

**నెల్లూరు జైలుకు తరలింపు**

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేష్‌కు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండును విధించింది. రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రాముకు కూడా న్యాయమూర్తి రిమాండు విధించారు. జోగి రమేష్,రామును పోలీసులు విజయవాడ జైలుకు తరలించారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తూర్పు ఎక్సైజ్ శాఖ కార్యాల యంలో జోగి రమేష్‌ను సుమారు 12 గంటల పాటు సిట్ అధికారులు విచారిం >>2

## విశాఖ సమ్మిట్‌పై గంపెడాశలు

- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలకు అవకాశాలు
- 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు వస్తున్నారు
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే భారీ పరిశ్రమల రాక
- విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసిపి... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం
- సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి లోకేష్



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, నవంబరు 3 ప్రభాతవార్త:** విశాఖ పట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామిక రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 సన్నాహక ఏర్పా ట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షి ంచారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనుల శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్‌కు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్టవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300 మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారంఉంది. సమ్మిట్‌లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72 మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్‌లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక**

ఆంధ్రప్రదేశ్‌లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్క రాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టిసిఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యుపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూ కట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి.

**అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీ కరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే >>2


సోమవారం తాడేపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## ధాన్యం కొనుగోలు షురూ!

**తాడేపల్లిగూడెంలో ప్రారంభం**

**51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**

**కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50వేల తార్పాలిన్లు ఉచితంగా అందజేస్తాం**

**అభివృద్ధి, సంక్షేమం రెండు జరగాల్సిందే: మంత్రి నాదెండ్ల**

**తాడేపల్లిగూడెం, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 51లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగో లుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందేడ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో రాష్ట్రంలోనే మొట్ట మొదటి ఖరీఫ్‌ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50 వేల తార్పాలిన్లను ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేయడం జరిగిందని, ఎక్కడ గన్ని బ్యాగులు కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలిం చేందుకు 34 వేల వాహనాలను ఏర్పాటు >>2



## అనిల్ అంబానీకి ఇడి షాక్

**ఇల్లుతోపాటు రూ. 3,084 కోట్ల ఆస్తులు జప్తు**

**మనీ లాండరింగ్ కేసులో చర్య**

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్ (ఇడి) గట్టిషాక్ ఇచ్చింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్), రిల యన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సి ఎఫ్‌ఎల్) సంస్థల్లో ప్రజాధనాన్ని పక్క దారి పట్టించారన్న ఆరోపణలతో ముడి >>2

### ఏనుగుల బెడద నివారణకు

# ఎఐ ఆధారిత వ్యవస్థ


చిత్తూరు జిల్లాలో సౌర శక్తి సాయంతోఏర్పాటుచేసిన ఎఐ ఆధారిత వ్యవస్థ

**చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు**

**పంటల నష్టం నివారించడం లో కీలక పాత్ర**

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడి**

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచా రాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పంటలను ధ్వంసచేస్తున్న ఏనుగుల తాకిడిని తట్టుకునేందుకు చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఎఐ ఆధారితమై ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఎపికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామా ల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజ లకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈవ్యవస్థ ఏనుగుల సంచా >>2



## 20న తిరుమలకు రాష్ట్రపతి ముర్ము

**తిరుమల, నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం ఈనెల 20న విచ్చేస్తున్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ఆమె తోలుత 20వతేదీ సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారిని దర్శించుకుంటారు. 21న ఉదయం తిరుమలేశుని సేవలో పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటనతో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపడుతోంది.

4-11pg2exHMNWJQE.qxd:4-11pg2exHMNWJQE.qxd 1/1/02 6:15 AM Page 1





సోమవారం లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం భేటీ

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:**పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల ప్రాంతమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. విస్తారమైన కోస్టల్ తీరం,వివిధ వాణిజ్య అంశాల్లో ప్రభుత్వ పరమైన సహకారం అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఏఐ, క్వాంటం కంప్యూటర్ రంగంతో పాటు,పర్యాటక రంగంలోను, విద్యుత్తు రంగంలోను అభివృద్ధికి ప్రణాళికయుతంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఆయన లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ అయిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో భేటీఅయ్యారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సంస్థను సీఎం ఆహ్వానించారు. ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో కలిసి పనిచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లక్ష్యాలను ఆయన వారికి వివరించారు. రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులను కోరారు. లండన్ లోని వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుస సమావేశాలు.. లండన్ లోని వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో సమావేశమైయ్యారు.

రోల్స్ రాయస్ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రొపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా రోల్స్ రాయస్‌కు ఏపీలో ఉన్న అవకాశాలను, వనరుల గురించి రోల్స్ రాయస్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎపిలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని రోల్స్ రాయిస్ సీటీఓ గ్రేడీ స్మిత్ కు సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖ, తిరుపతిలలో జిసిసి ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.. ఎస్ఆర్ఎం ,ఎంఆర్ఎం, గ్రూప్ ఛైర్మన్ శైలేష్ హిరనందానీతోను ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు.

# 13 వరకు రిమాండ్

>> చారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు రిమాండు విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ క్రమంలో కల్తీ మద్యం కేసు లో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు ఇవాళ (సోమవారం) తరలించారు. ఈ రోజు తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేష్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని ఈ రోజు మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్ ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.

# 20 వేల కోట్ల పెట్టుబడులు

>> ఉన్న పెట్టుబడుల అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించిన అనంతరం హిందూజా గ్రూప్‌తో ఎపి ప్రభుత్వ ఒప్పందం చేసుకుంది. హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపిలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్‌ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయం తీసుకుంది. విశాఖలో ఉన్న హిందుజా పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని మరో 1,600 మెగావాట్ల ఉత్పత్తి పెంచేందుకు ఒప్పందం, రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసే అంశంపై ఒప్పందం చేసుకుంది. కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు అంశంపై కుదిరిన అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఎపిలో గ్రీన్ ట్రాన్స్ పోర్ట్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేలా సహకరించనున్నట్లు హిందూజా గ్రూప్ వెల్లడించింది. హిందూజా గ్రూప్ ప్రాతినిధ్యాన్ని విశాఖలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు సిఎం చంద్రబాబు ఆహ్వానించారు.

## రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు
# ఈ నెలలో శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు ఈ నెలలో భూమిపూజ నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి రెండు దశల్లో కలిపి రూ.1,37,400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ ఉక్కు కర్మాగారం, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రక్షణ రంగానికి చెందిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల నిర్మాణ పనులు ఒకే నెలలో ప్రారంభించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ కార్యక్రమాలకు ఆయా శాఖల కేంద్ర మంత్రులు రానున్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కేఎస్ఎస్ఎల్‌కు ఈ నెల 6న శంకుస్థాపన చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. బ్రిటన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 5న రాష్ట్రానికి తిరిగి రానున్నారు. అందుకు అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించారు. సైన్యానికి అవసరమైన రక్షణ పరికరాలను తయారు చేసే డిఫెన్స్ ఎనర్జిటిక్స్ యూనిట్‌ను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇక్కడ ఆయుధాల్లో మందుగుండు సామగ్రిని నింపడం, తుపాకీ తూటాలను కేఎస్ఎస్ఎల్ తయారు చేస్తుంది. దీనికి 1,000 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. మొదటి దశలో రూ. 1,000 కోట్లు, రెండో దశలో రూ. 1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. రక్షణ రంగానికి అవసరమైన ఆయుధ సామగ్రి తయారీ, పరీక్షించే యూనిట్‌నూ ఏర్పాటు చేయనుంది. ఇందుకు మరో 500 ఎకరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో భారీ ఉక్కు కర్మాగారానికి ఈ నెల 14న శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయెల్ హాజరవుతారని అధికారులు తెలిపారు. ఈ నెల 14, 15న విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు కేంద్రం తరఫున ఆయన రానున్నారు. ఇదే సమయంలో ఉక్కు కర్మాగారానికి భూమిపూజ కూడా చేస్తారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ 2029 నాటికి పూర్తి కానుంది. ఇక్కడ ఏటా 8.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థంతో యూనిట్ అందుబాటులోకి వస్తుంది. రెండో దశను 2033 నాటికి పూర్తి చేయాలన్నది సంస్థ లక్ష్యం. ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు సొంతంగా పోర్టును సంస్థ నిర్మించనుంది. ఈ ప్రాజెక్టులకు 2,020 ఎకరాలను బుచ్చిరాజుపేట, చందనాడ, డీఎల్ పురం, రాజయ్యపేట, వేంపాడు గ్రామాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

# నెత్తురోడిన రోడ్లు

>> కారులో ఉన్న గాదిరాజు వైష్ణవి (11) చీరాల ఐకాన్ హాస్పిటల్‌లో, గాదిరాజు జయంత్ వర్మ, (13) గుంటూరు రమేష్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. . వీరు ప్రాణాపాయం నుంచి బయటపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే కర్లపాలెం ఎస్సై రవీంద్ర సిఐ శ్రీహరి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరి క్షతగాత్రులను వెంటనే వైద్యశాలకు తరలించారు .అనంతరం నాలుగు మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. రెండు వాహనాలు కూడా అతివేగంగా రావటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.



## వారం - వర్జ్యం

**04-11-2025,** మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి రా.10.33
రేవతి మ.12.31, స్వాతి కార్తె
వర్జ్యం : ఉ.6.08-7.32
దు.ఉ.8.25- 9.11
2) రా.10.14-10.59
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:**శ్రమించి పనులు పూర్తి చేసు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** ఇతరుల విషయాలలో అతి జోక్యం వల్ల అబాసుపాలవుతారు. ఉద్యోగులకు అను కోకుండా బదిలీలు ఉంటాయి.

**మిథునం:** బంధువుల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటాయి.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఆభరణాలు కొనుగోలుచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** వాహనాల విషయంలో కాస్త మెలుకువ అవసరం. కోపతాపాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు.

**తుల :** అందివచ్చే అవకాశములను నేర్పుతో మీకు అనుకూలంగా మార్చుకోండి. ఉద్యోగులకు అనుకోకుండా బదిలీలు ఉంటాయి.

**వృశ్చికం:** వైరి వర్గం వలన ప్రయోజనాలు చేజారిపోవచ్చు. వాహనయోగం కలదు. జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి.

**ధనుస్సు:** సంతాన విద్యాభివృద్ధి బాగుంటుంది. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది. నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది.

**మకరం:** జీవితభాగస్వామి నుండి సలహాలు స్వీకరిస్తారు. విందు, వినోదాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బంధువుల కలయిక. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**మీనం:**కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. కొత్త కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఉత్తరాఖండ్ సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# జైపూర్‌లో టిప్పర్ బీభత్సం

**జైపూర్, నవంబరు 3:** దేశంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ జైపూర్‌లో ఓ టిప్పర్ బీభత్సం సృష్టించింది. హార్మద ప్రాంతంలోనిరద్దీగా ఉండే సికార్ రోడులో వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. లోహామండీ ప్రాంతంలో మధ్యాహ్నం 1 గంట సమయంలో ఈ ఘటన జరిగింది. అతి వేగంతో వచ్చిన టిప్పర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న పలు వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో ఆ వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు14మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికి గాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లోహామండిపెట్రోలు పంపునుంచి హైవేపైకి వసునతన్న డంపర్‌కు ఒక్కసారిగా బ్రేకులు విఫలం కావడంతో అదుపు తప్పి పార్కింగ్‌చేసి ఉన్న వాహనాలను ఢీకొట్టింది. ఈ వాహనాలను ధ్వంసంచేస్తూ సుమారు 300 మీటర్లవరకూ వాటిని ఈడ్చుకుని వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బైకులు, ఆటో రిక్షాలు ఇతర చిన్నవాహనాలన్నింటినీ కూడా చిత్తుచేస్తూ ముందుకు పోయింది. లోపల చిక్కుకున్న వారిని ప్రత్యక్ష సాక్షులు బయటకు తీసుకువచ్చారు. ముగ్గురి పరిస్థితి మరింత విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

# యువతి కిడ్నాప్, గ్యాంగ్ రేప్!

**చెన్నై, నవంబరు 3:** తమిళనాడులోని కోయంబత్తూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ కళాశాల విద్యార్థినిని ముగ్గురు దుండగులు అపహరించి, సామూహిక అత్యాచారానికి పాల్పడిన అమానుష ఘటన ఆదివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నగరంలోని విమానాశ్రయం సమీపంలో ఈ ఘాతుకం జరిగింది. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. బాధితురాలు తన స్నేహితుడితో కలిసి ఉన్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వారిపై దాడి చేశారు. ముందుగా ఆమె స్నేహితుడిని తీవ్రంగా గాయపరిచి, అనంతరం యువతిని బలవంతంగా అపహరించుకుపోయారు. ఈ ఘటనతో షాక్‌కు గురైన బాధితురాలి స్నేహితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలానికి సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న యువతిని గుర్తించారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈకేసును అత్యంత తీవ్రంగా పరిగణించిన పోలీసులు, నిందితులను పట్టుకోవడానికి ఏడు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. నిందితులను గుర్తించడానికి పోలీసులకు కీలకమైన ఆధారం లభించినట్లు తెలుస్తోంది. ఈ దారుణానికి పాల్పడటానికి ముందు నిందితులు ఒక బైక్‌ను దొంగిలించినట్లు కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. పరారీలో ఉన్న ముగ్గురు నిందితుల కోసం పోలీసులు నగరం మొత్తం జల్లెడ పడుతున్నారు.

# నాపై ఆరోపణలన్నీ రాజకీయ కుట్రలే!
## విమర్శలు కొట్టిపారేసిన ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్యాష్ పటేల్

**న్యూయార్కు, నవంబరు 3:** ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాష్ పటేల్ తన గర్ల్‌ఫ్రెండ్ ప్రదర్శనకు హాజరయ్యేందుకు ప్రభుత్వ విమానాన్ని ఉపయోగించారంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించారు. ఇవి అసహ్యకరమైన, నిరాధారమైన ఆరోపణలని, రాజకీయంగా తనను లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. గతనెల 25న పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీలో జరిగిన ఓ రెజ్లింగ్ ఈవెంట్‌లో కంట్రీ సింగర్ అలెక్సిస్ విల్కిన్స్ ప్రదర్శన ఇచ్చారు. ఇందుకోసం ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఏకంగా 60 మిలియన్ డాలర్ల విలువైన ప్రభుత్వ జెట్‌లో వెళ్లారని ఎఫ్‌బీఐ మాజీ ఏజెంట్ కైల్ సెరాఫిన్ తన పాడ్‌కాస్ట్‌లో ఆరోపించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంటే, ఈయన మాత్రం మన డబ్బుతో గర్ల్‌ఫ్రెండ్‌తో గడిపేందుకు విమానంలో వెళతారా అంటూ సెరాఫిన్ ప్రశ్నించడంతో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వివాదంపై ఎఫ్‌బీఐ స్పందించి వివరణ ఇచ్చింది. భద్రతా కారణాల దృష్ట్యా డైరెక్టర్ వ్యక్తిగత పర్యటనలకు కూడా బ్యూరో విమానాన్ని ఉపయోగించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. అయితే, అధికారికేతర ప్రయాణాలకు అయ్యే ఖర్చును కాష్ పటేల్ ముందుగానే ప్రభుత్వానికి చెల్లిస్తారని, ఆయన ప్రయాణాలు నిబంధనలకు అనుగుణంగానే ఉంటాయని అధికారులు తెలిపారు. నన్ను ఎంతైనా విమర్శించండి, కానీ నా వ్యక్తిగత జీవితంపై, నా చుట్టూ ఉన్నవారిపై దాడి చేయడం సిగ్గుచేటు" అని ఆయన పేర్కొన్నారు.

# ఎఐ ఆధారిత వ్యవస్థ

>> రాన్ని గుర్తించడంతోపాటు వాటిని స్వల్పంగా భయపెడతాయని తెలిపారు. ఏనుగులను గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకి హెచ్చరిక సంకేతాలు పంపుతాయని తెలిపారు. తద్వారా అటు మనుషులు, ఇటు వన్యప్రాణులకు రక్షణ వ్యవస్థలా ఉపయోగపడతాయని వివరించారు పవన్ కల్యాణ్. 120 మీటర్ల పరిధి నుంచి 60 మీటర్ల దూరం వరకు సున్నిత ప్రాంతాలను ఈ వ్యవస్థ నిరంతరం పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. పంటల నష్టాన్ని నివారించడంతోపాటు మనుషులు - ఏనుగుల మధ్య సంఘర్షణను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల దార్శనిక నాయకత్వంలో ఒక స్థిరమైన లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎఐ ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఎపికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# అనిల్ అంబానీకి ఇడి షాక్

>> పడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఆయనకు చెందిన రూ.3,084 కోట్ల విలువైన 40కి పైగా ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు గతనెల31న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. జప్తు చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్‌లో ఉన్న అనిల్ అంబానీ కుటుంబ నివాసం, న్యూఢిల్లీలోని రిలయన్స్ సెంటర్‌తో పాటు పలు నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఉన్నాయి. ఈ ఆస్తులు ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబై, పుణె, థానే, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో విస్తరించి ఉన్నాయి. 2017-19 మధ్యకాలంలో యెస్ బ్యాంక్ ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్‌లో రూ.2,965 కోట్లు, ఆర్‌సిఎఫ్ఎల్‌లో రూ.2,045 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. అయితే 2019 డిసెంబరు నాటికి ఈ పెట్టుబడులు నిరర్ధక ఆస్తులుగా (ఎన్‌పిఏ) మారాయి. ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ నుంచి రూ.1,353 కోట్లు, ఆర్‌సిఎఫ్ఎల్ నుంచి రూ.1,984 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. సెబీ నిబంధనల ప్రకారం రిలయన్స్ నిప్పాన్ మ్యూచువల్ ఫండ్ నేరుగా అనిల్ అంబానీ గ్రూప్ ఆర్థిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టడంపై ఆంక్షలు ఉన్నాయి. ఈ నిబంధనలను అధిగమించేందుకు, మ్యూచువల్ ఫండ్లలోని ప్రజాధనాన్ని పరోక్షంగా యెస్ బ్యాంక్ ద్వారా ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్, ఆర్‌సిఎఫ్ఎల్ సంస్థలకు మళ్లించినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత ఈ ఆర్థిక సంస్థలు, అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌కు చెందిన ఇతర కంపెనీలకు రుణాలుగా అందించాయి. చాలా సందర్భాల్లో ఎలాంటి తనిఖీలు లేకుండానే రుణాలను స్పీడ్‌ప్రాసెస్ చేశారని ఇడి గుర్తించింది. దరఖాస్తు, మంజూరు, ఒప్పందం అన్నీ ఒకే రోజు జరిగిపోయాయని, కొన్నిసార్లు దరఖాస్తు చేయడానికి ముందే నిధులు విడుదలయ్యాయని దర్యాప్తులో వెల్లడైంది. దీనిని ఉద్దేశపూర్వకమైన, స్థిరమైన నియంత్రణ వైఫల్యాలుగా ఈడీ వివరించింది. ఇడి తన దర్యాప్తును రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్)కు కూడా విస్తరించింది. ఇందులో రూ.13,600 కోట్లకు పైగా వ్యవస్థీకృత రుణ మోసాలు జరిగినట్లు గుర్తించింది. ఈ మొత్తంలో రూ.12,600 కోట్లను అనుబంధ సంస్థలకు మళ్లించగా, మరో రూ.1,800 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్ల ద్వారా గ్రూప్ కంపెనీలకు తరలించారు. ఈ నేరంలో భాగమైన మరిన్ని ఆస్తులను గుర్తించే పని కొనసాగుతోందని, జప్తు చేసిన ఆస్తుల ద్వారా రికవరీ చేసిన మొత్తం చివరికి ప్రజలకే చెందుతుందని దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది.

# సమ్మిట్‌పై గంపెడాశలు

>> అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసర మైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, అగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మాధ్యేయం. విశాఖ పట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్‌గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ**

విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటి వరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్‌డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఎకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్ కు వెళ్తున్నాం, నవంబర్‌లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసేస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం. కులం, మతం, ప్రాంతంముసుగులో కొందరు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఎవరేంచేస్తున్నారో మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం.

**పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్**

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ఫ్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేశాం.

**క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టి**

మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్‌లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ.13వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్‌లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

# ధాన్యం కొనుగోలు షురూ!

>> చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజున 12 వేల సిబ్బందితో 34 వేల ట్రాక్టర్లు లారీలు తో దాదాపు నాలుగు వేల రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలోనే మొట్ట మొదటిసారి వాట్సాప్ ద్వారానే మీరు కోరుకొన్న మిల్లుకు, నచ్చిన తేదీల్లో దాన్ని అమ్ముకునేందుకు సాంకేతికతను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని అందరూ సహకరించాలని ఇంత భారీగా జరుగుతున్న ఈ ప్రక్రియలో చిన్న చిన్న ఉంటాయి దయచేసి క్షేత్రస్థాయిలోని అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతులకు ఏ విధమైన జాప్యం లేకుండానే 24 గంటల్లోనే వారికి డబ్బు జమ కావడం జరుగుతుందని అన్నారు..

తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వెంటనే ధాన్యం జమ చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైంది అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి అండ్ ఎండి ఢిల్లీ రావు, డైరెక్టర్ ఆర్.గోవిందరావు, చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జెఎస్పి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, బిల్డింగ్ అసోసియేషన్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, ఆరుగొలను సర్పంచ్ పి బుచ్చిబాబు, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, అగ్రికల్చర్ జెడి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజ, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ, ఏడిఏ ఆర్ గంగాధర్ రావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

4-11Pg3exHMNWJQETPK.qxd:4-11Pg3exHMNWJQETPK.qxd 1/1/02 6:33 AM Page 1



# నీలకంఠాపురంలో ఎల్‌వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం

## ఆసుపత్రి ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రముఖులు హాజరు

**మడకశిర, నవంబరు 3 ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురంలో సిడబ్ల్యుసి మెంబర్ నీలకంఠాపురం డాక్టర్ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎల్‌వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం అతిరథుల మధ్య ఘనంగా ప్రారంభమైంది. సిడబ్ల్యుసి మెంబర్ మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు డాక్టర్ రఘువీరారెడ్డి ఒక్క ఆలోచనతో కంటి చూపుతో సతమతమవుతున్న ఐదు లక్షల మందికి ఆశ్రయం కల్పించేందుకు ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆసుపత్రి సహకారాన్ని కోరి పట్టుదలతో వారి కటుంబ సభ్యుల సహకారంతో ఎల్‌వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ నీలకంఠాపురం డాక్టర్ శాంత మరియు డాక్టర్ జయరాంల నేత్ర వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ జి.ఎన్ రావ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో 24 ఆసుపత్రులను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తూ 25వ కంటి ఆసుపత్రిని నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి కేవిపి. రామచంద్ర రావ్ మాట్లాడుతూ రఘువీరారెడ్డి గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ప్రక్కన పెట్టి దేవాలయాల నిర్మాణాలలో ఉండిపోయారని అన్నారు. ఇప్పుడు ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు విషయంలో రఘువీరారెడ్డి కృషి పట్టుదల


నీలకంఠాపురంలో ఎల్‌విప్రసాద్ నేత్ర సంరక్షణాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కార్యదీక్షతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేశారని ఇది ప్రపంచ ఖ్యాతి గాంచిన ఆసుపత్రి అని అన్నారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ నీలకంఠాపురంలో ఓ దేవాలయం వెలసిందని, మనము ఏదేవాలయానికైనా వెళ్ళితే కళ్లు మూసుకొని దేవున్ని ప్రార్థిస్తాము దేవాలయంలో కళ్లు మూసుకొంటాము కానీ ఈ దేవాలయం మూసుకొన్న కళ్లను తెరిపించే దేవాలయం ఇది అన్నారు. దేవాలయం నిర్మాణ సంమయంలో దేవాలయం ఒక్కటే కాదు వైద్యం మరియు విద్య కూడా అవసరమని కుటుంబ సభ్యులు తెలియజేయడంతో అప్పటితో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో మొదలు చేసి ఈవిషయాన్ని కేవిపి.రామచంద్రరావుకు తెలియజేసి అతని ద్వారా ఎల్‌వి.ప్రసాద్ వారి సహకారంతో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రపంచ స్థాయి సమగ్ర కంటి ఆరోగ్య వైద్య సేవల కోసం నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎంపి. మాజీ ఎంపి అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ పిసిసి గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యుసి మెంబర్ కోప్పులరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడి.శీలం, మాజీ ఎమ్మెల్యేలు నరసేగౌడు, వైటి.ప్రభాకర్‌రెడ్డి, కె.సుధాకర్, డాక్టర్ జి.తిప్పేస్వామి, కె.ఈరణ్ణలు మాట్లాడుతూ నీలకంఠాపురం లో ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రజలందరికి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఇది పేద ప్రజల పాలిట ఒక గొప్ప వరంగా అభివర్ణించారు. రఘువీరారెడ్డి ఎంతో ముందు చూపుతో కంటి ఆసుపత్రి నిర్మాణం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌విపిఈఐ ఛైర్మన్ జిఎన్.రావు, వైస్ ఛైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ తార ప్రసాద్‌దాస్. డాక్టర్ రోహిత్‌ఖన్నా, హోట్టేబెట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు, పావగడ జపానంద స్వామి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దమయంతి, తుంకూర్ రాజన్న, మహేష్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గౌతమ్, దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హిందూపురం కాంగ్రెస్ నాయకుడు కేటీ శ్రీధర్, మాజీమంత్రి రఘువీరారెడ్డి సతీమణి సునీత రఘువీర్, కుమార్తె అమృత రఘువీర్, ఇతర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



### రేపు కార్తీక పౌర్ణమిగరుడసేవ

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కొండలరాయుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకుని 5వతేదీ బుధవారం కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ప్రతినెలా పౌర్ణమికి తిరుమలలోఅత్యంత వేడుకగా గరుడసేవ నిర్వహించడం ఆనవాయితీ. బుధవారం సాయంత్రం మలయప్పస్వామిని సర్వాలంకారభూషితుడ్నిచేసి అర్చకులు వాహనమండపం వద్దకు వేంచేపుచేస్తారు. అక్కడ గరుడవాహనంపై అధిరోహింపజేసి ఆలయ మాఢవీధుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామిని ఊరేగిస్తారు. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అత్యంత విశిష్టత ఉంది. 108 వైష్ణవ దివ్యదేశాల్లో గరుడసేవను వైఖానస ఆగమోక్తంగా నిర్వహింపజేస్తారు.



### శ్రీవారి ఆశీస్సులతో లోకం సుభిక్షం

#### వనమామలి జీయర్‌స్వామి

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీమద్ పరమహంసేథాయంతి మధురకవి వానమామలి జీయర్‌స్వామి ఆకాంక్షించారు. పవిత్రమైన కార్తీక సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహాద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు.ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



### శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

#### పలువురు న్యాయమూర్తులు

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. కార్తీకమాసం రెండవ సోమవారం ఉదయంనైవేద్యాల విరామసమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి దర్శనంతో మనసు సంతోషం



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ సిఎస్,మాజీ ఇఒ ఎల్‌వి సుబ్రమణ్యం ఆకాంక్షించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఎల్‌వి సుబ్రమణ్యం దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:**కార్తీకసోమవారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో బాలీఉడ్‌నటుడు ,దర్శకుడు తుషార్‌కపూర్, సినీ దర్శకుడు ఎఎం రత్నం వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల బాలీఉడ్‌నటుడితో పలువురు పోటోలు దిగారు.

### వెంకన్న దర్శనంలో శ్రీలంక నెట్‌బాల్ క్రీడాకారిణి తర్జని



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంక జాతీయ నెట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ తర్జని శివలింగం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె ప్రపంచంలోనే అత్యంత పొడవైన నెట్‌బాల్ క్రీడాకారిణిగా పేరుంది.సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఆమె శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

### బ్యాటరీ ద్విచక్రవాహనాలు విరాళం



**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో ఓ దాత భక్తుడు బ్యాటరీతో నడిచే మూడు ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. అనంతపురం జిల్లా ధర్మవరంకు చెందిన వేణుమోటార్స్ అధినేత డి.వేణుగోపాల్ 1.53 లక్షల రూపాయలు విలువ చేసే ఈ మూడు బ్యాటరీ వాహనాలను సోమవారం సాయంత్రం టిటిడి ఆలయ ఎఇఒ మోహన్‌రాజు,రవాణా విభాగం ఇన్‌ఛార్జి హరిబాబుకు దాత అందజేశాడు.

## మారికవలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పునః ప్రారంభించండి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన గిరిజన ప్రాంతాల విద్యార్థుల ఉన్నత విద్యావకాశాల అభివృద్ధి కోసం మారికవలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పునఃప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. ఈమేరకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబనాయుడికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2017లో స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ పేరుతో విశాఖ ఏజెన్సీలో ఉన్న ఐదు రెసిడెన్షియల్ జూనియల్ కాలేజీలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమంగా రాణించిన వారిని ఎంపిక చేసి ఉత్తమ శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. దీనికి ప్రత్యేకంగా ఉమ్మడి విశాఖపట్నం మధురవాడ ప్రాంతంలోని మారికవలస రెసిడెన్షియల్ కాలేజీలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 80 నుండి 100 మంది విద్యార్థులకు ప్రత్యేక సిబ్బంది ద్వారా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. 2017 నుండి ఇప్పటి వరకూ 356 మంది విద్యార్థులు శిక్షణ పొందారని, వీరంతా ఐఐటి, ఎన్ఐటి, నీట్, లాసెట్ వంటి ఉన్నత స్థాయి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వాటిల్లో ప్రవేశాలు పొందారని పేర్కొన్నారు.

## జీరో యాక్సిడెంట్‌జోన్‌గా రాష్ట్రం

### కఠిన చర్యలతోనే ప్రమాదాల నివారణ

### తిరుపతిలో రాష్ట్ర మంత్రి మండిపల్లి

**తిరుపతి రవాణ,నవంబరు 3ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను జీరో యాక్సిడెంట్ జోన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్రర వాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. నిబంధనలు పాటించని, సామర్థ్యం లేని బస్సులను సీజ్ చేస్తున్నామని, ప్రతి విషయంలో చొరవచూపి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మానవతప్పిదాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్లీపర్ బస్సులు, దూరప్రాంతాలకు ప్రయాణించే బస్సులకు కొత్త నిబంధనలు,అలారం సిస్టమ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్డుప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. తిరుపతి జిల్లాలో అలిపిరి డిపో ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసి డిస్పెన్సరీని రాష్ట్రమంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ కొనకళ్ల సత్యనారాయణతో కలసి సోమవారం డిస్పెన్సరీని ప్రారంభించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అందుకు డ్రైవర్ల నైపుణ్యం, మెలకువలు అవసరమన్నారు. వైసిపి నేత



జోగిరమేశ్ అరెస్ట్ కక్షపూరితం కాదన్నారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి చట్టం తనపనితాను చేసుకుంటూ పోతుందన్నారు. ఆర్టీసి ఉద్యోగుల కోసం తిరుపతిలో 1.92కోట్ల రూపాయలతో అలిపిరి డిపో సమీపంలో 0.12ఎకరాల విస్తీర్ణంలో డిస్పెన్షరీ, విశ్రాంతి గదులు ఏర్పాటుచేశామన్నారు. వృద్ధులు, రోగుల సౌకర్యార్థం మందులదుకాణం, ల్యాబ్, ఓపి ,వైద్యుల గదులుప్రత్యేకంగా లిఫ్ట్ సౌకర్యం కల్పించారన్నారు. తిరుపతి జిల్లాలోని 11 డిపోలు కలిపి ఉమ్మడిచిత్తూరుజిల్లాలోని 6వేల ఆర్టీసి కుటుంబాలు లబ్ధిపొందుతారన్నారు. రోజుకు సుమారు వందమందికి వైద్యసేవలు,30 రకాల వైద్యపరీక్షలు నెలకు 3లక్షల విలువైన ఉచిత మందులు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జోనల్ ఇడిలు సురేశ్‌రెడ్డి, చంద్రశేఖర్, రవివర్మ, చెంగల్‌రెడ్డి, తిరుపతి జిల్లా రవాణాఅధికారి విశ్వనాథ్,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికుల మృతి తనను తీవ్రంగా కలచివేసిందని, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు సిఎం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. అయితే, చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 24కి చేరుకుంది. ఈ ప్రమాదంలో 40 మంది గాయపడగా వారిలో సుమారు 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

## పవన్ ప్రగాఢసానుభూతి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలోని చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొనడంతో 17 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కలిచివేసిందన్న మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలోని చేవెళ్ళ దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు మృత్యువాత పడటంపై మాజీ సిఎంవైఎస్ జగన్ తీవ్రదిగ్రాంతిని వ్యక్తం చేశారు. ఆర్టీసి బస్సును కంకర లారీఢీకొట్టడంతో పలువురుమృతిచెందడం తీవ్రంగా కలిచివేసింది.

## ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.25వేలు చెల్లించాలి: వడ్డే శోభనాద్రీశ్వరరావు



**విజయవాడ,నవంబరు 3,ప్రభాత వార ప్రతినిధి:** మొంథా తుపాన్ రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని, ప్రభుత్వం తక్షణమే రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా (ఎపికెఎస్ఎం) కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విజయవాడ లో పాత్రికేయ సమావేశ ప్రాంగణంలో రైతు, కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల సమావేశం జరిగింది. సమావేశా నంతరం ఆయన మాట్లాడుతూ పంటల నష్టాన్ని సక్రమంగా ఎన్యు మరేషన్ చేయించాలని, రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.25వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు, ఉద్యానపంటలకు రూ.75వేలు చొప్పున రైతు, కౌలు రైతులకు పంటభీమా వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరించేందుకు కుట్రలుసాగుతున్నాయన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా, కేటాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎపిరైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్‌మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలుపరచడంలో ముందువైపు నిలబడుతుందన్నారు. కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని,13 గంటల పనివిధానం జీఓని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కౌలురైతులు, చేతివృత్తిదారుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. కిసాన్‌సభ రాష్ట్రనాయకులు డి.హరినాథ్ మాట్లాడుతూ పనికి ఆహార పథకాన్ని 200రోజులకు వర్తింపజేయాలని రో.ఉ వారీ, వేతనంరూ.700లకు పెంచాలన్నారు. పత్తి,,ధాన్యం,శనగ.మొక్కజన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. సీనియర రైతుసంఘంనాయకులు చుండూరు రంగారావు మాట్లాడుతూ ఈనెల26 అన్నిజిల్లాకేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలను నిరశిస్తూ నిరసన, ప్రధర్శనలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలని కోరారు. మీడియాసమావేశంలో నల్లమడరైతుసంఘంరాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమోహన్, ఇఫ్టూ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, రైతుకూలీ సంఘం రాష్ట్రకార్యదర్శి కెఎన్‌రాజు, పలుసంఘాల నేతలు పాల్గన్నారు.


గౌరవ వేతనాలు చెల్లించాలంటూ పంచాయతీరాజ్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న వైఎస్సార్‌సిపి

## గౌరవ వేతనాలు చెల్లించాలి

### పంచాయతీరాజ్ భవన్ ఎదుట వైఎస్సార్‌సిపి పంచాయిత్ రాజ్ విభాగం ధర్నా

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని స్థానిక ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనాలు ఇవ్వద్దని చట్టం ఏమైనా చెప్పిందా? అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని, మంత్రి లోకేశ్‌లను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ పంచాయిత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సోమవారం తాడేపల్లిలోని పంచాయతీ రాజ్ భవన్ ఎదుట వైఎస్సార్‌సీపీ పంచాయిత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎంపీపీలు, జెడ్‌పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంచాయతీరాజ్ ఉప సంచాలకులు సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులంతా వైస్సార్సీపీ పార్టీ ద్వారా ఎన్నికైనందుకేనా ఈ వివక్ష? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఈ డబ్బు మీ అబ్బా సొమ్మా?.. పవన్ కళ్యాణ్ మీ తాత సొమ్మా? ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ప్రతి నెల 3వ తేదీ జీతాలు తీసుకుంటున్నా కదా?. మీలాగానే ప్రజల్చే ఎన్నుకోబడిన జడ్పీ ఛైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీ, ఎంపీటీసీలు వారు ప్రజాప్రతినిధులు కాదా?. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై దాడులపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ వైఖరి ఏమిటో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తన ఎన్నికలు హామీలో స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాలు పెంచుతామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిందని, వచ్చిన నాటి నుంచి నేటికీ కూడా ఒక్క నెల గౌరవవేతనం కూడా ఇవ్వలేదు. జడ్పీ ఛైర్మన్ లకు ఎం.పి.పి లకు, ఎం.పీ.టీ.సీ లకు వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముళ్లపూడి గాంధీ, కృష్ణా, గుంటూరు జిల్లాల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు దాసరి రాజు, వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు ఫిరోజ్, సహాయ కార్యదర్శి ఆదాం, సంఘం నాయకులు శ్రీనివాసరావు, రమేష్, సాంబశివరావు, ఆర్ కల్యాణి, జోజీ, శివప్రసాద్, బండారు ఆంజనేయులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం అనే పదానికే అర్థం మారిపోయింది

### వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అనే పదానికే అర్థం మారిపోయిందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసి ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు దిగుతోందని ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్‌తో వీరి వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని ఆయన విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లోకేశ్ రెడ్‌బుక్ పాలన నడుస్తోందని, ఆయన నేతృత్వంలో విధ్వంసకర పాలన సాగిస్తున్నారని సజ్జల విమర్శించారు.

## స్పెయిన్‌లో జరిగే స్మార్ట్ సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్‌కు సురేష్ కుమార్



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఈ నెల 4 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 14వ స్మార్ట్ సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్‌లో రాష్ట్రానికి చెందిన 4 స్మార్ట్ సిటీల అభివృద్ధిలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రదర్శించనున్నట్లు పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది. ఈ ఎక్స్‌పోలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ దేశం తరపున విశిష్ట వక్తగా ప్రసంగించనున్నారని ఆదివారంఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధికి ఎఐ సాంకేతికత వినియోగంపై చర్చించనున్నట్లు తెలిపింది. గ్రేటర్ విశాఖ,తిరుపతి మున్సిపల్ కమిషనర్లతో కూడిన ముగ్గురు సభ్యుల అధికారిక బృందానికి సురేష్ కుమార్ నేతృత్వం వహిస్తారని వెల్లడించింది.స్మార్, సస్టైనబుల్ సిటీల అభివృద్ధికి దోహదపడే ఈఎక్స్‌పోకు 130 దేశాల నుంచి 850 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొంది.

## ఫేస్‌బుక్‌లో పరిచయంతో రూ.17.99లక్షలు దోపిడీ

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** పేస్‌బుక్‌లో ప్రియ అనే పేరుతో పరిచయం అయిన వ్యక్తి నకిలీ ఉద్యోగ ఆఫర్‌లతో తిరుపతినగరంలోని ఓ వ్యక్తిని సైబర్‌మోసగాళ్ళుభారీ మోసం చేశారు. ఏకంగా 17.99లక్షలు రూపాయలు దోచుకున్నారు. ఈ సంఘటనపై బాధితుడు శ్రవణ్(47)సోమవారం అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. కొన్ని సామాజిక మాధ్యమాల్లో ఎస్కార్ట్‌సర్వీస్, ప్లేబాయ్‌జాబ్ పేరుతో నకిలీ ఉద్యోగ ఆఫర్‌లతో శ్రవణ్‌ను నమ్మించాడు. దీంతో మొదట రిజిస్ట్రేషన్‌ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్, రూమ్‌ఛార్జీలు,జిఎస్‌టి, ఎస్‌జిఎస్‌టి వంటివి చెబుతూ పలుసార్లు డబ్బులు తీసుకున్నారు. ఆ తరువాత ఫిర్యాదిదారుని ఫోటోలు, సంతకం తీసుకుని వాటిని ఎడిట్‌చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేసి బ్లాక్‌మెయిల్ చేయడంప్రారంభించారు. మోసగాళ్లబారిన 17,99,426 రూపాయలు వివిధ బ్యాంకు అకౌంటర్లు, యుపిఐ ఐడిలకు పంపారు. డబ్బులు తిరిగి అడిగినపుడు పంపుతాము అంటూ ఏమీ చెల్లించలేదు. దీంతో మోసగాళ్లబారిన పడిన అతను అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రజలు ఏ విధమైన డబ్బులు ఆన్‌లైన్‌ద్వారా తెలియని వ్యక్తులకు పంపవద్దని సిఐ రామకిశోర్ సూచించారు.

## పూర్తి ఆధారాలతోనే జోగి రమేశ్ అరెస్టు



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేశ్‌ను పూర్తి ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే జోగి రమేశ్ నకిలీ మద్యం తయారు చేయించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో అన్ని ఆధారాలూ సేకరించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్‌కు, మరో నిందితుడైన జనార్ధనరావుకు మధ్య ఉన్న సంబంధం అందరికీ తెలిసిందేనని అన్నారు. జనార్ధనరావు నేరుగా జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందని ఆయన వెల్లడించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగి రమేశ్‌కు ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి హెచ్చరించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఎవరైనా అధికారులు ఉద్దేశపూర్వకంగా జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించినా, కేసును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని, దోషులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

4-11P□g7exHMNWJQE.qxdo/p:4-11P□g7exHMNWJQE.qxd 1/1/02 7:39 AM Page 1



## ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి జాతీయస్థాయి అవార్డు

### ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, నవంబరు 3 ప్రభాతవార్త:** సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకోడేరు మండలం గొల్లలకోడేరులోని జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి నేర పరిశోధన దర్యాప్తు రంగంలో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి జాతీయస్థాయి అవార్డు వచ్చినందుకు పూల మొక్కను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేక ఆపరేషన్, దర్యాప్తు మరియు ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో 2025 సంవత్సరానికి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా "కేంద్రీయ గృహమంత్రి దక్షత పదక్" అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని ప్రకటించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క పశ్చిమగోదావరి జిల్లాకు మాత్రమే దర్యాప్తు రంగంలో అవార్డులను గెలుచుకోవడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా దర్యాప్తు రంగంలో అవార్డులకు ఎంపికైన వారిలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పి వి.భీమారావు, డి.ఎస్.పి ఆర్.జి జయ సూర్య, ఎస్ఐ ఎండి నసిరుల్లా ఉన్నారు.

## అడవి జంతువుల ఉచ్చులో పడి ఇద్దరు మృతి

**బంగారుపాళ్యం, నవంబర్ 3 ప్రభాతవార్త:** అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలంలోని బండ్లదొడ్డి గ్రామ సమీప మామిడి తోటలో సోమవారం తెల్లవారుజాము చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోని మామిడితోటకు అతి దగ్గరలో అటవీ ప్రాంతం వున్నది. ఈ అటవీ ప్రాంతంలో అడవి పందులు, దుప్పులు, ఇతర జంతువులు సంచరిస్తుంటాయి. అడవి పందుల మాంసం కోసం రైతులు విద్యుత్ తీగలను మామిడి తోటలో ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన అయ్యప్ప, కుట్టిలు ఈ విద్యుత్ తీగలను గుర్తించక మామిడి తోపు గుండా అడవి వైపుకు పయనించారు. ఈ విద్యుత్ తీగలను వారు గుర్తించలేక పోవడంతో విద్యుత్‌షాక్‌కు లోనై మామిడి తోటలోనే మృతి చెందారు. వీరితో పాటు ఓ అడవి పంది సైతం విద్యుత్‌షాక్‌కు గురై వారికి సమీపంలోనే మృత్యువాత పడింది. సోమవారం పశువుల కాపర్లు మృతి చెందిన అయ్యప్ప, కుట్టిల మృతదేహాలను గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. అటవీశాఖ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇన్స్‌పెక్టర్ కత్తిశ్రీనివాసులు, ఎఎస్ఐ మల్లప్ప ఇతర సిబ్బంది, అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకున్నారు. విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన అయ్యప్ప, కుట్టిలను పరిశీలించి అనంతరం శవపరీక్ష నిమిత్తం మృతదేహాలను బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్తీక మాసం రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అధికారులతో ఆయన వర్చువల్‌గా మాట్లాడారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ శైవ క్షేత్రాలయిన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాలలో ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆతరవాతి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలి.

## పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్ల ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు ఫ్లెమింగోలు (రాజహంసలు) అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుపానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు.

## గ్రూప్1 వివాదం.. ఏపీపీఎస్సీకి హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రూప్1 వివాదంపై ఏపీ హైకోర్టులో సోమవారం మరోసారి విచారణ జరిగింది. గ్రూప్1 జవాబు పత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తరలించాలనే నిర్ణయంఎవరిదని ప్రశ్నించింది న్యాయస్థానం. జవాబు పత్రాలను హాయ్‌ల్యాండ్ నుంచి.. తిరిగి ఏపీపీఎస్సీకి ఎప్పుడు తరలించారని హైకోర్టు నిలదీసింది. బిల్లుల చెల్లింపు విషయంలో సంబంధిత వివరాలు తమముందు ఉంచాలనిన్యాయస్థానం ఆదేశించింది. జవాబు పత్రాలను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఏపీపీఎస్సీకి ఆజ్ఞాపించింది. తదుపరి విచారణని ఈనెల(నవంబరు)11వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

## ట్రైల్ కోర్టులో విధించిన శిక్షను సమర్ధించిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సంచలనం సృష్టించిన చిన్నారి పలగాని వైష్ణవి కిడ్నాప్, హత్య కేసులో ట్రైల్ కోర్టులో తమకు విధించిన శిక్షను ఏపీ హైకోర్టు సమర్ధించింది. ట్రైల్ కోర్టు తీర్పును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు లో నేరస్తులు పిటిషన్లు వేశారు అయితే, ఈ కేసులో మోర్ల శ్రీనివాసరావు, యంపరాల జగదీష్ అప్పీళ్లను హైకోర్టు.కొట్టివేసింది నిందితులకి జీవిత ఖైదు విధింపును హైకోర్టు సమర్థించింది. మరో నిందితుడు పంది వెంకట్రావును నిర్దోషిగా ధర్మాసనం ప్రకటించింది ట్రైల్ కోర్టు వెంకట్రావుకు విధించిన జీవితఖైదును హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు ఇవాళ (సోమవారం) జస్టిస్ కె సురేష్ రెడ్డి, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డిలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 2010 జనవరి 30వ తేదీన వ్యాపారవేత్త పలగాని ప్రభాకర్ రావు కుమార్తె వైష్ణవిని ఆయన పెద భార్య ప్రోత్సాహంతో విజయవాడలో నిందితులు. కిడ్నాప్ చేసి హత్య చేశారు గుంటూరు ఆటోనగర్‌లో శారద ఇండ్రస్ట్రీలో విద్యుత్ కొలిమిలో మృతదేహాన్ని వేసి బూడిద చేశారు నిందితులు. కుమార్తె హత్య గురించి తెలిసి గుండెపోటుతో మరణించారు పలగాని ప్రభాకర్. విచారణ అనంతరం 2018 జూన్ 14వ తేదీన ఈ కేసులో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది విజయవాడ సెషన్స్ కోర్టు. ఈ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో నిందితులు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు,

## విశాఖ సమ్మిట్‌లో 'టెక్స్‌టైల్స్'ఎంఓయులు:మంత్రి సవిత



సచివాలయంలో ఉన్నతాధికారులతో చర్చిస్తున్న జౌళి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**సచివాలయం,నవంబరు 3,ప్రభాతవార్త :** ఈనెల 14,15తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్ షిప్ సమ్మిట్‌లో టెక్స్‌టైల్స్ రంగంలో ఎంఓయులు చేసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విశాఖ సమ్మిట్‌లో రెండుస్టాళ్ళు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమీషనర్ రేఖారాణి, ఇండస్ట్రీస్ కార్యదర్శి యువరాజ్‌తో మంత్రి సవిత సోమవారం సమావేశమయ్యారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో భాగంగా టెక్స్‌టైల్స్ రంగంలో ఎంఓయులకు ప్రత్యేక సమయం కేటాయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఏపిలో టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన పెట్టుబడి దారులను విశాఖ సమ్మిట్‌కు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎంతమేర పెట్టుబడులు పెడుతున్నారో? మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**విశాఖ సమ్మిట్‌లో 2స్టాళ్ళు ఏర్పాటు**

విశాఖ సమ్మిట్‌లో భాగంగా ఏపి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ పెవిలియన్ రెండు స్టాళ్ళు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. అందులో ఒక దానిలో ఓడి ఓపి అవార్డులు పొందిన వస్త్రాలను, కళా రూపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. మరో దాంట్లో అన్ని రకాల చేనేతదుస్తులు విక్రయించేలా నిర్ణయిం చామన్నారు.

కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

# చేవెళ్ల రహదారి రక్తసిక్తం

### ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

### 19 మంది దుర్మరణం.. 25 మందికి గాయాలు

### మృతుల్లో పసికందుతో పది మంది మహిళలు

**చేవెళ్ల, నవంబరు 3, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సును వేగంగా వచ్చిన కంకర టిప్పర్ ఢీకొట్టడంతో 19 మంది మృత్యువాత పడ్డారు. మరో 25 మంది గాయాల పాల య్యారు. ఈ విషాద సంఘటన సోమవారం హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. తాండూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న తాండూర్ డిపో బస్సు (టిఎస్34టిఎ 6354)ను ఎదురుగా రాంగ్‌రూట్‌లో వస్తున్న కంకర టిప్పర్ (టిజి06టి.3879) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందారు.

అదేసమయంలో వెనక నుంచి మరో బస్సులో వస్తున్న మహిళా పోలీసు బృందం వారిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. మృతదేహాలను బయటకు తీసుకునేందుకు మూడు గంటల సమయం పట్టింది. పటాన్‌చెరు నుండి వికారాబాద్ వైపు వెళ్తున్న కంకర టిప్పర్ చేవెళ్ల మండలం మీర్జాగూడ మలుపు వద్ద బస్సును ఢీకొట్టింది. రోడ్డుపైన గుంత ఉండడంతో టిప్పర్ డ్రైవర్ గుంతను తప్పించబోయి ఎదురుగా వస్తున్న బస్సు ను అతివేగంగా ఢీకొట్టాడు. టిప్పర్‌లో ఉన్న కంకర మొత్తం బస్సులోపలికి పడి ప్రయాణికులను కప్పేసింది. ఒకవైపు టిప్పర్, మరోవైపు కంకరమీద పడటంతో ప్రయాణికులు ఆర్తనాదాలు మిన్నంటాయి. ఊపిరి ఆడక 19 మంది అక్కడికక్కడే మరణించారు.

**మృతులు..**

1.కల్పన(45)–బోరబండ, 2.తారిఫ్‌బాయ్–ధన్నారం తండా, 3.అఖిలా రెడ్డి- యాలాల, 4.నాగమణి–కర్ణాటక, 5.గున్నమ్మ–బోరబండ, 6.మాగల హనుమంతు– నీటూర్, 7.షేక్ కాలేద్ హుసేన్–తాండూర్, 8.తబస్సుమ్ జాహా – తాండూర్, 9.నందిని – తాండూర్, 10.డ్రైవర్ దస్తగిరి బాబా–మంతటి, 11. తళియాబేగం–తాండూర్, 12.బందప్ప– హాజీపూర్, 13.లక్ష్మి–హాజీపూర్, 14.ముస్కన్ బేగం–తాండూర్, 15.ఆకాష్ కమ్లే –తాండూర్, 16.సాయిప్రియ– తాండూర్, 17.తనూష – తాండూర్, 18.40 రోజుల పసికందు (తాండూర్), 19.కె.వెంకటమ్మ – తాండూర్.

**గాయపడిన వారు..**

వెన్నెల (మల్కాజిగిరి), రవి (వికారాబాద్), మహమద్ యూనిస్(తాండూర్), అన్సూజ (గోంగుపల్లి), సుజాత (అస్తెపూర్), రాజా(తాండూర్), వెంకటయ్య (వికారాబాద్), అబ్దులల్ రజాక్(వికారాబాద్), బుజ్జిభాయ్ (దన్నారం), అశోక్ కుమార్ రెడ్డి(దౌల్తాబాద్), నవీన్ (యాలాల్), నందిని(దారుర్), శ్రీను (తాండూర్), బస్వరాజ్ (కోకట్), ప్రేరణ (వికారాబాద్), శ్రీసాయి(తాండూర్), అక్రమ్ (తాండూర్), అస్లామ్ (తాండూర్), జయసుధ (కేరెల్లి), జగదీష్ (బీరారెడ్డిపల్లి), అబ్దుల్‌వాజిత్ (తాండూర్).

## టిప్పర్ దూకుడును ముందే గమనించాం

### మా బస్సును డ్రైవర్ రోడ్డు కిందకు దింపాడు

### అయినా టిప్పర్ వచ్చి ఢీకొట్టింది



బస్సు ప్రమాదం ఉదయం 6:40 నుంచి 7 గంటల మధ్యలో జరిగింది. మేము ప్రయాణించే బస్సు నెమ్మదిగానే వెళుతోంది. టిప్పర్ చాలా వేగంగా దూసుకొచ్చింది. అది గమనించిన బస్సు డ్రైవర్ మా బస్సును రోడ్డు కిందకు దింపాడు. అయినా టిప్పర్ వచ్చి ఢీకొట్టింది. చిట్టెంపల్లి దగ్గర ఓ ప్రయా ణికురాలికి టికెట్ ఇచ్చి ఇలా కూర్చున్నాం అంతే. ప్రమా దం జరిగి పోయింది. అది జరుగుతది అనే విషయం కూడా తెలియకుండా వేగం గా జరిగిపోయింది. కొంతమంది పోలీసులు కూడా సిటీకి వెళ్లడానికి బస్సు ఎక్కారు. ప్రయా ణికుల తో పాటు ఉద్యో గులు, విద్యా ర్థులు కూడా ఉన్నారు.

– రాధ, బస్సు కండక్టర్

## ప్రమాదంపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి.. కీలక ఆదేశాలు

### హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాంధీ, ఉస్మానియాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వులు

### ప్రమాదంపై ప్రధాని మోడీ సంతాపం, రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

### ఘటనా స్థలానికి వెళ్లిన మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు,

### ఎపి సిఎం చంద్రబాబు, పవన్, లోకేశ్,

### బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కెటిఆర్ స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** రంగారెడ్డి జిల్లాలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదవార్త తెలియగానే ఆయన తక్షణమే స్పందించి, సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని ఉన్నతాధికారులను సూచించారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటమే ప్రథమ కర్తవ్యమని సీఎం స్పష్టం చేశారు. గాయపడిన వారిని వెంటనే హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించి, అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీలను ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరారు. బాధితుల కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరిస్థితి విషమంగా ఉన్న వారిని కాపాడేందుకు నిపుణులైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనను ఒక హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో పరిగణించి, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆర్టీసీ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోవాలని ఆదేశించారు. చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుం బాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని తెలంగాణ ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కోరారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు నారా లోకేశ్ పేర్కొన్నారు.

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కెసిఆర్, కెటిఆర్**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధా కరమని అన్నారు.

# సేవ చేయడమే మా లక్ష్యం

### ఉదయగిరి అభివృద్ధికి కృషి చేస్తాం

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

### వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం ప్రారంభం





**వరికుంటపాడు (నెల్లూరు), నవంబర్ 3, ప్రభాతవార్త :** తాము పెత్తనం చేయడానికి రాజకీయాల్లోకి రాలేదని సేవ చేయడమే తమ లక్ష్యం అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని రామాపురం గ్రామంలో వీపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర వైద్య శిబిరం వాహనాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు. అత్యంత ఆధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో ఉచితంగా కంటి పరీక్షలు చేసి, విలువైనకంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీపీఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఏ కార్యక్రమం మొదలు పెట్టిన ఉదయగిరి నుండే ప్రారంభిస్తానని అందులో భాగంగానే వీపీఆర్ నేత్ర మొబైల్ వాహనాన్ని రామాపురంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర పోషించిన టీడీపీ మండల చంద్ర మధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్రలను ఆయన అభినందించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, నాయకులు మన్నేటి వెంకటరెడ్డి, వరికుంటపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీ నారాయణ, రామాపురం సర్పంచ్ ఆరికొండ పెంచలమ్మ, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, నాయకులు పోకా మహేష్, నాదెండ్ల రాజేంద్ర, పొద మాధవ్, అండ్ర గురువారెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, వేమూరి మధు, సందిరెడ్డి నాగేశ్వరరావు, గొడుగులూరు మాలకొండరాయుడు, కాకొల్లు వెంకటరత్నం, వడ్లమూడి నాగేంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ రసూల్, పఠాన్, సొసైటీ డైరెక్టర్లు మానం కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ పార్కుల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**సచివాలయం,నవంబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో అభివృద్ధి చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టాలని, వీలైనంత త్వరగా నీరు, రోడ్డు, విద్యుత్ తదితర మౌలికవసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ఉన్న సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ, ఏపిఐఐసి అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా ఎంఎస్ఎం ఈల అభివృద్ధిని వేగవంతం చేయాలని, ఇందుకు తగిన కార్యాచరణ, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా అధికారులు పనితీరు ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాలను సమర్థవంతంగా నూతన పారిశ్రామిక వేత్తలు వినియోగించుకునే విధంగా ఎప్పటికప్పుడు పనిచేయాలని, వారికి అవసరమైన చట్టపరమైనర అనుమతులను జారీ చేసే విషయంలో జాప్యం చేయరాదని మంత్రి సూచించారు. నూతన పారిశ్రామిక వాడల్లో నిర్మించ తలపెట్టిన భవనాలు, ఇతర మౌలిక వసతులపై ఈ సమీక్షా సమావేశంలో మంత్రి దిశా నిర్ధేశం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు అందిస్తున్న ప్రోత్సాహకాలకు అనుగుణంగా మన పారిశ్రామిక విదానం ఉండాలని, ఇందుకోసం అవసరమై మార్పులు చేర్పులతో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించాలని మంత్రి కొండపల్లి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈఓ విశ్వమనోహర్, ఏపిఐఐసి అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి శ్యామల విచారణ

### 65 ప్రశ్నలు సంధించిన పోలీసు అధికారులు

### కేసులకు భయపడం ప్రజా తరపున పోరాడుతాం: శ్యామల

**కర్నూలు, నవంబర్ 3, ప్రభాతవార్త :** వైయస్సార్సీపి అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలను కర్నూలు పోలీసులు విచారించారు బస్సు దగ్ధం సంఘటనపై సోషల్ మీడియాలో ఆమె పెట్టిన పోస్ట్ లపై కర్నూలు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు ఆ మేరకు ఆమెకు నోటీసులు అందించారు నోటీసులు తీసుకున్న ఆమె సోమవారం మధ్యాహ్నం కర్నూల్ డిఎస్పి కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారించారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్ మద్యం తాగలేదా ? అంటూ ఆమె మీడియా ముందు ప్రశ్నించారు ఇలాంటి కేసులకు తమ పార్టీ భయపడదని తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామని ఆమె అన్నారు.

## టీడీపీక్రమశిక్షణ కమిటీ ముందుకు తిరువూరు ఎంఎల్ఏ, విజయవాడ ఎంపీల పంచాయతీ..

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావుల నడుమ నెలకొన్న వివాదం పరిష్కారం దిశలో టీడీపీ అధిష్టానం చర్యలు చేపట్టింది. ఈ అంశంలో ఉభయులకు పార్టీ నేరుగా ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. స్వయంగా ఈ వ్యహారంపై తీవ్ర అసహనం ప్రకటించారు. పద్దతులు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెల్చిచెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో తిరువూరు పంచాయతీ మంగళవారం క్రమ శిక్షణ ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏమి జరుగుతుందోనని సర్వత్ర ఆసక్తి నెలకొంది. మంగళవారం ఉదయం 11.00 గంటలకు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు.. సాయంత్రం 4.00 గంటలకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని క్రమశిక్షణ కమిటి ముందు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన వివరాలను వేర్వేరుగా క్రమశిక్షణ కమిటీ అడిగి తెలుసుకోనుంది.

## కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత రైతులకు రూ.10.5 కోట్ల పరిహారం అందజేత

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని సాయి తిరుమల కోల్డ్‌స్టోరేజ్‌లో ఈ సంవత్సరం మార్చి 24వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులకు ఎట్టకేలకు సోమవారం స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా పరిహారం అందజేశారు. విద్యుత్ ఘాతం కారణంగా ఏడు నెలల క్రితం జరిగిన ఈప్రమాదంలో నిల్వచేసివున్న మిరప, అపరాలు పూర్తిస్థాయిలో కాలిపోయాయి. ఈప్రమాదం వలన మొత్తం 207 మంది రైతులు భారీ నష్టాన్ని చవిచూశారు. కోల్డ్‌స్టోరేజ్ భవనం కూడా పూర్తిగా కాలి బూడిదయ్యింది. అయితే కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం బీమా క్రమబద్ధీకరణ చేయకపోవటంతో రైతుల నష్టపోవటం, తీవ్ర ఆందోళనకు గురికావటం జరిగింది. ఎంఎల్ఏ రాజగోపాల్ కృషిచేసి ఎంతోకొంత నష్టపరిహారం చెల్లింపజేసినట్లు బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. 207 మంది రైతులకు దాదాపు 75 శాతం పరిహారం చెల్లించినట్లు, కొందరికి నగదుగా, మరి కొందరికి చెక్కులుగా అందజేసినట్లు మీడియాకు విడుదలచేసిన ప్రకటనలో తెలిపారు. కాగా కోల్డ్‌స్టోరేజ్ అగ్నిప్రమాదాల్లో పంట నష్టపోయిన రైతులకు ఇదే పరిహారం అందించిన తొలి ఘటనగా పేర్కొంటున్నప్పటికీ ఈప్రమాదానికి సంబంధించి ఇంకా వెలుగులోకి రాని పలు అంశాల గురించి సందేహాలు వ్యక్తమవుతుండటం గమనార్హం.

## జల రవాణా కోసం పుష్కలంగా వనరులు

### లండన్‌లో పారిశ్రామిక వేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబరు 3 ప్రభాతవార్త:** అంతర్గత జలరవాణా మార్గాల ద్వారా అతి తక్కువ వ్యయంతో సరుకు రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని ఏపీలో ఈ జల రవాణాకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. లాజిస్టిక్ కారిడార్ ద్వారా ఏపీని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు సీఎం లండన్‌లోని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు సోమవారం వివిధ పారిశ్రామిక వేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని అలాగే ఈ నెల జరగనున్న భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలతో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రంలో రోడ్డు, రైలు, వాయు మార్గాలతో పాటు అంతర్గతంగా ఉన్న జలవనరుల్లో జల రవాణా ద్వారా సరకు రవాణాపై పని చేసేందుకు ముందుకు రావాలని లండన్ లోని అరుప్ సంస్థను సీఎం కోరారు. లండన్ లోని ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ఆరుప్ గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ జేమ్స్ కెన్నీ, డిజిటల్ రిస్క్ మేనేజ్మెంట్ కంపెనీ అల్తెరిన్ టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫ్రెడీ వూలాండ్, పీజీ పేపర్ కంపెనీ సీఈఓ పూనమ్ గుప్తా, జూలీబి యూనివర్సిటీ నుంచి గౌరవ్ మార్వాహ్, మాంఛెస్టర్ యూనివర్సిటీ నుంచి నానోసైన్స్ ప్రొఫెసర్ రాధాబోయా, ఏఐ పాలసీ ల్యాబ్స్ ఫౌండర్ డైరెక్టర్ ఉదయ్ నాగరాజు, ఫ్లుయెంట్ గ్రిడ్ ప్రెసిడెంట్ రత్న గారపాటి, బ్రిటిష్ హెల్త్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధి పాల్ బెంటన్ తదితరులు హాజరయ్యారు. ఏపీలోని టెక్నాలజీ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోందని సీఎం వివరించారు. అమరావతిలోనూ వచ్చే జనవరి నాటికి ఏఐ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రారంభం కానుందని తెలిపారు.

4-11Pg5.qxd:4-11Pg5.qxd 1/1/02 5:52 AM Page 1



# పరిశోధనలే దేశ భవిష్యత్తు


## ఎస్టిక్ 2025లో ప్రధానిమోడీ

### రూ.లక్ష కోట్ల ఆర్ అండ్ డి నిధి జాతికి అంకితం



**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రోత్సాహం అందిస్తూ ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల పథకం నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డిఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోడీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎస్టిక్ 2025 సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.

తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు.



## వారణాసిలో కార్తీక పౌర్ణమికి 'దేవ్‌దీపావళి'

**వారణాసి, నవంబరు 3:** కార్తిక పౌర్ణమి సందర్భంగా పవిత్ర వారణాసి క్షేత్రంలో 'దేవ్ దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 5న జరగనున్న ఈ ఉత్సవాలకోసం గంగానది తీరంలోని ఘాట్‌లను లక్షలాది దీపాలతో అలంకరించేందుకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వేడుకలు భక్తులకు, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. ఈ ఏర్పాట్ల గురించి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. "దేవ్ దీపావళి కోసం రాష్ట్ర పర్యాటక శాఖ, వారణాసి మహోత్సవ్ సమితి సంయుక్తంగా దాదాపు 10 లక్షల మట్టి ప్రమిదలను సిద్ధం చేశాయి. కాశీలోని ప్రధాన ఘాట్‌లతో పాటు గంగా నది తీరంలోని మరో 20 ప్రాంతాల్లో ఈ దీపాలను వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. పనుల పర్యవేక్షణ కోసం ప్రతి సెక్టార్‌కు ఒక నోడల్ అధికారిని నియమించినట్లు చెప్పారు. కార్తిక పౌర్ణమి సాయంత్రం వారణాసి నగరం దీపాల వెలుగులతో జిగేల్ మననుందని మంత్రి వివరించారు. ఈసారి వేడుకల్లో భాగంగా పలు ప్రత్యేక ఆకర్షణలు కూడా ఉన్నాయని తెలిపారు. కాశీ కథ పేరుతో 25 నిమిషాల పాటు సాగే 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు, కాశీ మరియు అయోధ్యల గొప్పతనాన్ని, చారిత్రక వైభవాన్ని చాటిచెప్పేలా 500 డ్రోన్లతో ఓ ప్రత్యేక ప్రదర్శన, లేజర్ షోకూడా నిర్వహించనున్నట్లు జైవీర్ సింగ్ పేర్కొన్నారు.



## అఫ్ఘాన్‌లో భూకంపం

### ఏడుగురు మృతి, 150 మందికిపైగా గాయాలు

### భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదు

**కాబూల్, నవంబరు 3:** అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర అఫ్ఘాన్ నగరం మజార్-ఎ-షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 150 మందికిపైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేక మంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. యుఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిమీ లోతులో అది కేంద్రీకృతమైఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్-ఎ-షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు.

# ఎల్లుండి బీహార్ తొలిదశ పోలింగ్

### నేడు ప్రచారం సమాప్తం

### ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, యుపిసిఎం యోగిల విస్తృత ప్రచారం

### మహాకూటమినుంచి రాహుల్, తేజస్వి, ప్రియాంక గాంధీల ఎన్నికల ర్యాలీలు



**పాట్నా, నవంబరు 3:** బీహార్‌లోమొదటి దశ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగుస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అధినేతలందరూ బీహార్‌లోనే తిష్టవేసారు. ప్రధానిమోడీ ఓవైపు,యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, హోంమంత్రి అమిత్‌షాలు బీహార్‌లో విస్తృతంగా ప్రచారంచేస్తూ గూండారాజ్యానికి తెరదించాలని, ఇండియా కూటమికి ఓటువేస్తే బీహార్‌లో మళ్లీ గూండారాజ్ తప్పదంటూ తమతమ ప్రచారాల్లో ఆర్జేడి, కాంగ్రెస్‌లే లక్ష్యంగా ప్రచారంచేసారు. ఎన్డీయే వికసిత్ లక్ష్యంతో వెళుతుంటే ఆర్జేడి కాంగ్రెస్ పార్టీలు వినాశ్ సిద్ధాంతమే లక్ష్యంగా వెళుతున్నాయన్నారు. ఎన్డీయే పాండవుల మాదిరిగా ఐక్యంగా ఉంటే కౌరవుల తరహాలో మహాకూటమి ముక్కలు చెక్కలయిందని అన్నారు. అలాగేయూపి సిఎం కూడా తన ప్రచారాన్ని హోరెత్తించారు. ఆర్జేడి, కాంగ్రెస్‌ల మాఫియా సామ్రాజ్యాలను తాము బుల్‌డోజర్‌తో అణిచివేసామని బీహార్‌లో కూడా అదే పునరావృతం అవుతుందని జోస్యం చెప్పారు. ఈనెల 14వ తేదీతో బీహార్‌లో రాహుల్, లాలూ శకం ముగుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పార్టీలకు ఓటువేస్తే జంగిల్ రాజ్ తథ్యమని ఓటర్లు అప్రమతంగా ఉండాలంటూ మోడీ హితవు పలికారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ భాగల్పూర్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. ఇక విపక్ష పార్టీలపరంగా ఎఐసిసి నాయకుడు, రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ, ఆర్జేడి చీఫ్ లాలూప్రసాద్ యాదవ్, ఆయన తనయుడు తేజస్వియాదవ్‌లు తమతమ ప్రచారంతో ఎన్డీయే కూటమిపై విమర్శలహోరుతో దూసుకుపోతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ కూడా రాష్ట్రంలోని సోన్‌బర్సా, రోసేరా, లఖిసరాయ్ నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించారు. ప్రధానిమోడీ అయితే ప్రతి నియోజకవర్గాన్ని చుట్టివచ్చే ర్యాలీలు చేస్తున్నారు. అయితే సోమవారం నిర్వహించిన ర్యాలీల్లో ఆయన వెంట సిఎం నితీష్‌కుమార్ పాల్గొనలేదు. ఆయన వేరొక ప్రాంతంలోప్రచారంలో నిమగ్నం అయ్యారు. మోడీవెంట కేంద్ర మంత్రి రాజీవ్‌రంజన్ కొనసాగారు.

**తొలివిడత 121 నియోజకవర్గాల్లో...**

అయితే తొలివిడతగా 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతోంది.మిగిలిన 122 సీట్లకు రెండోదశలో జరుగుతుంది. మొత్తం 243 నియోజకవర్గాల్లో 203 జనరల్‌సీట్లు, 38ఎస్సీలకు, ఎస్టీలకు రెండు రిజర్వుచేసారు. మొదటి విడత ఎన్నికల్లోనే డిప్యూటి సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, ఆర్జేడి నేత తేజస్వియాదవ్‌లు ఉన్నారు. మొత్తం 1314 మంది అభ్యర్థులు మొదటి విడత పోలింగ్‌లో పోటీలో ఉన్నారు. తేజస్వితోపాటు ఆయన సోదరుడు తేజ్‌ప్రతాప్ యాదవ్, జెడియు చీఫ్ ఉమేష్ కుష్వాహా, ఆర్జేడి నేత భోలా యాదవ్‌లు కూడా తొలివిడతలోనే ఉన్నారు. ముజఫరాపూర్; కుర్హని, మహ్‌నార్, బహదూర్‌జిల్లాల్లోనే అత్యధికసంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కుర్హని, ముజఫర్‌పూర్‌లలో 20 మంది చొప్పున నిలుచుంటే అలౌలి, పర్బట్టా జిల్లాలో తక్కువ మంది అంటే కేవలం ఐదుగురుచొప్పున పోటీలో ఉన్నారు. పాట్నాలో 149 మంది అభ్యర్థుల ఎన్నికల బరిలో నిలుచున్నారు. అయితే తొలివిడతలోనే కొన్ని హైప్రొఫైల్ నియోజకవర్గాలున్నాయి. తారాపూర్ అంటే ముంగేర్ జెడియుకు పట్టున్నప్రాంతం. రాఘోపూర్‌లో తేజస్వి మళ్లీ ఎన్నికవుతామన్న ధీమాతో ఉన్నారు. మహువాలో తేజ్‌ప్రతాప్‌యాదవ్ జనశక్తి జనతాదళ్‌నుంచి పోటీలోఉన్నారు. ఆలినగర్‌లో బిజెపి మైథిలి ఠాకూర్, ఆర్జేడి వినోద్‌మిశ్రాల మధ్య పోటీ ముఖాముఖి జరుగుతోంది. హసన్‌పూర్‌లో జెడియు రాజ్‌కుమార్‌రే ఆర్జేడి మాలా పుష్పమ్‌తో పోటీలో ఉన్నారు.

## డిజిటల్ అరెస్టులపై సుప్రీం సీరియస్

### సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలి

### నిందితులకు కఠిన శిక్షలు విధించాలి

### త్రిసభ్య ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3,000 కోట్లు కోల్పోవడం పల్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులుగా పరిచయం చేసుకుని బెదరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, విడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి.. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, ఉజ్వల్‌భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోం శాఖ, సిబిఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్ల వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై ఈ నెల 10న మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్ల ఆఫ్‌షోర్ లోకెషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సిబిఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సిబిఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## వైరల్ అవుతున్న విడియోలపై ఎరికా కిర్క్ ఉద్వేగం

**వాషింగ్టన్, నవంబరు 3:** తన భర్త, ప్రముఖ కన్జర్వేటివ్ కార్యకర్త చార్లీ కిర్క్ హత్యకు గురైన తర్వాత తీవ్రమైన మీడియా నిఘాలో ఉన్న ఆయన భార్య ఎరికా కిర్క్ తొలిసారి బహిరంగంగా స్పందించారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌ను ఆలింగనం చేసుకున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో, ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నా ప్రతి కదలికను, ప్రతి చిరునవ్వును, ప్రతి కన్నీటి చుక్కను కెమెరాలు విశ్లేషిస్తున్నాయి అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. యూఎస్ఎ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలో ఎరికా మాట్లాడుతూ తన భర్త హత్య కేసు విచారణను కూడా కెమెరాల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నా భర్తను హత్య చేసినప్పుడు అక్కడ కెమెరాలు ఉన్నాయి. మేము దుఃఖంలో ఉన్నప్పుడు నా కుటుంబం, స్నేహితులపై కెమెరాలు ఉన్నాయి. ఇప్పుడు నాపై కెమెరాలు ఉన్నాయి. అలాంటప్పుడు కోర్టులో ఎందుకు ఉండకూడదు దాచడానికి ఏమీ లేదు. నిజమైన చెడు అంటే ఏమిటో అందరూ చూడాలని ఆమె అన్నారు. మిసిసిపీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌ను వేదికపైకి ఆహ్వానిస్తూ, చార్లీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు, కానీ వాన్స్‌లో నా భర్త పోలికలు కొన్ని చూస్తున్నానని వ్యాఖ్యానించారు. అనంతరం వేదికపైకి వచ్చిన వాన్స్‌ను ఆమె ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో ఆమె వాన్స్ జుట్టులోకి వేళ్లు పోనివ్వగా, అతను ఆమె నడుముపై చేతులు వేయడం వివాదానికి దారితీసింది.

# పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది!

### • అదే బాటలో రష్యా, చైనా, ఉత్తర కొరియాలు • బాంబు పేల్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 3:** మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సిబిఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలాకాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం' అని ట్రంప్ వెల్లడించారు. 'రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మా వద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ,అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చించా' అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు.

**చైనా, రష్యాలతో ముప్పే**

చైనాతో వాణిజ్య సంధికి పిలుపునిచ్చిన కొన్ని రోజులకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనాకు అమెరికా కూడా ఒక ముప్పేనని ఆయన అంగీకరించారు. ఇరు దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని, ఒకరినొకరు నిరంతరం గమనించుకుంటూ ఉంటారని తెలిపారు. అమెరికా పవర్‌గ్రిడ్, నీటి సరఫరా వ్యవస్థల్లోకి చైనా చొరబడిందని, మేధో సంపత్తిని దొంగిలిస్తోందని అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



మీడియా ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేము కూడా వాళ్లకు ముప్పుగా మారాం. మేం వాళ్లనుఎప్పుడూ గమనిస్తుంటాం,వాళ్లు మమ్మల్ని ఎప్పుడూ గమనిస్తుంటారు అనిఅన్నారు. అయితే, చైనాతో ఘర్షణ పడటం కంటే కలిసి పనిచేస్తేనే ఇరుదేశాలు మరింత బలంగా ఎదుగుతాయని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా అణ్వాయుధ సామర్థ్యంగురించి ట్రంప్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనా తన అణ్వాయుధాలను చాలా వేగంగా తయారు చేస్తోందని, రాబోయే ఐదేళ్లలో ఈ విషయంలో రష్యా, అమెరికాలతో సమానంగా నిలుస్తుందని అంచనా ఆర్థికంగా చైనాపై తాము పైచేయి సాధిస్తున్నామని చెబుతూనే, రేర్‌ఎర్త్ మినరల్స్ (అరుదైన భూమిఖనిజాలు) విషయంలో చైనాకు తమపై ఆధిపత్యం ఉందని ట్రంప్ అంగీకరించారు. ఆరేళ్లతర్వాత గతనెల 30న దక్షిణ కొరియాలో జరిగిన 32వ అపెక్ ఆర్థిక మంత్రుల సమావేశంలో ఇరు దేశాల నేతలు ముఖాముఖిగా భేటీ అయిన విషయం తెలిసిందే.

**తైవాన్ జోలికెళ్లొద్దు: చైనాకు ట్రంప్ వార్నిగ్**

అమెరికా-చైనా ఇటీవల తమ ట్రేడ్ వార్‌కు కాస్త బ్రేక్ ఇచ్చాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొద్దిమేర సద్దుమణిగాయని అనుకుంటున్నలోపే.. అగ్రదేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు వార్నింగ్ ఇచ్చారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోపాటు ఆ దేశ ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. ఇటీవల దక్షిణ కొరియా వేదికగా డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. జిన్‌పింగ్‌తో భేటీ తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్యకూడా పరిష్కారమైందని చెప్పారు. చైనానుంచి అమెరికా అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు.త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇలా సానుకూల ప్రకటనలు చేసిన ఆయన ఇప్పుడు వార్నింగ్‌లు ఇవ్వడం గమనార్హం.

**నైజీరియాపై అమెరికా సైనిక చర్య: అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు**

నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో అమెరికా తీవ్రంగా స్పందించింది. ఆ దేశంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వైమానిక దాడులులేదా నేరుగా అమెరికా బలగాలను పంపే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన కీలక సంకేతాలు ఇచ్చారు. ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్‌కు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తిరిగి వస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. నైజీరియాలో రికార్డు స్థాయిలో క్రైస్తవులను చంపుతున్నారని, దీనిని తాము ఎంతమాత్రం అనుమతించబోమని అన్నారు. నా మదిలో చాలా ప్రణాళికలుఉన్నాయి. వారు నైజీరియాలో క్రైస్తవులను రికార్డు సంఖ్యలో హత్య చేస్తున్నారు. అలా జరగడానికి మేము అంగీకరించమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రత్యేక ఆందోళన కలిగించే దేశాల జాబితాలో నైజీరియాను చేర్చినట్లు ట్రంప్ గుర్తుచేశారు. నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను రక్షించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని గతంలోనే ఆయన హెచ్చరించారు. అమెరికా హెచ్చరికలపై నైజీరియాకూడా స్పందించింది. ఇస్లామిక్ ఉగ్రవాదులతో పోరాడటానికి అమెరికా సహాయాన్ని స్వాగతిస్తామని, అయితే తమ దేశ ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరింది. నైజీరియాలో క్రైస్తవులు, ముస్లింల మధ్య ఘర్షణలు 1950ల నుంచి కొనసాగుతున్నాయి. ముఖ్యంగా 2009 తర్వాత బోకో హరామ్, ఫులానీ పశువుల కాపరులు వంటి రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు క్రైస్తవ గ్రామాలను, చర్చిలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ హింసలో ఇప్పటివరకు 45వేల మందికి పైగా క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా, వేలాది చర్చిలు ధ్వంసమయ్యాయి.

## సంక్షిప్తంగా..

### భూ అయస్కాంత తయారీలో చైనాకు చెక్‌పెడుతున్న భారత్!

**న్యూఢిల్లీ,నవంబరు 3:** అరుదైన భూఅయస్కాంతాల (రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్) తయారీ రంగంలో చైనా ఆధిపత్యానికి గండికొట్టేందుకు భారత్ ఓ భారీ వ్యూహంతో ముందుకొస్తోంది. ఈ కీలక రంగంలో తయారీని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పథకం విలువను మూడు రెట్లు పెంచి రూ. 7వేల కోట్లకు అంటే సుమారు 788 మిలియన్ డాలర్లు పైగా చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, రక్షణ పరికరాల తయారీలో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా 90 శాతం రేర్ ఎర్త్ ఖనిజాలను చైనాయే ప్రాసెస్ చేస్తోంది. ఇటీవల ఏప్రిల్‌లో ఈ ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు కఠినతరం చేయడంతో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి. ఈ అంశంపై తుది కేటాయింపులు మారే అవకాశం ఉన్నప్పటికీ, తాజా ప్రతిపాదన ప్రస్తుతం కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. అయితే, చైనా ఆధిపత్యాన్ని సవాలు చేయడం భారత్‌కు అంత సులభం కాదు. నిధుల కొరత, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, రేడియోధార్మిక వ్యర్థాల కారణంగా తవ్వకాలలో పర్యావరణ సమస్యలు వంటి సవాళ్లు ఎదురుకానున్నాయి. ఇదే సమయంలో, మ్యాగ్నెట్ రహిత ప్రత్యామ్నాయాలపై కూడా భారత్ దృష్టి సారిస్తోంది. రేర్ ఎర్త్ ఖనిజాలపై ఆధారపడటాన్ని తగ్గించే సింక్రోనస్ రిలక్టెన్స్ మోటార్ల సాంకేతికతపై పరిశోధనలకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తోంది. దేశీయంగా తవ్వకాలు లాభసాటిగా లేకపోవడంతో, విదేశాల్లో మైనింగ్ భాగస్వామ్యాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

### రష్యా అణుసంపత్తి శరవేగంగా పెంపు

**మాస్కో, నవంబరు 3:** ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తూ రష్యా తన అణ్వాయుధ సంపత్తిని నిరంతరం పెంచుకుంటోంది. తాజాగా ఖబరోవ్స్క్ అనే మరో శక్తిమంతమైన అణు జలాంతర్గామిని జలప్రవేశం చేయించింది. దీనికి అత్యంత ప్రమాదకరమైన పోసిడాన్ అణు డ్రోన్‌ను అమర్చడం గమనార్హం. యావత్ తీరప్రాంత దేశాలను నాశనం చేయగల సామర్థం దీనికి ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే దీనిని 'డూమ్స్‌డే క్షిపణి' అని పిలుస్తున్నారు. ఈ జలాంతర్గామిని రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ అలెగ్జాండర్ మొయిసేవ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెలౌసోవ్ మాట్లాడుతూ, రష్యాకు ఇది చాలా ముఖ్యమైన రోజని, ఈ కొత్త జలాంతర్గామి దేశ సముద్ర సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం చేస్తుందని తెలిపారు. రష్యా ఇటీవల నీటి అడుగున పోసిడాన్ డ్రోన్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఇది సాధారణ జలాంతర్గాములు, టార్పెడోల కంటే చాలా వేగంగా ప్రయాణించగలదు. ఖబరోవ్స్క్‌తరగతి జలాంతర్గాములపై మోహరించడానికే రష్యా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా అభివృద్ధి చేసింది. ఈ జలాంతర్గామిని రూబిన్ సెంట్రల్ డిజైన్ బ్యూరో ఆఫ్ మెరైన్ ఇంజినీరింగ్ రూపొందించింది. భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యను పునరుద్ధరించిన సెవ్‌మాష్ షిప్‌యార్డ్ లోనే దీనిని నిర్మించారు. గత 12 రోజుల్లో రష్యా మూడు ప్రధాన ఆయుధ పరీక్షలు నిర్వహించడం గ్లోబల్ భద్రతా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### కరూర్ తొక్కిసలాటపై దర్యాప్తు ముమ్మరంచేసిన సిబిఐ

**కరూరు, నవంబరు 3:** తమిళనాడును కుదిపేసిన కరూర్ తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తును వేగవంతంచేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ నిర్వహించిన సభలో జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించి 306 మందికి విచారణకు హాజరుకావాలంటూ సమన్లు జారీ చేసింది. సెప్టెంబర్ 27న వేలుచామీపురంలో జరిగిన ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి, ఏడీజీపీలు సోనాల్ మిశ్రా, సుమిత్ శరణ్ పర్యవేక్షణలో సీబీఐ అధికారి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బృందం కరూర్‌లో తాత్కాలిక క్యాంపు ఏర్పాటు చేసుకుని విచారణ జరుపుతోంది. ఇప్పటికే ఘటనా స్థలాన్ని పలుమార్లు పరిశీలించిన అధికారులు, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

సభ జరిగిన ప్రదేశం సామర్థ్యాన్ని కొలిచి, నిర్వాహకులు భద్రతా నిబంధనలు పాటించారా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా దుకాణాలు నడిపే వ్యాపారులను కూడా విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. ఈ ఘటనలో నిర్వాహకుల వైఫల్యం, జన నియంత్రణలో లోపాలు, సభకు అనుమతులు ఇచ్చిన అధికారుల పాత్రపై సీబీఐ ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సభకు అనుమతి ఇచ్చిన కరూర్ సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మణివన్నన్‌ను అధికారులు రెండు గంటలకు పైగా ప్రశ్నించారు. భద్రతా ఏర్పాట్లు, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం, నిర్వాహకులతో సమన్వయం వంటి అంశాలపై ఆయన్ను విచారించారు. తాజాగా సిబిఐ 306 మందికి సమన్లు జారీ చేసింది.

4-11pg6exHMNWJQE.qxd:4-11pg6exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1





## తిరుపతి మంగళంలో చిరుతదాడి

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి సమీపంలోని మంగళం అటవీప్రాంతానికి దగ్గరగా ఉంటున్న ఓ ఇంటిలోని కుక్కపై చిరుతపులి దాడిచేసి చంపింది. సోమవారం తెల్లవారుజామున అడవిలోంచి చిరుతపులి రావడంతో ఆ ఇంటిలోని సిసికెమెరాల్లో నమోదైంది. మంగళం భూపాల్‌హౌసింగ్ కాలనీలో ఉంటున్న ఓ ఇంటివద్దకు వచ్చి కుక్కను వేటాడి చంపింది. ఈ దృశ్యాలు గమనించిన ఇంటి సభ్యులు అటవీఅధికారులకు సమాచారం అందించారు. అటవీఅధికారులు అటవీప్రాంతంలో చిరుత సంచారంపై పాదముద్రలు గమనించారు. ఈ ప్రాంతంలో ప్రజలు ఉదయం వరకు అడవిలోకి వెళ్లరాదని, ఒంటరిగా బహిర్భూమికి అడవికి వెళ్ళొద్దని అటవీ అధికారులు హెచ్చరించారు. చిరుత పట్టివేయడానికి బోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# చిన్న తిరుపతి దుర్ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### మాజీ మంత్రులు బొత్స, కృష్ణదాస్, సీతారాం, సీదిరి డిమాండ్

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** చిన్న తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన ఘోరాన్ని సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.50 లక్షల వంతున ఆర్థిక సహాయం అందించాలని వైసీపీ నాయకులు, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు, కుంభా రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇవి కేవలం ప్రభుత్వ హత్యలేనని, ఏకాదశి సందర్భంగా భక్తుల సౌకర్యార్థమై ప్రభుత్వం నుంచి కనీస భద్రతా ఏర్పాట్లు చేయలేని చేత కాని ప్రభుత్వమని విమర్శించారు. మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఎంత ఆర్థిక సహాయం చేసినా అది తక్కువేనని,



చిన్న తిరుపతి ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రులు

ప్రభుత్వం తన బాధ్యతగా కనీసం ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల వంతున అందజేయకుంటే మృతుల కుటుంబాల తరఫున పోరాడతామన్నారు. అసలు పోలీస్ వ్యవస్థ ఉందా?లేదా? ఉంటే ఏకాదశి పర్వదినాన ప్రముఖ దేవాలయాల్లో ముందస్తు బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపాడే భద్రత ఏర్పాటు చేయాల్సిన బాధ్యత వారికి లేదా అని ప్రశ్నించారు. అనంతరం కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పి.విక్రాంత్, నర్తు రామారావు, వైసీపీ నాయకులు గొర్రె కిరణ్ కుమార్, మామిడి శ్రీకాంత్, పేరాడ తిలక్, అంధవరపు సూరి బాబు, చింతాడ రవికుమార్, కొర్ల భారతి, దువ్వాడ వాణి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు వైసీపీ తరఫున రూ.2 లక్షల చొప్పున సాయం:** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున సాయం అందజేస్తామని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వెల్లడించారు. శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం ఆయన పరామర్శించారు.

**చికిత్స అందించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి:** మాజీ మంత్రి అనే హోదాను పక్కన పెట్టి, స్వయంగా అంబులెన్స్ ఎక్కి వైద్యుడిగా మానవతామూర్తిగా ప్రజాసేవకుడిగా ఆయన స్పందించిన తీరు అందరినీ కదిలించింది. ఆ సమయంలో ఉన్న ప్రజలు, పోలీసులు, వైద్య సిబ్బంది ఆయన చొరవను ప్రశంసించారు. ఇలాంటి సేవాభావం ప్రజాప్రతినిధుల్లో స్ఫూర్తి దాయకం ఎంతో అవసరమని స్థానికులు పేర్కొన్నారు.

**కొవ్వొత్తుల ర్యాలీ:** కాశీబుగ్గ వెంకటేశ్వరుని ఆయలంలో తొమ్మిదిమంది మృతి చెందడంపట్ల వారి ఆత్మకుశాంతి కలగాని వైసీపీనేతలు ఆదివారం శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల జంక్షన్ వరకు ఈ ర్యాలీ సాగింది.



## తప్పుడు కేసు కొట్టివేత

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు 2021లో జరిగిన ఎన్నికల్లో 2వ డివిజన్‌లో అక్రమాలు, దొంగ ఓట్లపై నిరసన తెలిపి, అక్రమ ఓట్లపై పోలీసులకు పట్టిస్తే ఫిర్యాదిదారులపై వైసిపి నేతలు నమోదుచేయించిన కేసులు తిరుపతి కోర్టులో సోమవారం కొట్టివేశారు. బ్యాలెట్ స్లిప్పులు ఓటర్లయిన వైసిపి కార్యకర్తల చేతికి అందించిన అప్పటి అధికార పార్టీ నేతలు ఏకంగా అప్పటి కార్పొరేటర్ అభ్యర్థి జి.శాంతిపై, టిడిపి రాష్ట్ర నేత నరసింహయాదవ్‌పై, రామయాదవ్‌పై పోలీసులతో కేసు నమోదు చేయించారు. అంతేగాక అబద్ధపు ఆరోపణలతో కేసు నమోదు చేయించిన పోలీసులకు, వైసిపి నేతలకు ఈకేసులో నాలుగేళ్ళుగా విచారణ జరిగి సోమవారం తిరుపతి న్యాయస్థానంలో న్యాయం గెలిచి కేసు కొట్టివేయడం వైసిపి నేతలు భూమన కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డికి చెంపపెట్టులాంటిదని నరసింహయాదవ్ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి లాన్‌టెన్నిస్ జట్టు ఎంపిక

**శ్రీకాళహస్తి,నవంబరు3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని విక్రమ్ టెన్నిస్ అకాడమి మైదానంలో మూడు రోజుల పాటు 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. సోమవారం సాయంత్రం మూడు విభాగాల్లో రాష్ట్ర జట్టులను ఎంపిక చేసారు. వీరు వచ్చేనెల న్యూడిల్లిలో జరిగే జాతతీయ స్థాయి లాన్ టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారు.శ్రీకాళహస్తిలో మూడు రోజుల పోటీల నిర్వహణకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సహాకరించారు.గెలుపొందిన విజేతలకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ అభినందిస్తూ అవార్డులను అందించారు.మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రంలోని 13జిల్లాల నుంచి390 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఇక్కడ బాలురు,బాలికలకు విడివిడిగా అండర్ 14,17,19 లను నిర్వహించారు.జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ పర్యవేక్షణలో నిర్వహించారు.

వివిధ జిల్లాల నుంచి ఎంపికైన విజేతలు వీరే: శ్రీకాళహస్తిలో మూడు రో జుల పాటు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు సంబంధించిన వివరాలను ప్రకటించారు.



జాతీయ జట్టుకుఎంపికైన క్రీడాకారులతో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్

అండర్ 19 బాయ్స్ విభాగంలో విన్సెంట్ (గుంటూరు) తనీష్‌రెడ్డి(చిత్తూరుజిల్లా) మహమ్మద్ ఫసల్( తూర్పు గోదావరి జిల్లా).జీవన్,సాయిరెడ్డి (చిత్తూరు)లు ఎంపిక అయ్యారు.

కాగా బాలికల విభాగంలో జోషిత(గుంటూరు) మనస్వి(చిత్తూరు),శేష సాయి (తూర్పు గోదావరి)తన్వి (చిత్తూరు)లను ఎంపికైనట్లు ప్రకటించారు. 17సంవత్సరాల లోపు బాలుర విభాగంలో సాయి శంకర్ (చిత్తూరు)యశ్వంత్,(వైజాగ్) ఇషాంత్(కృష్ణా)లు దిశాంత్ (గుంటూరు)ఎంపికయ్యారు.బాలికల విభాగానికి సంబందించి సాయి సంజానారెడ్డి, సుహేరా అన్సారి (చిత్తూరు)సులోచన (తూర్పు గోదావరి)జోషి ప్రియారెడి (అనంత)ఆరూషి (వైజాగ్)లను ఎంపికయ్యారు.

14 సంవత్సరాల లోపు విభాగంలో శంకర్ ప్రదీప్(తూర్పు గోదావరి) సాయి శౌర్యకృష్ణ; రేవంత్‌రిషి (వైజాగ్) హార్షవర్ధన్ (గుంటూరు) సాయి (తూర్పు గోదావరి),బాలికల విభాగంలో తేజస్వీ(తూర్పు గోదావరి)లాస్యప్రియ (గుంటూరు), యాంజలీన(తూర్పు గోదావరి)సూక్తిశ్రీ,సత్యశ్రీ(గుంటూరు)లు విజేతలుగా నిలిచారని కార్యదర్శి కిషోర్ ప్రకటించారు.



## పదవీ విరమణ రైల్వే సిబ్బందికి రూ.5.34 కోట్ల బకాయిల చెల్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 3 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లో అక్టోబర్ నెలలో ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా రూ.5.34 కోట్ల రూపాయల బకాయిలను చెల్లిం చారు. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో కార్మికులు అందించిన సేవలను ఆయన ప్రశంసించారు. అక్టోబర్ నెలలో 13మంది సాధారణ ఉద్యోగ విరమణ గావించగా, మరో ఆరుగురు అధర్ నాన్ నార్మల్ రిటైర్మెంట్ (ఓఎన్ఆర్) చేశారన్నారు. మొత్తంగా ఉద్యోగవిరమణ చేసిన 19 మందికి రూ.5 కోట్ల,34 లక్షల, తొమ్మిది వేల,678 రూపాయల బకాయిలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ డిఎఫ్ఎం వై.సందీప్, డిపిఓహెచ్ ఎల్ఎన్ ప్రసాద్, ఏపిఓ కల్పన, ఏడిఎఫ్ఎం శివ ప్రసాద్, పర్సనల్, అకౌంట్స్ విభాగాలసిబ్బంది, లబ్ధిదారులు, వారికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## రీసెట్ ప్రవేశాలకు పరీక్షలు ప్రారంభం

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతిమహిళ విశ్వవిద్యాలయం తెలుగురాష్ట్రాల్లో అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలో పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాలకు రీసెట్ 2024-25 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు సోమవారం ఉదయం నుండి 7వతేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో 13 కేంద్రాల్లో, తెలంగాణాలో ఒక కేంద్రంలో పరీక్షలు జరుగుతాయని పద్మావతిమహిళ వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ తెలిపారు. రాష్ట్రఉన్నతవిద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి ఆదేశాలతో చేపడుతున్న రీసెట్ ప్రవేశపరీక్షలకు 5,752మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారన్నారు. సోమవారం నుండి 7వతేదీ వరకు ఉదయం, మధ్యాహ్నం రెండువేళల్లో ఈ పరీక్షలు జరుగుతాయని, మొత్తం 65కోర్సులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. తిరుపతి నుండి ఆన్‌లైన్‌లో పద్మావతి మహిళ వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ,రిజిస్ట్రార్ ఆచార్య రజనీరెడ్డి, రీసెట్ కన్వీనర్ ఆచార్య ఉష, కోకన్వీనర్ ఆచార్య జాన్‌సుష్మ పర్యవేక్షించారు. తొలిరోజు 90శాతం హాజరయ్యారని చెప్పారు.

## శ్రీకాకుళం-బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 3, ప్రభాతవార్త:** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ శ్రీకాకుళం బెంగళూరు కంటోన్మెంట్‌శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. శ్రీకాకుళం నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నంబర్ 08553 ప్రత్యేక రైలు ఈనెల 21న శుక్రవారం మధ్యాహ్నం 03:30 గంటలకు శ్రీకాకుళం నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 02:45 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు కంటోన్మెంట్ నుంచి శ్రీకాకుళం వెళ్ళే నంబర్ 08554 ప్రత్యేక రైలు ఈనెల 24న సోమవారం మధ్యాహ్నం 02:00 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 05:00 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్ళు చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, తుని, రాజమండ్రి, విజయవాడ, నంద్యాల,గుత్తి, ధర్మవరం, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) స్టేషన్‌లలో నిలుస్తాయి.



అవార్డులు అందజేస్తున్న డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా


## రైల్వేసిబ్బందికి మ్యాన్‌ఆఫ్‌ది మంత్ అవార్డులు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 3, ప్రభాతవార్త:** వృత్తిపట్ల చిత్తశుద్ధి, నిబద్ధతలతో కష్టపడి పనిచేయాలని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అక్టోబర్ నెలలో రైలు ప్రమాదాలను, దుర్ఘటనలను నివారించేందుకు కృషి చేసిన నలుగురు సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో అదనపు డి ఆర్ ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు శ్రావణ్ కుమార్, జీ బి ఎస్ శ్రీనివాస్, ఆయా విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో 7 వేల మందికి పదోన్నతులు

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, నవంబరు 3 ప్రభాతవార్త:** ఎపి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 7 వేల మందికి పదోన్నతులు కల్పించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. చిత్తూరులో రూ. 54.51లక్షలతో నిర్మించిన ఎపిఆర్టీసీ ఉద్యోగుల వైద్యశాలను సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎపిఎస్‌సి ఆర్టీసీకి ప్రయాణీకులు, కార్మికులు రెండు కళ్ళు లాంటివారని పేర్కొన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుంటారని, స్త్రీశక్తి అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆర్టీసీ ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా పరిధిలో 8 ఆర్టీసీ డిపోలకు సంబంధించి వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు వున్నారని, వారి ఆరోగ్యంను దృష్టిలో వుంచుకుని ప్రత్యేక వైద్యశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని



ఆరోగ్యంగా వుండాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబసభ్యుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడానికి ప్రస్తుతం చిత్తూరు బస్టాండ్ నుండి 2 కిమీ దూరంలో వున్న ఆసుపత్రిని చేరుకోవడానికి వ్యయా ప్రయాసలు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోనే నూతన వైద్యశాల ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల నుండి త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు నడపడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి 16 నెలల కాలం అయ్యిందని ఈ కాలంలో సుమారు 1,450 కొత్త బస్సులను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, ఎపిఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కె.నారాయణరావు, ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆర్టీసీ జోనల్ మేనేజర్-4 పూల నాగరాజు, జిల్లా ప్రజా రవాణా అదికారి రాము, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్త నిల్వ

### ఒక్క చిత్తూరులోనే 1.5 లక్షల టన్నులు పేరుకుపోయిన వ్యర్థాలు

### రూ.13 కోట్లు ఖర్చుతో వ్యర్థాలు తొలగింపుకు చర్యలు

### ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

**చిత్తూరు, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గత వైకాపా ప్రభుత్వం సుమారు 85 లక్షల టన్నుల చెత్తను తొలగించక పోవడంతో రాష్ట్రం మొత్తం చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశా నిర్దేశంతో రాష్ట్రంలో గత 11 నెలలు నుండి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర ద్వారా చెత్త సేకరణ, నిర్వహణ, పారిశుధ్యంపై పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి 3వ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి సిఎం నారా చంద్రబాబునాయుడు స్వయంగా రాష్ట్ర నలుమూలల పర్యటించి ఈ కార్యక్రమంను పర్యవేక్షిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు చెత్త సేకరణ కార్యక్రమం పక్కాగా నిర్వహిస్తున్నామని, ఏ రోజు చెత్త ఆ రోజు సేకరించి ప్రాసెస్ చేసి తొలగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రంను చెత్తకుండీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం అని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో చెత్త సేకరణ కార్యక్రమంను పక్కాగా చేపట్టి నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా వుంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒక్క చిత్తూరు మున్సిపల్





సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

కార్పొరేషన్ పరిధిలోనే గత వైకాపా ప్రభుత్వం 15 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 1.5 లక్షల టన్నుల చెత్తను వదలిపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన చెత్తను తొలగించడానికి ప్రభుత్వం 13 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిగ్మా సంస్థ ద్వారా ఈ కార్యక్రమంను మొదలుపెట్టడం జరిగిందని, బయో మైనింగ్ చేస్తున్నారని, అనంతరం ప్రాసెస్ చేసి డిసెంబర్ నెలాఖరులోపు రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 15 ఎకరాల విస్తీర్ణంలో చెత్త నిల్వ వున్న స్థలంలో ఎపి గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను సమన్వయం చేసుకుని రానున్న వేసవికాలంలోపు అందమైన పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎపి స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మున్సిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరాయంలో కార్తీక సందడి

### వైష్ణవ కోనేరులో దీపోత్సవం

**శ్రీకాళహస్తి,నవంబరు 3 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం వేకువ జాము నుంచి భక్తులతో కిట కిటలాడింది. కార్తీక మాసం రెండవ సోమవారం వేకువ జాము నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిటలాడారు. సోమవారం ఒక్కరోజే సుమారు ముప్పై వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు, సూపరింటెండెంట్ పర్యవేక్షించారు. ఇఓ స్వయంగా తన ఛాంబర్లో కూర్చొని సిసి కెమెరాల్లో సమీక్షించారు.



సినీనటుడు నారారోహిత్‌కు మెమొంటో అందిస్తున్న చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్

## శివయ్యసేవలో సినీ నటుడు నారారోహిత్

**శ్రీకాళహస్తి,నవంబరు 3 ప్రభాతవార్త:** కార్తీక మాసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో అతిధుల తాకిడితో కిట కిట లాడుతుంది.సోమవారం కార్తిక మాసం రెండవ సోమవారం కావటంతో భక్తులతో పాటు విఐపిల తాకిడి పెరిగింది.వర్ధమాన సినీ నటుడు నారారామమూర్తినాయుడు కుమారుడు నారారోహిత్ కొత్తగా వివాహం కాగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి ఆలయాధికారులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ఎంజిఎం చైర్మెన్ గుడ్లూరుమల్లికార్జున్‌నాయుడు, తెలుగుదేశం పార్టీకి చెందిన కాసరం రమేష్‌బాబు,బాలుడిల్లిబాబు ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి,ఎఇఓ మోహన్,విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి ఏర్పాట్లు చేసారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో ప్రత్యేక పూజలు జరిపారు.

## జిఓ 590ని ప్రభుత్వం ఉపసంహారించుకోవాలి

### కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి తులసి రెడ్డి

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పది ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్‌లకు అప్పగించడాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని, జిఓ 590ని ఉపసంహారించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ముఖ్యఅధికారప్రతినిధి ఎన్.తులసీరెడ్డి అన్నారు.వైద్యకళాశాలల్లో ప్రైవేట్ యాజమాన్యాలు మెడికల్ సీట్లను డబ్బుకు అమ్ముకుంటారని, దీనివల్ల పేదవిద్యార్థులు వైద్యవిద్యకు దూరమవుతారని అన్నారు. సంబంధిత ఆస్పత్రుల్లో పేదరోగులకు ఉచిత వైద్యానికి నోచుకోరని తెలిపారు. ఈ జిఓ వల్ల ప్రతిభకు పాడెకట్టడమేనని ఆయన విమర్శించారు. తిరుపతిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 590 జిఓ ఎన్టీఆర్ ఆశయాలకు పూర్తిగా విరుద్ధమని తులసీరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం వద్దనిధులు లేవని, ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నామని చెప్పడం సాకుగా ఆయన అభివర్ణించారు. కళాశాల భవనాలన్నీ పునాది దశలోనే ఉన్నాయని చెప్పడం అబద్ధమన్నారు. జిఓను ఉపస:మరించుకోకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, బాలగురవంబాబు, దామోదర్‌రెడ్డి, లోకేశ్‌రెడ్డి, .జ్యోతీశ్వర్‌నాయక్ ,గోవర్ధన్‌రెడ్డి ,అమర్నాధ్‌రెడ్డి, ఉత్తన్న రమణ పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 4, నవంబర్ 2025




# ఘనంగా శూలాల మహోత్సవం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

యలమంచిలి నియోజకవర్గం మునగపాక గ్రామంలో వేంచేసిన శ్రీసాంబమూర్తి శూలాల మహోత్సవం సందర్భంగా శ్రీ సాంబమూర్తి స్వామిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, శ్రీకాళహస్తీ దేవస్థానం డైరెక్టర్ బీలా శ్రవంతి, సూరిశెట్టి అప్పలనాయుడు, సూరిశెట్టి దుర్గినాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హోంమంత్రి 'అనిత' ప్రజా దర్బార్‌కు విశేష స్పందన



## ప్రజలను వినతులు స్వీకరణ

(నక్కపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా హోం మంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అర్జీదారులను నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ ఆప్యాయతగా పలకరిస్తూ, వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమానికి పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి కార్యాలయానికి 8వ పేజీలో

# ఆంధ్రా మెడికల్ కాలేజీలో 'ఆహ్వాన్ 2025' ఫ్రెషర్స్ డే వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్

విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త:


కేజీహెచ్, ఆంధ్రా మెడికల్ కాలేజీలో కాబ్ ఆడిటోరియంలో "ఆహ్వాన్ 2025" ఫ్రెషర్స్ డే వేడుకలకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫ్రెషర్స్ డే ద్వారా స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. కొత్త విద్యార్థులలో క్రమశిక్షణ , విలువలు, సృజనాత్మక, ఆవిష్కరణలతో ముందుకు సాగాలని 8వ పేజీలో




## పార్టనర్ షిప్ సమ్మిట్‌లో రూ.9.8 లక్షల కోట్ల

# పెట్టుబడులకు ఒప్పందాలు

**45 దేశాల నుంచి ఇప్పటికే సమాచారమిచ్చిన 300 మంది ప్రతినిధులు -డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే రాష్ట్రానికి భారీ పరిశ్రమల రాక -విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం -సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి నారా లోకేష్**




విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామికరంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14-15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎక్సైజ్, గనుల శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్ కు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్టవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300మంది వివిధ 8వ పేజీలో

# బెంగళూరు టూ విశాఖకు డ్రగ్స్

**డ్రగ్ రాకెట్ నడుపుతున్న ముగ్గురు అరెస్ట్ -48 ఎల్ఎస్‌డి బ్లాట్స్ స్వాధీనం -వివరాలు వెల్లడించిన డీసీపీ మేరీ ప్రశాంతి**






8లో

# మానవత్వం చాటుకున్న హోంమంత్రి

**ప్రమాద స్థలంలో గాయపడిన వారికి సహాయక చర్యలు.. తన కాన్వాయ్ వాహనంలో ఆసుపత్రికి తరలించిన హోంమంత్రి అనిత..**



8లో



# చెట్టు కింద రచ్చబండ

**సమస్యలపై ఏకరువు పెట్టిన ప్రజలు కూటమి పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే : తైనాల**



8లో

# నర్సీపట్నంలో 'అన్నపూర్ణ అక్షయపాత్ర' సేవలు

**లక్ష మంది పేద ప్రజలకు ఆకలి తీర్చింది..**





నర్సీపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త:

నర్సీపట్నంలో సేవలందిస్తున్న 'అన్నపూర్ణ అక్షయపాత్ర' ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదానం కార్యక్రమం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఈ సంస్థ ద్వారా పేదలకు అందించిన ఉచిత భోజనాల సంఖ్య లక్ష ప్లేట్లు దాటింది. ఈ శుభ సందర్భంగా స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, డాక్టర్ సువర్ణ స్వయంగా అన్నదానంలో 8వ పేజీలో

# మైనారిటీ మహిళపై వేధింపులు

**కొత్తూరు పంచాయతీ వద్ద మహిళ ఆత్మహత్య యత్నం -తనకు న్యాయం చేయాలంటూ మౌన పోరాటం -ఈడ్చుకుపోయి అరెస్టు చేసిన పోలీసులు**



అనకాపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

తనకు జరిగిన అన్యాయంపై జిల్లా మంత్రులు, అధికారులు వచ్చి న్యాయం చేయాలంటూ కొత్తూరు పంచాయతీ వద్ద సోమవారం షహీమా మహ్మద్ అను మైనారిటీ మహిళ చేతిలో పెట్రోల్ సీసా పట్టుకుని హల్ చల్ చేసింది. సోమవారం ఉదయం ఆమె కొత్తూరు పంచాయతీ కార్యాలయం వద్ద మౌన పోరాట దీక్ష చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టరు ఉద్దేశ్యపూర్వకంగా తనను విధుల నుంచి తొలగించారని, నాటి నుండి తినడానికి తిండి 8వ పేజీలో

# సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ ఉద్యోగులకు అండగా వైకాపా

**సమస్యలు పరిష్కరానికి కృషి -నియోజకవర్గం పరిశీలకులు తైనాలా....సమన్వయ కర్త దేవన్ రెడ్డి**



9లో

## మానవత్వం చాటుకున్న హెూంమంత్రి

ఎలమంచిలి, నవంబర్ 03, ప్రభాతవార్త



ఎలమంచిలి జాతీయ రహదారి కొకరపల్లి సమీపంలో ప్రేమ సమాజం వద్ద అనకాపల్లి నుండి వెళ్తున్న ఆటో అదే మార్గంలో వెళ్తున్న టాటా మ్యాజిక్ వాహనం ఢీ కొట్టడంతో 14 మంది గాయపడ్డారు. ఇదే రహదారిలో వైజాగ్ నుండి పాయకరావుపేట వెళుతున్న హెూం మంత్రి అనిత తన కాన్వాయ్ ని ఆపి సంఘటనా స్థలంలోని గాయపడిన వారిని వెంటనే తన కాన్వాయ్ లోని వాహనం ద్వారా ఎలమంచిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడ దగ్గరుండి ప్రథమ చికిత్స చేయించి అనం తరం అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారు, టాటా మ్యాజిక్లో పయ నిస్తున్న వారు తీవ్ర గాయాలు అవడంతో హెూం మంత్రి అనిత సాధారణ మహిళల గాయపడిన వారిని మహిళలను ఓదార్చి నేను న్నానంటూ వారికి ధైర్యం చెప్పారు. తీవ్రంగా గాయపడిన వారిని సంఘటనా స్థలం నుండి అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారికి ప్రథమ చికిత్స కోసం ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆసుపత్రి వైద్యులు అందరితో మాట్లాడుతూ వెనువెంటనే మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాష్ట్రానికి హెూంమంత్రి అయిన అనిత సంఘటనా స్థలంలో గాయపడిన వారికి దగ్గర ఉండి అన్ని తానే అన్ని విధములా సహాయం అందించడం బాధితులు ధైర్యం నెలకొల్పారు. తాసిల్దార్ వరహాలు, స్థానిక సీఐ ధనుంజయరావు, ఎస్సై ఉపేంద్ర, అగ్నిమాపక అధికారి రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నిహారిక సిబ్బంది గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో అనకాపల్లి విశాఖపట్నం తరలించారు.

## హెూంమంత్రి "అనిత "ప్రజా దర్బార్.. విశేష స్పందన

7వ పేజీ తరువాయి ..

చేరుకున్న ప్రజలు వారి వారి దీర్ఘకాలిక సమస్యలు పైన నేరుగా మంత్రికి వివరించారు. హెూం మంత్రి వంగలపూడి అనిత వారి సమస్యలను నేరుగా తెలుసుకున్న సందర్భంలో ఆ సమస్యలపై స్పందించి అదే స్థలంలో ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడిన తీరు విశేషంగా సమస్యలతో వచ్చిన వారిని విశేషంగా ఆకట్టుకుంది. మంత్రి అనితకు సమస్య వివరించి బయటకు వచ్చిన పలువురు సంతోషం వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 కు పైగా అర్జీలు మంత్రికి అందజేశారు. ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న ప్రజలు భూమి సమస్యలు, ఫించన్లు,రేషన్ కార్డులు,హౌసింగ్,మత్స్యశాఖ విభాగాల్లో అధికంగా ఫిర్యాదులు మంత్రికి అందాయి. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన అధికారులతో పాటు పాయకరావుపేట నియోజకవర్గం ప్రత్యేక అధికారి సచివాలయం, మండల ప్రత్యేక అధికారులు విజయ తోపాటు పలువురు హాజరు కాగా వచ్చిన దరఖాస్తులను మంత్రి పరిశీలించి పరిష్కారానికి అవకాశం ఉన్న కొన్ని అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు.మరికొన్ని సమస్యలను పరిష్కాలంలోని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులందరికీ తుఫాన్ పరిహారం అందజేయాలని, నక్కపల్లి జగనన్న కాలనీకి రోడ్డు మంజూరు చేయాలని, బుచ్చి రాజుపేట గ్రామంలో భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, వేంపాడు పీసీపీఎస్ నిర్మాణం చేపట్టాలని, పెద్ద తీనార్లలో భూ ఆక్రమణలపై విచారణ జరిపించాలని ఎంపీడీవో మెరుగు నాగేశ్వరరావు వినతిపత్రం అందజేయగా ఏపీఐఐసీ పరిహారం అందజేయాలని తదితర సమస్యలు పైన వినతి పత్రాలు అందుకున్నారు. ఈ మేరకు మంత్రి అనిత ఏపీఐఐసీ కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముందుగా కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర@2047 నియోజకవర్గ అభివృద్ధి యాక్షన్ ప్లాన్, పి4 కేంద్రాన్ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి తో పాటు నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షణలో మంత్రి అనిత ప్రారంభించారు. ఆమెతోపాటు నాలుగు మండలాలకు చెందిన అధికారులు నక్కపల్లి తాసిల్దార్ జి. నరసింహమూర్తి, పాయకరావుపేట తాసిల్దార్ తోపాటు పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం ,చింతలు వద్దు ,రాష్ట్ర పార్టీ నాయకులు గుర్రం రామకృష్ణ, దాడి కృష్ణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, కురందాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు ,కోసూరి శ్రీనివాసరావు గొణగాల రామకృష్ణ, అద్దూరి భూషణం, అనంపూడి అప్పలరాజు, అద్దూరి లోవరాజు, పల్లా రాంబాబు, మండల మహిళా అధ్యక్షురాలు మనిషా బేగం తదితరులు ఉన్నారు.

## మైనారిటీ మహిళపై వేధింపులు

7వ పేజీ తరువాయి ..

కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్నానని వాపోయింది. చాలాకాలం అవుతున్నా తనకు న్యాయం జరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులకు ఫిర్యాదులు ఇచ్చినా ఫలితంలేదని, రెండు రోజుల క్రితం కొత్తూరు పంచాయతీలో నా మీద దాడి చేశారని ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని, ఠాణా వారికి ఇస్తానని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. తనకు న్యాయం చేయకుంటే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టెతో వార్నింగ్ ఇవ్వడంతో పట్టణ పోలీసులు అప్రమత్తమై సుమారు 15 మంది పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహిళా పోలీసులు బలవంతంగా ఆమెను పట్టణ పోలీస్ స్టేషనుకు తరలించారు. అనంతరం అనకాపల్లి సబ్ డివిజనల్ డీఎస్పీ శ్రావణి ఇరుపార్టీల ఫిర్యాదులు పై విచారణ చేపట్టారని పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

### అంతా వ్యూహాత్మకంగానే...

మైనారిటీ మహిళపై కేసులు నమోదు చేయడం అంతా వ్యూహాత్మకంగా జరిగిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల క్రితం కొత్తూరు పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కి, షేహిమా మధ్య వాగ్వివాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఇరువురు తిట్టుకోవడం వాస్తవమే. గ్రామంలో పారిశుద్యం, మురుగునీరు రోజుల తరబడి ఇళ్ల ముందు ఉండిపోవడం, పంచాయతీ కే ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో తాను ఆగ్రహంతో సంఘటనా స్థలానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శిని నిలదీసినట్లు షేహిమా చెబుతున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం చూసినా, సంఘటనా స్థలంలో వీడియోలను పరిశీలించినా షేహిమా ఎవరినీ కులం పేరుతో దూషించినట్లు కనిపించలేదు. మరి ఆమెపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఎలా నమోదు చేశారు ? పంచాయతీ కార్యదర్శిపై ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు ఎందుకు స్పందించలేదు ? జరిగిన సంఘటనపై నిజా నిజాలు డీఎస్పీ శ్రావణి విచారణలో తేలాల్సి ఉంది.


## ఆంధ్రా మెడికల్ కాలేజీలో 'ఆహ్వాన్ 2025' ఫ్రెషర్స్ డే వేడుకలు

7వ పేజీ తరువాయి ..

తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం విద్యకు, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు లోకేష్, సత్య కుమార్, ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ఆరోగ్య ప్రమాణాలు పెంచడానికి ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ సంధ్యాదేవి, సూపరింటెండెంట్ వాణి, వైద్య విభాగం పెద్దలు మన్మధరావు, కృష్ణవేణి, శ్యామల, వాసవి లత, శ్రీహరి, కూటమి నేతలు జగదీష్, సతీష్ పొన్నం, జగన్, రాజశేఖర్, స్థానిక ఆసుపత్రి వార్డు అధ్యక్షులు యజ్ఞతీ పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పీజీఆర్ఎస్‌కు 65 ఫిర్యాదులు


(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 65 వినతులు అందాయి. సిపి బాగ్చి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో స్వయంగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. సీపీకి అందిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 137 వినతులు - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీ లో అర్జీల విభాగాలకు కలిపి 137 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 137 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 20, 3వ జోన్ కు 16, 4వ జోన్ కు 25, 5వ జోన్ కు 17, 6వ జోనుకు 34, 7వ జోనుకు 02, 8వ జోన్ కు 16, జివిఎంసి ప్రధాన కార్యాలయా నికి 06 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %%కి అకౌంట్సు విభాగమునకు 07, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 58, ఇంజనీరింగు విభాగమునకు 26, మొక్కల విభాగమునకు 07, యుసిడి విభాగమునకు 18 కలిపి మొత్తంగా 137 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ మల్లికార్జున, సిసిపి ఎ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.శ్రీనివాస రావు, సంపత్ కుమార్, ఏడుకొండలు, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎమ్.ఆర్.ఎస్ అప్పారావు, యుసిడి పీడీ పి.ప్రసన్నవాణి, డిపిఓ శాంతి కుమారి, డీసీపీలు హరిదాసు, రామమోహనరావు, ఏసీపీ లు, సివిల డా.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, ఆర్.ఎ.ఓ కృపావర్మ పాల్గొన్నారు.

## చెట్టు కింద రచ్చబండ

గాజువాక, నవంబర్ 3, ప్రభాతవార్త

కూటమి పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధిలో వెనకబడ్డాయని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ గాజువాక పరిశీలకులు తైనాల విజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా 64 వ వార్డు, వెంకన్నపాలెం గ్రామంలో పురాతన రావిచెట్టు కింద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వార్డు అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డితో కలిసి తైనాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంలో ఒక్క అభివృద్ధి అన్నది ఎక్కడా కనిపించలేదన్నారు.పేదవాడికి ఉన్నత విద్యను చేరువ చేయడం కోసం నాడు వైసీపీ ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.అందులో కొన్ని ప్రారంభం కాగా మిగిలినవి 70 శాతం వరకు పూర్తయ్యాయని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం కళాశాలలను ప్రైవేటు పరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. దీనిపై తమ పార్టీ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం%%% చేస్తూ రాష్ట్రంలో పాలనను అస్తవ్యస్తం చేశారని అన్నారు. దేవాలయాల్లో భక్తులకు భద్రత కరువైందని వరుసగా ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వంలో కనీసం చలనం లేదన్నారు.చంద్రబాబు అసమర్థత వలన రాష్ట్రం పూర్తిగా వెన కబడిందని ఆరోపించారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి కూటమే కారణమన్నారు. వచ్చేది వైకాపా ప్రభుత్వమని ప్రజలు జగన్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారి నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పేర్ల నూకరాజు, పల్లేటి పెంటయ్య,మాధ అప్పారావు, డీవిల్లి నూకరాజు, కరిరి సత్తయ్య, కొవిరి అది, పేర్ల రత్నం, సలీమ్, కొవిరి బావనయ్య, నల్లి మంగరాజు, నొల్లి స్వామి, కరిరి భూలోక్, నొల్లి పోలరాజు, వాడమోదుల అప్పలరాజు, యరుబాల సత్తిబాబు, తిప్పల గోపి, పులి సోమిరెడ్డి, పితాని అప్పలరాజు, చిన్నా, మద్దల ప్రసాద్ రెడ్డి, ధర్మాల హరీష్, దాసరి కన్నయ్య రెడ్డి, తిప్పల అప్పలస్వామి, డిఎస్సి బాలు, శ్రీను, ధనరాజు, రాజబాబు, జీవి రమణారెడ్డి,ఎన్నేటి రమణ, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు

## నర్సీపట్నంలో 'అన్నపూర్ణ అక్షయపాత్ర' సేవలు

7వ పేజీ తరువాయి ..

పాల్గొన్నారు. తమ కుమార్తె నిహిత పుట్టినప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు విజయ్ తెలిపారు. లక్ష ప్లేట్ల అన్నదానం పూర్తి కావడం వెనుక మరిడమ్మ తల్లి, శివపార్వతుల ఆశీస్సులు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం దేవుడి సంకల్పంతోనే నడుస్తోందని, తాము ఎన్నడూ డబ్బు రూపంలో విరాళాలు అడగలేదని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి, భోజనం చేసే ముందు ప్రతి ఒక్కరూ ప్రార్థన చేయాలని కోరుతామని తెలిపారు. అన్నం పెట్టడంలో లభించే సంతృప్తి మరెక్కడా దొరకదని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం అన్నదానమే కాకుండా, గతంలో ఉచిత మెడికల్ క్యాంపు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్యాంపు ద్వారా సుమారు 1200 మందికి పైగా రోగులకు ఉచిత చికిత్స, రక్తదాన శిబిరం, ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా అందించినట్లు గుర్తు చేశారు. పెద్ద చెరువులో ట్యాంక్ బండ్ ఏర్పాటుతో పాటు శివపార్వతుల విగ్రహాలను రానున్న రోజుల్లో ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నర్సీపట్నం ప్రజానీకం ఆశీర్వదించి, ఈ సేవా కార్యక్రమాలను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీను, 24 వ వార్డు కౌన్సిలర్ ధనవిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు టూ విశాఖకు డ్రగ్స్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నుండి విశాఖకు డ్రగ్స్ రవాణా చేసే విక్రయాలు జరుగుతున్న ముఠా గుట్టురట్టయింది.. డ్రగ్స్ రాకెట్ నడుపుతున్న ముగ్గురిని నగర పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి మత్తు నిచ్చే 48 ఎల్ ఎస్ డి బ్లాట్స్, ఆరవ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ మేరీ ప్రశాంతి వివరాలు వెల్లడించారు. మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన పులగం కొండారెడ్డి(23), కృష్ణాజిల్లా గుడివాడ వాసి మొరాడ గీత చరణ్(21), శ్రీకాకుళం జిల్లాకు చెందిన తంగి హర్షవర్ధన నాయుడు(22) స్నేహితులు. వీరు ముగ్గురు గంజాయి డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడి, తరచూ వాటిని వినియోగించడం కోసం కలుస్తూ ఉంటారు. మరింతగా డ్రగ్స్ అవసరమై కొండారెడ్డి, గీత చరణ్ ను సంప్రదించి, బెంగళూరులోని సందన్ అనే వ్యక్తి నుండి ఎల్ఎస్డి బ్లాట్స్ తెప్పించాలని చెప్పాడు. సందన్, హర్షవర్ధన్ నాయుడు స్నేహితుడు. దీంతో కొండారెడ్డి విమానం రైలు ప్రయాణాలకు టికెట్లు ఏర్పాటు చేయగా, తద్వారా గీత చరణ్ బెంగళూరు వెళ్లి సందన్ నుండి బ్లాట్స్ తీసుకుని వచ్చేందుకు ఏర్పాట్లు చేశాడు. ఈ నేపథ్యంలో చరణ్ కు సందన్ డ్రగ్స్ ను బెంగళూరులో అతనికి ఇచ్చినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. వీరిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, నాలుగో పట్టణ పోలీసులు కలిసి నిఘా పెట్టి కొండారెడ్డి, గీతా చరణ్, హర్షవర్ధన్ నాయుడులను అదుపులోకి తీసుకొని, 48 ఎల్ఎస్డి బ్లాట్స్, 3 ఆండ్రాయిడ్ ఫోన్లను, ఓలా ఎలక్ట్రిక్ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు సందన్ కోసం గాలిస్తున్నట్లు డిసిపి తెలిపారు.ఏసీపీ కే లక్ష్మణమూర్తి, టాస్క్ ఫోర్స్ సీఐ ఎస్ భాస్కరరావు, ఈగల్ సీఐ కళ్యాణి, ఎస్సై హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టనర్ షిప్ సమ్మిట్‌లో రూ.9.8 లక్షల కోట్ల..

7వ పేజీ తరువాయి ..

రంగాల ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారం ఉంది. సమ్మిట్ లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్ లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్ లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.


### యువగళంలో 20లక్షల ఉద్యోగాల హామీ


నేను యువగళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీ.లు నడిచాను. పాదయాత్ర సమయంలో జీడి నెల్లూరు నియోజకవర్గం శివారులో మోహన అనే తల్లిని కలిశాను. బోండాలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె భర్త మద్యానికి బలికాగా, కాయకష్టం చేసుకుని 30 ఏళ్లపాటు బిడ్డలను పెంచి పెద్దచేసింది. తమ బిడ్డల ఉద్యోగాల కోసం ఇప్పటికీ చాలా ఆ తల్లి చెప్పింది. హలో లోకేష్ కార్యక్రమంలో కూడా యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పాను. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాడే హామీ ఇచ్చా. ఆ హామీని నెరవేర్చేందుకు మంత్రులందరం మిషన్ మోడ్ లో పనిచేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్కరాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టీసీఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యూపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే వస్తున్నాయి. ఏపీలో అద్భుతమైన 5 కోస్ట్ లైన్ ఉంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్ట్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యుబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటుచేస్తున్నాం. విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇప్పటివరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. స్కిల్డ్ డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఏకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్ కు వెళ్తున్నాం, నవంబర్ లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్యాపిటల్ ఆఫీస్ స్పేస్ విశాఖకు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ మార్పులు చేస్తున్నాం. టూరిజం మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్ట్ స్కిల్ పోల ఏర్పాటుచేస్తున్నాం. మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్ట్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. ఆ సమస్య ఎలా పరిష్కరించాలో అర్థంకావడం లేదు. పీపీపీలు రద్దుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టారు. దీనివల్ల ఏపీ యువకులు, ప్రజలు నష్టపోయారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. అయితే స్టీల్ ప్లాంట్ ను మరింత సామర్థ్యవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్ లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

## మోసపూరిత బెట్టింగ్ యాప్‌లపై ఉక్కు పాదం

### - బెట్టింగ్ యాప్స్ కి మ్యూల్ అకౌంట్స్ సప్లై చేసిన గ్యాంగ్ అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)





బెట్టింగ్ యాప్ కి మ్యూల్ అకౌంట్స్ సప్లై చేసిన గ్యాంగ్ ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఢిల్లీ కేంద్రం గా ఆన్లైన్ లో రెడ్డిఅన్న, స్కైఎక్స్చేంజ్, క్రిక్బెట్, మహాదేవ్ బుక్, స్కాక్ 786 ఫ్లాట్ఫారమ్స్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న, బెట్టింగ్ ముఠా లకి మనీ మ్యూల్ బ్యాంకు అకౌంట్స్ (మనీ మ్యూల్ అకౌంటు అనగా పూర్వాపరంగా నకిలీ కంపెనీ పెట్టి ఫర్మ్ పేరుమీద కరెంట్ అకౌంట్స్ ఓపెన్ చేసి ఆ అకౌంట్ ని సైబర్ నేరగాళ్లకి అమ్మడం) సప్లై చేస్తూ మోసపూరిత బెట్టింగ్ కి సహకరిస్తున్న విశాఖపట్నం సిటీ మాదవధార , వెంకపజీ పాలెం కి చెందిన ఇద్దరు యువకులని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ , అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాలమేరకు విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెట్టింగ్ ముఠా లు మనీ ట్రాన్సాక్షన్ నిర్వహించావలసి పెద్ద మొత్తం లో బ్యాంక్ అకౌంట్స్ అవసరం ఉండటం చేత వారికి విశాఖపట్నం కి చెందిన ముద్దాయిలు బోనెల మహదేవ(23), హరియాల శ్రీకాంత్ (28) అనే వ్యక్తులు బ్యాంక్ అకౌంట్స్ సప్లయ్ చేస్తున్నారనే సమాచారం మేరకు పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునికతో తీసుకొని విచారించగా విస్తుపోయే నిజాలు తెలిసాయి. బోనెల మాదవ,హరియాల శ్రీకాంత్ వ్యక్తులు సుమారుగా 35 బ్యాంక్ అకౌంట్స్ ని ఓపెన్ చేయించి వివిధ యాప్స్ ఫ్లాట్ఫారం కి అకౌంట్స్ సప్లయ్ చేసేవారు ..అందుకు వీరు భారీ మొత్తం లో కమిషన్ రూపం లో పొందేవారు, ముఖ్యముగా నదరు అకౌంట్స్ అన్నీ కరూర్ వైశ్య బ్యాంక్, ఏపీజీవీబీ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లలో ఓపెన్ చేసి ఆక్కడ నుండి అకౌంట్స్ డీటెయిల్స్ ని చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని భిలాయ్ కి చెందిన ప్రేమ్ అనే వ్యక్తికి తర్వాత ఢిల్లీ కి చేరవేసేవారు. ఈ విధం గా ప్రత్యక్ష%%% గా బెట్టింగ్ ముఠా లకి సహాయ చేస్తున్నందున ముద్దాయి లని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## ఘనంగా నాగబంధం విగ్రహ ప్రతిష్ఠాపన

అగనంపూడి ప్రభాత వార్త



కొండయ్య వలస గ్రామంలో శ్రీ సీతారామ ఆలయం రాగి చెట్టు దగ్గర నాగ బంధం విగ్రహ ప్రతిష్టాపన ఘనంగాజరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీరాములు గారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. గ్రామ పెద్దలుగా రామచంద్ర వు బలిరెడ్డి శ్రీను, విందుల రాజు, సాయిని ఈశ్వరరావు, బుదిరెడ్డి అప్పారావు, శ్రీరాములు ,వెల్లయ్య మసిని వెంకటేశ్వర్లు వంకర శ్రీను పుచ్చ సన్నీ వంకర సన్యాసిరావు విందుల మోహన్ దాసరి సాయి మహిళలు బలిరెడ్డి కళావతి కర్రి అప్పల నరసమ్మ జయమ్మ పైడమ్మ మహాలక్ష్మి సాయిని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ నిల్వలపై టాస్క్ ఫోర్స్ దాడి

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ అక్రమ నిల్వలపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం దాడి చేశారు. పద్మనాభం మండ లం, రౌతుల పాలెం గ్రామం, సారిక వారి కల్లాల వద్ద వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ ను అక్రమంగా నిల్వ చేశారని సిటీటీఎఫ్ కు సమాచారం అందింది.. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ ,సివిల్ సప్లైస్ శ్రీనివాస రావు కి రేవడి వీఆర్ఓ, బి.రఘునాథ్ లతో కలిసి అక్కడికి వెళ్లి చూడగా అక్కడ సారిక పైడి నాయుడు అను వ్యక్తి వద్ద రెండు వాటర్ క్యాన్ లో వైట్ కలర్ వేస్ట్ ఆయిల్ కలిగి ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అతని నుండి 70 లీటర్ల ఆయిల్ను స్వాధీనపరుచు కొని పద్మనాభం పోలీసులకు అప్పగించారు. దీంతో పద్మనాభం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శివనామస్మరణతో మోగిన శివాలయాలు

అగనంపూడి - ప్రభాత వార్త



రెండవ కార్తీక మాస సోమవారం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో 85 వార్డు టిడిపి ఇన్చార్జి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు అమరకొని సోమేశ్వరరావు, గొల్లియాడ లోవరాజు, సన్నీ, కొల్లిపాక అప్పారావు, గెడ్డద అప్పల రాజు, మదనాల నూకరాజు, రాజేశ్, నరసింగరావు, శంకర్, అప్పలరాజు, నరసింగరావు పాల్గొన్నారు. అగనంపూడి పాతూరులో అగనంపూడి పాతూరు స్వయంభు లింగాల తిరుగుడు ఆలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్న సామూహిక కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం నడిబొడ్డున శ్రీవారి కళ్యాణం మన అదృష్టం

### శ్రీనివాస కళ్యాణోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త



నర్సీపట్నంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవ ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆదివారం పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. స్పీకర్ మీడియాతో మాట్లాడుతూ, "నర్సీపట్నం నడిబొడ్డున కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరుపుకోవడం మనందరి అదృష్టం" అని అన్నారు. తిరుపతి దేవస్థానం పెద్దల అంగీకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సోమవారం సాయంత్రం 5:30 గంటలకు కళ్యాణం ప్రారంభమవుతుందని తెలిపారు. "ప్రతి ఏటా మనం స్వామి దర్శనానికి తిరుపతి వెళ్తాం. కానీ ఈ వేళ, ఆ కలియుగ దైవమే స్వయంగా మన నర్సీపట్నం విచ్చేశారు. స్వామి వారి కళ్యాణం మన కళ్ల ముందే జరగడం కన్నుల పండుగగా ఉంటుంది," అని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం తిరుపతి నుండి టీటీడీ అధికారులు, పూజారులు నర్సీపట్నం చేరుకున్నారని వెల్లడించారు. నర్సీపట్నం పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ పిలుపునిచ్చారు.


వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

I, MENNI RAMAKUMAR CHOWDARY S/O MENNI SUBBARAO, previously called MENNI RAMAKUMAR CHOWDARYA R/O VILLA 6B, LAURUS ENCLAVE, PORCHITHALA GORLIVANI-PALEM, DESAPATRUNIPALEM, VIZAG, now changed my name from MENNI RAMAKUMAR CHOWDA RYA to MENNI RAMAKUMAR CHOWDARY. Henceforth I will be called as MENNI RAMAKUMAR CHOWDARY for all purposes.
(Ro.No. 28503)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

[illegible]

తేదీ: 29-10-2025 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా



## గంభీరంలో అన్న క్షేత్ర వంటశాల ప్రారంభం

ఆనందపురం, నవంబర్ 3, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గంభీరంలో హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన అన్న క్షేత్ర వంటశాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించన భక్త దాస మాట్లాడుతూ హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా అన్నా క్యాంటీన్ల నిర్వహణ కొరకు అన్న క్షేత్ర పేరుతో ఇప్పటికే 6 వంటశాలలు ఉండగా ప్రస్తుతం 7వ అన్న క్షేత్ర వంటశాలను గంభీరం పారిశ్రామిక వాడలో ప్రారంభించామన్నారు. ఈ వంట శాల ద్వారా మధురవాడ, భీమునిపట్నం, తగరపువలసలో గల అన్నా క్యాంటీన్లకు భోజనం సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. అన్న క్షేత్ర వంటశాలలు సింగుపురం (శ్రీకాకుళం) పారిశ్రామికవాడ (బొబ్బిలి ), పారిశ్రామిక వాడ (కంచరపాలెం), అచుతాపురం ( అనకాపల్లి), పారిశ్రామికవాడ (కాకినాడ), పాడిట్లపల్లి (రావులపాలెం) వద్ద ఉన్నాయన్నారు. జోనల్ మేనేజర్ ఏ. శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎక్కువ వంటశాలలను ప్రారంభించడం వలన తక్కువ సమయం లో అన్ని అన్నా క్యాంటీన్లకు వేడివేడిగా ప్రాతః వారీగా వారి వారి రుచులకు అనుగుణంగా భోజనం తయారు చేసి సరఫరా చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని భాధ్యతగా నెరవేర్చ తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోన్-1 పిఆర్ ఓ.శిలారీ శ్రీనివాస పాల్గొన్నారు.



## మర్రిపాలెం రైల్వే స్టేషన్ పరిధిలో ఆర్పిఎఫ్ తనిఖీలు

### ఇద్దరు అరెస్టు..4 కేజీలు గంజాయి స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మర్రిపాలెం రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) సిబ్బంది నిర్వహించిన ప్రత్యేక తనిఖీలో పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడ్డారు.. రైల్వే ప్రాంగణ ల్లో అక్రమ రవాణా, నేర కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. ఈ ప్రత్యేక తనిఖీని సబ్ ఇన్స్పెక్టర్ మమత, అనిల్ కుమార్, ఇన్స్పెక్టర్ నేతృత్వంలోని బృందం జాగ్రత్తగా , ప్రణాళిక బద్ధంగా అమలు చేసింది. తనిఖీ సమయంలో రైలు ప్లాట్ఫారమ్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తు న్న ఇద్దరు వ్యక్తులు బృందం దృష్టికి వచ్చారు. వారిని అపి ప్రశ్నించగా, వారు సృష్టమైన సమాధానాలు ఇవ్వలేకపోయారు. దీంతో ఆర్పిఎఫ్ సిబ్బంది వారి సామానును పరిశీలించగా, అందులో నిషేధిత మత్తు పదార్థమైన గంజాయి దాచిపెట్టినట్లు గుర్తించారు. విచారణలో ఆ ఇద్దరు వ్యక్తులు వరుసగా ఒడిశా రాష్ట్రానికి చెందిన జగన్ మాఝీ, మహారాష్ట్ర రాష్ట్రంలోని పుణెకు చెందిన వికాస్గా గుర్తించారు. వారి వద్ద ఉన్న సంచుల్లో 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రైల్వే మార్గం ద్వారా ఇతర ప్రాంతాలకు రవాణా చేయాలన్న ఉద్దేశంతో వారు తీసుకెళ్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఆర్పిఎఫ్ బృందం తక్షణమే వారిని అదుపులోకి తీసుకుని గంజాయితోపాటు నిందితులను దర్యాప్తు నిమిత్తం జి ఆర్ పి విశాఖ పట్నం పోలీసు అధికారుల వద్దకు అప్పగించారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో సిబ్బందిలోని జాగ్రత్త, అప్రమత్తత, నిబద్ధత కీలక పాత్ర పోషించాయి. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇలాంటి అక్రమ కార్యకలా పాలపై కఠినంగా వ్యవహరించి, రైల్వే ప్రాంగణాలను సురక్షితంగా ఉంచడంలో తమ కర్తవ్యనిబద్ధతను మరోసారి నిరూపించింది.

### ఆర్ పి ఎఫ్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి

రైల్వే ప్రదేశాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే సమీప ఆర్ పి ఎఫ్ లేదా రైల్వే పోలీసు అధికారులకు సమాచారం అందించాలని, తద్వారా సమాజం భద్రతలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని సూచించారు.

## సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ ఉద్యోగులకు అండగా వైకాపా

### సమస్యలు పరిష్కారానికి కృషి -నియోజకవర్గం పరిశీలకులు తైనాలా....సమన్వయ కర్త దేవన్ రెడ్డి

గాజువాక,నవంబర్03,ప్రభాతవార్త

దువ్వాడ సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ ఉద్యోగులకు వైకాపా అండగా ఉంటుందని, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్, సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి తెలిపారు. దువ్వాడలో గల సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ లో పని చేస్తున్న ఉద్యోగులకు గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండటంతో ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ ఉద్యోగులు చేస్తున్న నిరసనకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉద్యోగుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు,యాజమాన్యం దిగివచ్చేవరకు వారి వెంటే ఉంటామని అన్నారు. ఉద్యోగులు అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు, మాకునారు పల్లా చిన్నతల్లి, భూపతిరాజు శ్రీనివాసరాజు, శ్రీనివాస్ పట్నాయక్, పత్తిపాటి శ్రీనివాసు, మాటూరి శ్రీనివాసరావు, హరిష్ వర్మ, వెంకట్రావు, జీవీ రమణ రెడ్డి, సినర్జీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి దాసు, జగన్, దేవర సత్తిబాబు, యువీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి శాసనసభ సభ్యురాలుగా అక్షయ

ఆనందపురం, నవంబర్ 3, ప్రభాతవార్త:



భీమిలి నియోజకవర్గ స్థాయి విద్యార్థి అసెంబ్లీ శాసన సభ్యురాలుగా మండలంలోని బోయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన్న రాజ్యాంగ దినోత్సవం- 2025, విద్యార్థి అసెంబ్లీ నిర్వ హణకు విద్యార్థి ఎమ్మెల్యేను ఎంపిక చేయడానికి ఆనందపురం విద్యా వనరుల కేంద్రంలో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆనందపురం, పద్మనాభం, భీమిలి, చినగదిలి మండలాల విద్యాశాఖ అధికారు లు పాల్గొన్నారు. ఐదవసారి మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, ప్రహేళిక పోటీలలో నాలుగు మండలాల నుంచి ఒకటి నుంచి నాలుగు స్థానాలు సాధించిన 12 మంది విద్యార్థులకు సోమవారం వ్యాసరచన, వక్తృత్వ, పోటీలు నిర్వహించారు వాటిలో ఒకటి నుంచి మూడు స్థానాలు పొందిన విద్యార్థుల్లో ప్రహేళిక నిర్వహించి వాటిలో బోయపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన బోస అక్షయను విద్యార్థి ఎమ్మెల్యేగా ఎంపిక చేశారు. ఈ మేరకు బోయిపాలెం ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## కైలాష్ నగర్ దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

### పాత నేరస్థుడు అరెస్టు - 500 గ్రాముల వెండి ఆభరణాలను, నేరానికి ఉపయోగించిన రెండు ఐరన్ రాడ్డులు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖలోని గాజువాక కైలాష్ నగర్లోని ఓ ఇంటిలో జరిగిన దొంగతనం కేసును అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు దుంప గణేష్ అలియాస్ బొండాలోడు ను అరెస్టు చేసి, దొంగిలించిన 500 గ్రాముల వెండి ఆభరణాలను , నేరానికి ఉపయోగించిన రెండు ఐరన్ రాడ్డులు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. కైలాష్ నగర్, గాజువాక లో నివాసం ఉంటున్న రాంబుద్ది వేణు హై స్కూల్ రోడ్ లో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్ నందు గవర్నమెంట్ టీచర్ గా పనిచేస్తున్నారు. రాంబుద్ది వేణు గత నెల 24న సుమారు 8:30 గంటలకు వారి ఇంటికి తాళాలు వేసుకొని వారి కుటుంబంతో కలిసి ఒరిస్సా వివాహ నిమిత్తం వెళ్లారు. 26వ తేదీ ఆదివారం సుమారు 7.30 గంటలకు మీ ఇంటి తలుపు తాళం పగులగొట్టి ఉన్నదని ఇంటి పక్కింటి వాళ్ళు వేణుకి ఫోన్ చేసి చెప్పారు.. ఏ మేరకు 27వ తేదీ రాత్రి 9.30 గంటలకు వారి కుటుంబ సభ్యులతో వారి ఇంటికి వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళాలు విరగొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఇంటి లోపల బీరువా తాళాలు ఓపెన్ చేసి ఉండి బీరువా తలుపులు,బీరువా లాకరు తెరవబడి బీరువా లాకర్ కూడా తెరవబడి ఉండటంతో అందులో ఉన్నటువంటి వస్తువులు కోసం చూడగా సుమారు 500 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. దీంతో గాజువాక క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సిపి శంఖబ్రత బాగ్చి, క్రైమ్ డీసీపి కె లతామాధురి ఆదేశాల మేరకు, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస రావు, ఇంచార్జ్ గాజువాక క్రైమ్ ఏ.రుక్మంగధరావు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, నిందితుడు దుర్గ దేవి గుడి దగ్గరలో, బర్మా కాలనీ, పెదగంట్యాడ కి చెందిన దుంప గణేష్ అలియాస్ బొండాలోడును మద్యాహ్నం 12.30 గంటలకు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుడి నుంచి జత వెండి కుందులు, ఒక వెండి గిన్నె మరియు నేరానికి ఉపయోగించిన వస్తువులు రెండు ఐరన్ రాడ్డులను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తుడు గతంలో కూడా 2008 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు గాజువాక, దువ్వాడ, న్యూపోర్ట్, మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి దొంగతనాలు, గుడి దొంగతనాలు, సెల్ ఫోన్ దొంగతనాలు కలిపి 18 కేసులు ఉన్నట్లు ,ఇతనికి న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కూడా ఉంది అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ముద్దాయి మొదటి భార్య చనిపోవడంతో, తన రెండవ పెళ్ళాంతో కలసి గొడారి గొతులు, ఏవిఎన్ కాలేజీ డౌన్, వన్ టౌన్ ఏరియా, విశాఖపట్నం నివాసం ఉంటూ పెయింటింగ్ పని చేస్తున్నాడు. చెడు అలవాట్లు కు బానిస అయ్యి వచ్చిన డబ్బులు చాలక ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నాడనీ పోలీసులు తెలిపారు. ప్రజలు ఇటువంటి రాత్రి , పగటి పూత ఇంటి దొంగతనాలకు గురి కాకుండా ఉండాలంటే ఇంటి ప్రధాన ద్వారం , బీరువాలకు నాణ్యమైన తాళాలు ఉపయోగించాలనీ పోలీసులు సూచించారు. మీ ఇంటి తాళాలు మీ దగ్గరనే జాగ్రత్తగా భద్రపరచుకోవాలనీ, అలాగే మీ విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులను ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచడం ఉత్తమం అన్నారు. ఇంటి లోపల, బయట సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు..

## రొమ్ము కేన్సర్ పై అవగాహనకు గీతంలో "పింక్వాక్"

విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త:



మహిళలలో రొమ్ముకేన్సర్ పై అవగాహనకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉమెన్లీడర్స్ ఫోరమ్, గీతం రోటరాక్ట క్లబ్, గీతం స్టూడెంట్ లైఫ్ సంయుక్తంగా సోమవారం విశ్వవిద్యాలయం ఆవరణలో "పింక్వాక్" పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్రావు ముఖ్యఅతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో అధిక శాతం మహిళలు రొమ్ముకేన్సర్ బారిన పడుతున్నారని దీనికి సంబంధించి ప్రాథమిక దశలో లక్షణాల పై అవగాహన పెంచుకుని తక్షణమే వైద్యులను సంప్రదించడం ద్వారా కేన్సర్ను జయంచవచ్చునని తెలిపారు. జీవనశ్కెలి, ఆరోగ్యపు అలవాట్లు ద్వారా రొమ్ముకేన్సర్ వంటివి దరిచేరవన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్కార్తిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ పింక్ వాక్లో పాల్గొన్న విద్యార్థులు రొమ్ముకేన్సర్పై అవగాహన కలిగించే బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శించారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకతకు ప్రజల నుండి విశేష స్పందన

పద్మనాభం, నవంబరు 3, ప్రభాతవార్త :



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జ్ మజ్జి చిన్న శ్రీను అన్నారు. సోమవారం పద్మనాభం గ్రామంలో పార్టీ కార్యాలయంలో ఎంపీపీ కె.రాంబాబు, పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నంత వరకు ప్రజల తరుపున వైసీపీ ఉద్యమం చేపడుతుందని ఆయన అన్నారు. ఈప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11న తగరపువలస నుండి భీమిలి ఆర్ డి ఒ కార్యాలయం వరకు పెద్దయెత్తున బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు.పద్మనాభం మండలం నుండి పదిహేనువేల సంతకాలను సేకరిస్తున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం,సన్యాసినాయుడు, గోవింద, శివరామకృష్ణ, ఎం అప్పారావు, కోనరమణ,గాడు అప్పలరాజు , బోలె అప్పలనాయుడు, ముత్యాలనాయుడు, చైతన్య,పాల్గొన్నారు.



## చంద్రమౌళీశ్వరునికి విశేష అభిషేకములు

విశాఖపట్నం నవంబర్ 3 ప్రభాతవార్త

అస్సాం గార్డెన్స్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఆలయ ఈవో డి సురేష్ బాబా సారధ్యంలో కార్తీకమాసం 2వ సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు జి.భార్గవ శర్మ శైవ ఆగమ సాంప్రదాయంలో ఉమా చంద్రమౌళీశ్వర స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు అర్చనలు ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించి ధూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించారు. ఆలయ సన్నిధిలో పూజాది కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులు పంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు . వేడుకగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈవో డి సురేష్ బాబా, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ సిబ్బంది స్థానికులు పరిసర ప్రాంత వాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసులో మృతుని భార్యకు, గాయపడిన ఇద్దరు వ్యక్తులకు రూ.3 లక్షలు పరిహారం అంద జేత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగుతున్నదనీ సిపి శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఈ సహాయక కేంద్రం తీసు కున్న చర్యల ఫలితంగా,హిట్ అండ్ రన్ కేసులో మృతి చెందిన అనకాపల్లి జిల్లా, వడ్డాది మాడుగుల మండలం, కస్పా జగన్నాధపురం గ్రామానికి ,చెందిన రాపేటి. కోటేశ్వరరావు భార్య రాపేటి .కొండ లక్ష్మికి రూ.2 లక్షలు, గాయపడిన శాంతిపురం సీతంపేట విశాఖపట్నం సిటీకు చెందిన చిలకలపూడి సురేష్, అక్కిరెడ్డిపా లెం గాజువాక కు చెందిన ఇమంది లక్ష్మణరావు కు రూ.50 వేలు చొప్పున వారిబ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు 88 మంది బాధితులకు మొత్తం రూ.71 లక్షల పరిహారం అందజేయడం జరిగిందన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించగలరనీ సిపి బాగ్చి సూచించారు.

## ఇద్దరు బాలికలు అదృశ్యం

### వన్ టౌన్ పోలీసుల వేగవంతమైన చర్య -బాలికలను ట్రేస్ చేసి తల్లిదండ్రులకు అప్పగించిన వన్ టౌన్ సిఐ పూడి వరప్రసాద్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కంచర వేదిక చెందిన ఇద్దరు బాలికలు అదృశమయ్యారు.. దీంతో తల్లిదండ్రులు 112 కు కాల్ చేశారు. వెంటనే వన్ టౌన్ పోలీసులకు సమాచారం రావడంతో సీఐ పూడి వరప్రసాద్ ఆదేశాల మేరకు సిబ్బంది అదృశ్యమైన బాలికల కోసం తల్లిదండ్రులతో కలిపి వెతికారు.. పోలీసులు తక్షణం స్పందించి వేగవంతమైన చర్య కారణంగా బాలికలను ట్రేస్ చేయగలిగారు. దీంతో బాలికలను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.. వన్ టౌన్ పోలీసులు తక్షణ స్పందించి తమ పిల్లలను కనిపెట్టి అప్పగించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ పూడి వరప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పి-4 స్వర్ణాంధ్ర కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ నిర్వహించిన ఎమ్మెల్యే

మాధవధార, నవంబర్ 3 ప్రభాతవార్త



మాధవధారలో ఉన్న పి-4 స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళిక కార్యాలయంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పి.జి.ఆర్.ఎస్ నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి వారి సమస్యలపై వినతి అందజేశారు. వినతులను ఎమ్మెల్యే పరిశీలించి సంబదిత అధికారులకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,టౌన్ ప్లానింగ్,వాటర్ వర్క్స్,పబ్లిక్ వర్క్స్ సిబ్బంది,ఏపిడీలు,కూటమి నాయకులు సనపల కీర్తి,వరప్రసాద్, పద్మజ,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## మహా శివుని దర్శించుకున్న మాజీ మేయర్ దంపతులు



ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త

కార్తీక మాసం రెండో సోమవారం పుష్కరించుకొని స్థానిక 12 వ వార్డు పెదగదిలి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా మహావిశాఖ నగర మాజీ మేయర్ హరి వెంకట కుమారి శ్రీనివాసు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఆలయ కమిటీ సభ్యులు వారికి సాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం భక్తులకు వారి చేతులు మీదుగా ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, కార్యదర్శి బొట్ట రమణతో పాటు కమిటీ సభ్యులు పాల్గున్నారు.

## కార్పొరేటర్ సునీత చేతులు మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు శ్రీ కృష్ణాపురం మండల పరిషత్ పాఠశాలలో పాఠశాలలో సోమవారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సెమిస్టరు-2 పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహించి బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్యాలరావు, సచివాలయం సెక్రటరీలు స్కూల్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి , వార్డ్ మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, జక్కన్న, శ్రీను, రమణ మూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్లో మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ



ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త

మొంథా తుపాన్ ప్రభావం వల్ల నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిత్యావసర సరుకుల ను విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు నెహ్రూ నగర్లో గల రేషన్ డిపో నెంబర్ 221 ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఒక్కో కేజీ చొప్పున కందిపప్పు, పంచదార, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి పోతిన భరత్, ఉపాధ్యక్షులు కొత్తలి గోపాల్, రేపాక భషవదేవుళ్ళు,రాగుల తిమోతి, గదిపాము రవి తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో కోటి సంతకాలు సేకరణ

ఆరిలోవ, నవంబర్ 3, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవలో వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజిలను ప్రైవేట్ పరం చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వార్డులో గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం వైద్య, విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తుందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయంతో, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ, పేద విద్యార్థులకు చేస్తున్న మోసం చేస్తుందని వివరిస్తూ వారికి మద్దతుగా ప్రజల నుండి సంతకాలు సేకరించారు. వైసీపీ నాయకులు మొల్లి అప్పారావు, అల్లంపల్లి రాజబాబు, గూడ పాటి విక్టర్, బెవర జగదీష్, బేతా దుర్గారావు, ప్రసంగి వాసు, కాకర గోవింద్, నసీమా బేగం పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలి..



విశాఖపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వార్డు కార్పొరేటర్ మరియు వార్డు అధ్యక్షులు బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 53 వార్డు నాయకులు, కార్యకర్తలుతో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని, పార్టీ వార్డు కమిటీలు నిర్మాణం త్వరగతిన పూర్తి చేసి పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,తుళ్ళి చంద్రశేఖర్, హనుమంతు, రామారావు,పాత్రుడు,బాలాజీ,జయ,జయ,సంపత్,చిన్న,హుస్మాన్,భాష,నూరు మహ్మద్,రాజారావు,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు

పద్మనాభం,నవంబరు 3, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో మొంథా తుఫాను దాటికి దెబ్బతిన్న పలు రకాల పంటలకి నష్టపరిహారం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. తుఫాను వల్ల కురిసిన బారీ వర్షాలకు అయినాడ, దువ్వపేట, సుంకరపేట, కోరాడ, బుడ్డివలస, లింగన్నపేట, వెంకటా పురం, కొవ్వాడ, నర్సాపురం, శేరీఖండం, రెడ్డిపల్లి బి.తాళ్లవలస గ్రామాలలో మిరప, వంగ,బెండ, క్యాబేజి,తదితర కూరగాయల పంటలే కాకుండా బొప్పాయి, బంతి, తదితర తోటలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టాలు చవిచూసారు. ఈ పంటల నష్టాన్ని అంచనాలు వేయడానికి అధికారులు కాన రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు స్పందించి తుఫాను వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## బాధల్లో ఉన్న కుటుంబాలను మానవత దృక్పథంతో ఆదుకోవాలి



గాజువాక,నవంబర్ 3,ప్రభాతవార్త

పెదగంట్యాడ, దుర్గవానిపాలెం కు చెందిన యల్లబిల్లి తిరుమలయ్య జ్యోతి దంపతుల కుమారుడు ఇటీవల ప్రమాదవాసాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన యల్లబిల్లి ఆకాష్ ఇంటికి సోమవారం బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణం రెడ్డి నరసింగరావు, ఉత్తరాంధ్ర ఇంచార్జి ములకలపల్లి ప్రకాష్, టీడీపీ నాయకులు ములకలపల్లి పెంటయ్య, జనసేన నాయకులు ములకలపల్లి వంశీ తదితర నాయకులు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు,కొంత నగదు అందజేసారు. ఈ సందర్భంగా కరణం రెడ్డి నరసింగరావు మాట్లాడుతూ బాధల్లో ఉండే కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవడానికి కూటమి నాయకులు, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. మరణించిన ఆకాశ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యల్లబిల్లి వెంకట రావు, కొల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల స్వాముల ఊరేగింపు

ఆనందపురం, నవంబర్ 3, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఊరేగింపు కార్యక్రమం సోమ వారం ఉదయం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మేరకు అయ్యప్ప స్వాములకు మాల ధారణ చేసిన స్థానికంగా గల మాలదారి అయ్యప్ప స్వామిని పల్లకిలో గ్రామం పురవీధుల్లో ఊరేగించారు. 18 సార్లు మాల వేసిన స్వామి కొబ్బరి మొక్క పట్టుకొని స్వామి శరణు ఘోషతో గ్రామమంతా తిరిగారు. ఈ మేరకు అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ గ్రామంలో ఊరేగించిన కొబ్బరి మొక్కను అయ్యప్ప దేవాలయానికి పట్టుకొని వెళ్లి పంపానది ఒడ్డున నాటడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గుడిలోవ దేవాలయంలో ప్రసాద వితరణ

ఆనందపురం, నవంబర్ 3, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని గుడిలోవ నారాయణే శ్వర ఆలయానికి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు చేసారు. అక్కడ గల ఆకాశం గంగలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. దేవస్థానం చైర్మన్ కోరాడ గిరిరాజు, మెంబర్ ధనియాల సూర్యారావు తదితరులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాదలను పంపిణీ చేశారు.

## గేట్ దగ్గర ఏందీ.......గోల...?

గాజువాక,నవంబర్03,ప్రభాతవార్త :



పారిశ్రామిక ప్రాంతం హిందూస్థాన్ పెట్రోలియం సంస్థ లేబర్ గేట్ వద్ద గత కొద్దిరోజులుగా జరుగుతున్న గందరగోళంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. సంస్థ విస్తరణ లో భాగంగా గత కొన్నేళ్లు నుంచి కోట్ల రూపాయల పనులను కొన్ని ప్రైవేట్ కంపనీలు నిర్వహిస్తుండగా అందులో విధులు నిర్వహి స్తున్న కార్మికులు స్థానికేతరులు కావడంతో స్థానిక యువత ఉపాధికి గండి పడింది. దింతో కొంతమంది స్థానికులు పార్టీ పేరుతో, మరి కొంతమంది సొంత రిజిస్ట్రేషన్ ల పేరుతో కార్మిక యూనియన్లగా ఏర్పడి స్థానిక యువతకు ఉపాధి కల్పించి,ఆముసుగులో అందిన కాడికి మింగేసే వారు. ఈ వ్యవహారం కొంత కాలం బాగా నడిచిన.... ప్రస్తుతం కొత్త వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది. దింతో ఆ యూనియన్ లకు పనులు లేక రోడ్డున పడ్డారు. ప్రస్తుత అసంఘిటిత కార్మిక యూనియన్ లకు సంస్థలో ఉపాధి కల్పించాలని అడిగే హక్కు లేదని, కేవలం సంస్థ కోసం భూములు కోల్పోయిన గ్రామంలోని 16కులాలకు మాత్రమే సంస్థలో ఉపాధి కల్పించాలనే అడిగే హక్కు ఉందని కొంతమంది సొసైటీ కార్మికులు తెర పైకి తెచ్చారు. అక్కడితో ఆగకుండా గేట్ దగ్గర కాపలాదారులుగా మారడం పై స్థానికులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అసలు 16కులాలు ఎక్కడ నుంచి వచ్చాయి. వీళ్లకి సంస్థ కు సంబంధం ఏమిటని ప్రశ్నిస్తు న్నారు. అసలు ఎవరి భూములు ఎవరు తీసుకున్నారు. తీసుకుంటే సంస్థ ఒక్కరికంటే ఒక్కరికి ఎందుకు శాశ్వత ఉపాధి కల్పించలేదని ప్రశ్నిస్తున్నారు. సంస్థలోని ప్రైవేట్ పనులు నిర్వహిస్తున్న బడా కాంట్రాక్టర్స్కి అండగా నిలిచి తమ జేబులు నింపుకోవడానికె కొత్త అవతారం ఎత్తినట్లు ప్రచారం జరుగు తుంది. "మొదటి దానికి మొగుడు లేడు....కడదానికి కళ్యాణం" అన్నట్లు కార్మికులు తగ్గి ఉన్న సొసైటీ రోజు రోజుకు దిగజారి పోతుంటే,కార్మికులకు సరైన అగ్రిమెంట్ లేకుండాచాలి...చాలని జీతాలతో నెగ్గుకొస్తుంటే వాటిని చక్కదిద్దా ల్సిన ప్రతినిధులు బడా కాంట్రాక్టర్స్ మేలు కోసం లేబర్ గేట్ దగ్గర శునకాల ల కాపలా ఖాయడంపై సొసైటీ లోనే కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రక్క విధులకు డుమ్మా...మరొక పక్కా దండుకోవడంపై స్థానికులు మండి పడుతున్నారు. ఎవరి లబ్ది కోసం ఇదంతా అని ప్రశ్నిస్తున్నారు. పోనీ ఎవరికైనా ఉపాధి కల్పించారా..? అంటే అది లేదు,సొసైటీని ఉద్ధరించారా...? అంటే అది లేదు. రాబోయే ఐదు...ఆరు ఏళ్లలో అసలు సొసైటీ మనుగడే ప్రశ్నర్ధాకంగా మారి పోయే పరిస్థితి. ఇలాంటి సమయంలో సొసైటీకి కొత్త జీవాన్ని పోసి,తండ్రులు రక్తంతో ఏర్పాటు చేసిన సొసైటీని మన వారసత్వంగా మన పిల్లలకు ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటే మేలు అని స్థానికులు అభినందిస్తారని స్థానిక యువత తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరివాళ్ళ అభిప్రాయాన్ని గౌరవిస్తారో.....అదే అవతారం కొనసాగిస్తారో వేచి చూడాల్సిందే...!

Main tab page 12_Main tab page 12.qxd 11/3/2025 11:03 PM Page 1






## జిల్లాలోని వన్‌ధన్‌వికాస్ కేంద్రాలను బలోపేతం చేయాలి

- పంట ఉత్పత్తులు అమ్మకంలో దళారుల ప్రమేయం తగ్గించాలి: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,నవంబర్3, ప్రభాతవార్త**



భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలు సందర్భంగా ఐటీడీఏ కాఫీ హౌస్ నందు నిర్వహించిన సమావేశములో గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా వివిధ రకాల పంటలను, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులును మార్కెట్ ధరకు కొలుగోలు చేసి, గిరిజన మహిళల ఆర్థిక పురోగాభివృద్ధికి జీవన పరిస్థితులును మెరుగుపరచడానికి, జీవనోపాధులు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. శిక్షణల ద్వారా సాంకేతికను అందిపుచ్చుకోవడం కోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జిల్లాలో మొత్తం 106లు వన్ ధన్ వికాస్ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. జిల్లా లో ఉన్న1617 పివిటిజి గ్రామాలలో ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ ఐఈసీ ప్రోగ్రాంల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేసి పెద్ద ఎత్తున ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఆయుష్ మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆర్ వోఎఫ్ఆర్ పట్టాలు, కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్, ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ జన్ జాతీయ గౌరవ్ దివాస్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎపివో, వేంకటేశ్వర్లు, డి ఆర్ డిఏ పిడి వి. మురళి, పీఎమ్ యు రాంబాబు, ప్రతినిధులు, వివిధ మండలాల ఎమ్ పిడివోలు, వి డి వి కె సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు

**రంపచోడవరం, నవంబర్ 3, ప్రభాతవార్త**



బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ ప్రాంత గిరిజనులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు గిరిజనుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఏపీవో జనరల్ డివిఎస్ రమణ పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం రంప చోడవరం సమీపంలోని యూత్ ట్రైనింగ్ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల ఒకటో తారీకు నుండి ఈనెల 15వ తారీకు వరకు ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దేశంలోని గిరిజనులకు గిరిజన హక్కుల కోసం, భూముల కోసం హక్కులు కల్పించే విధంగా బిర్సా ముండ ఎంతగానో కృషి చేశారని అటువంటి ప్రతి గిరిజనుడు బిర్సా ముండా గుర్తుపెట్టుకుని బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. పీఎం జన్మన్, ఆది కర్మయోగి కార్యక్రమాల ద్వారా మారుమూల గ్రామాలలో గిరిజనులకు అభివృద్ధి ఫలాలు విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. గృహాలు లేని సర్వే చేసి నిరుపేద గిరిజనులకు గృహాలు మంజూరుకు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, రవికుమార్, ఎంపీడీవోలు ఎర్రం శెట్టి రాజు, సాల్మన్ రాజు, కుమార్, యాదగిరి ఈశ్వరరావు, డీఈ చైతన్య, వెలుగు ఏపీ డి దేగలయ్య, సిడిపివోలు, వెలుగు ఏపీయం లు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే చెకుముకి సంబరాలను విజయవంతం చేయండి

**రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త**




జనవిజ్ఞానవేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మంగళవారం నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు2025 లను విజయవంతం చేయాలని అల్లూరి జిల్లా జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తీగల బొజ్జయ్య, ప్రధాన కార్యదర్శి, పి. కన్నారావు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలోని 7మండలాల్లోని 61 పాఠశాలలోని విద్యార్థులు హాజరు అవుతారన్నారు, చింతూరు డివిజన్ లోని నాలుగు మండలాల్లో 26 పాఠశాలలోని విద్యార్థులు మండలస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తమవంతు సహకారం అందించాలన్నారు.

## ఇంటిస్థల వివాదంలో భార్యాభర్తలపై దాడి

- సంఘటనా స్థలంలో భర్త...ఆస్పత్రిలో చికిత్స పొందుతూ భార్య మృతి

**పాడేరు,నవంబర్3, ప్రభాతవార్త**



ఇంటి స్థలం వివాదంలో భార్యాభర్తలపై కర్రలతో దాడికి పాల్పడటంతో భర్త సంఘటనా స్థలంలో మృతి చెందగా తీవ్ర గాయాలు పాలైన భార్య పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్ఐ షణ్ముఖరావు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జి.మాడుగుల మండలం గడుతురు పంచాయితీ బొబ్బంపాడు గ్రామంలో ఇంటి స్థలంపై పాంగి రాం ప్రసాద్, గెమ్మెలి సత్తిబాబు గొడవలు ఉన్నాయి. ఆదివారం ఇంటి స్థలంపై పాంగీ రాం ప్రసాద్, గేమ్మెలి సత్తిబాబు ల మధ్య ఘర్షణ మొదలైంది. దీంతో పాంగీ రాం ప్రసాద్ గేమ్మెలి సత్తిబాబుపై కర్రతో దాడి చేయడంతో తీవ్రంగా గాయాలు తగలడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. తన భర్త సత్తిబాబు పై కర్రతో దాడికి పాల్పడుతున్న సమయంలో భార్య గేమ్మెలి నీలమ్మ అడ్డురావడంతో రాం ప్రసాద్ మృతిని భార్య నీలమ్మపై కూడా కర్రతో రాం ప్రసాద్ దాడికి పాల్పడటంతో నీలమ్మకు తీవ్ర గాయాలు కావడంతో అత్యవస చికిత్స నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నీలమ్మ సోమవారం మృతి చెందింది. దీంతో మృతుడు కుమారుడు సుమంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జి.మాడుగుల సి ఐ శ్రీవాస్ జెసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శన్ముఖరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్యాభర్తలు హత్యకు పాల్పడిన నిందితుడు పాంగీ రాం ప్రసాద్ పరారీలో ఉన్నట్టు ఎస్ఐ సన్ముఖరావు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రి మార్చురీకి భార్యాభర్తల మృతదేహాలను తరలించారు. ఘర్షణ జరిగిన సంఘటనా ప్రదేశానికి సి ఐ శ్రీవాస్, ఎస్ ఐ షణ్ముఖ రావు వెళ్లి పరిశీలించారు.



## రెండు నెలలు కరాటి శిక్షణ తరగతులు ప్రారంభం

**పాడేరు,నవంబర్3, ప్రభాతవార్త**




సమగ్ర శిక్షణ రాణీ లక్ష్మీబాయి రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ ఆధ్వర్యంలో రెండు నెలల అల్లూరి జిల్లా ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు కరాటే శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని, అల్లూరి జిల్లా రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ జిల్లా కోఆర్డినేటర్ సాగెని రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తలారిసింగి గురుకుల బాలికల పాఠశాలలో రెండు నెలల కరాటి శిక్షణ తరగతులకార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు పాడేరు ఎస్సై, ఎంఈఓలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లావ్యాప్తంగా విద్యార్థినిల పాఠశాలలకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ శిక్షణ తరగతులకు పాల్గొని వారి ఆరోగ్యాలను వారు ఆత్మ రక్షణ కొరకు ఈ యొక్క శిక్షణ తరగతులు ఉపయోగపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల కేంద్రాల్లో శిక్షణ తరగతులు నిర్వహించే కరాటే కోచులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను శంఖు స్థాపన

**పాడేరు, నవంబర్ 3, ప్రభాతవార్త**



పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ బిరిమిశాల గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ రేగం భానుమతి, సర్పంచ్ ఎం.మీనా కొబ్బరికాయ కొట్టి పనులను సోమవారం ప్రారంభించారు. సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు మంజూరైందని ఎంపీటీసీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సీసీ, డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీటీసీ నిధులతో పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. పంచాయతీలోని గ్రామాల్లో సదుపాయాల కల్పనకు తాము కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇన్చార్జి బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి రమణబాబు, టిడిపి పంచాయతీ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, టిడిపి నేత ఈశ్వరరావు, పిసా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, వైస్ సర్పంచ్ నాయుడు, వార్డు సభ్యులు డోకులు మత్యబాబు, మోదన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రాంతాల్లో డ్రోన్లు ఎగర వేస్తే కఠినచర్యలు:సిఐ

**అరకు రూరల్, ప్రభాతవార్త**



ఆదివాసి ప్రాంతాల్లో భయాందోళనకు చేసే విధంగా గాని, రెచ్చగొట్టే విధంగా గానీ ఎవరైనా డ్రోన్లు ఎగరవేస్తే వారి పై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి హెచ్చరించారు. సోమవారం విలేకరులతో సి ఐ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టు కు సంబంధించిన డ్రోన్ సర్వేలు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటనతో నిలిపివేయబడ్డాయని, కానీ కొన్నిచోట్ల డ్రోన్లు ఇంకా ఎగురుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. ఎవరైనా ఆకతాయిలు గాని ఇంకెవరైనా గానీ డ్రోన్లు ఎగరవేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రోన్ ల సర్వే నిలిపివేయబడిందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటన చేసి, జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మంత్రి ఆదేశాలతో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ లు ఆదివాసి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పీసా కమిటీ నాయకులను సమావేశ పరిచి సర్వే నిలిపివేయబడింది, గ్రామసభ, పిసా అనుమతులు లేనిదే హైడ్రో పవర్ ప్రాజెక్టు ముందుకు వెళ్ళదని తెలియజేసారన్నారు. అంతేకాకుండా అనంతగిరి, అరకులోయ లో కొన్ని ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ తెలియజేశారు.

## పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**రంపచోడవరం, నవంబర్ 3. ప్రభాతవార్త**



ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ పాఠశాలలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు కొరకు ప్రాజెక్టు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలలో, ప్రభుత్వ గురుకులాల పాఠశాలలలో, గిరిజన ఆశ్రమ పాఠశాలలలో దోమలు ప్రబలకుండ ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా దోమల అభివృద్ధి చెందకుండా పాగింగ్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందజేయుచున్న భోజనాలు ఫుడ్ క్వాలిటీ ఏ విధంగా ఉన్నది పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు టెస్టులు చేసి నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పాఠశాలల పరిరక్షించాలని ఆయన అన్నారు. ఒక్కొక్క మండలం లో ఎన్ని స్కూళ్ళు దత్తత తీసుకున్నది ఎంపీడీవోలను ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు ఎర్రం శెట్టి రాజు, సాల్మన్ రాజు, కుమార్, యాదగిరి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## హెల్మెట్ ఉంటేనే జిల్లాలోకి అనుమతి

- జాతీయ రాష్ట్ర రహదారులపై సంతలు నివారించండి - కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, నవంబర్ 3, ప్రభాతవార్త**



ప్రమాదాలు నివారణకు పటిష్ట చర్యల్లో భాగంగా జిల్లాలోకి టూ వీలర్స్ వినియోగ దారులు హెల్మెట్ ధరిస్తేనే జిల్లాలోకి అనుమతి ఉందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నందు రహదారుల భద్రతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ఉన్న ప్రతి చెక్క పోస్ట్ వద్ద హెల్మెట్ లేనిదే మరియు మద్యం సేవించి వాహనం నడుపుతున్న అనుమతించరాదని పోలీసులను ఆదేశించారు. రద్దీ ఉన్న స్థలాల్లో జీప్స్, ఆటో రిక్షాలు పార్కింగ్ చేయరాదని వారికి కేటాయించిన స్థలాల్లో పార్కింగ్ చెయ్యలాగా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పేర్కొన్నారు. జిల్లాలో స్థానికంగా ప్రయాణికులకు సరిపడే బస్సులు ఉన్నాయా అని ఆరా తీశారు. జిల్లాలో ఏ ఏ స్థానిక ప్రదేశాలలో ఆర్టీసీ బస్సు కొరత ఉందో దానిపై పూర్తిగా పరిశీలించి నివేదిక తయారు చేయమని ఆర్టీసీ మరియు ట్రాన్స్పోర్ట్ అధికారులకు ఆదేశించారు. భారీ వాహనాలు 25 టన్స్ కంటే మించారాదని, పగలు సమయంలోను, వారాంతాలలో భారీ వాహనాలు కు అనుమతి లేదని తెలియజేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని ప్రైవేటు వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయని ఆరా తీశారు. ప్రజా వాహనంలో ప్రయాణం భద్రతతో ఉండాలని సూచించారు. ప్రతి వాహనం జిల్లాలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలని తెలిపారు. ప్రతి మధ్య దుకాణం వద్ద పోలీసు నిఘా పెట్టి, మద్యం సేవించిన ఉన్న వారిపై జరిమానా జారీ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ, డి.ఎస్.పి మొహమ్మద్ షహబాజ్, జిల్లా రహదారులు, భవనాల అధికారి బాల సుందరం బాబు, జిల్లా రవాణా శాఖ అధికారి కె.వి.ప్రకాశ్రావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## రంప శివాలయం వద్ద పోలీస్ ప్రతిష్ట భద్రత

**రంపచోడవరం, నవంబర్ 3, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో 14వ శతాబ్దం నాటి రంప శివాలయం వద్ద కార్తీ మాసం రెండవ సోమవారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు రంపచోడవరం సిఐ ఎన్ సన్యాసినాయుడు తెలిపారు. రంప జలపాతం వద్ద అలాగే రంప శివాలయం వద్ద ఎస్సై వెంకట్రావు పోలీస్ సిబ్బందితో పక్కాగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కార్తీక మాసం సందర్భంగా మైదాన ప్రాంతాల నుండి వచ్చే టూరిస్టులు కాలువలు నదులు వద్ద స్నానాలుకు దిగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా పెద్దిరాజు ఎంపిక

**రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులు ఎంపిక ఎట్టకేలకు ప్రకటన వెలువడింది. మూడు నెలలు పాటు ఉత్కంఠంగా ఎదురు చూసిన ప్రకటన ఎమ్మెల్యే వెల్లడించారు. మండల టిడిపి అధ్యక్షులుగా గొల్లపూడి పెద్దిరాజును ఎంపిక చేయడం జరిగింది. సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షులుగా పెద్దిరాజును ఎమ్మెల్యే ప్రకటించారు. తదుపరి పెద్దిరాజుకు ఎమ్మెల్యే శాలువాను కప్పి సత్కరించారు. ఈసందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త తెలుగు యువత అధ్యక్షులు యం. విజయభాస్కర్, సీనియర్ నాయకులు దంతులూరి శివరామచంద్రరాజు, నన్ను ఎన్నుకొన్న పార్టీలో ప్రతీ ఒక్కరికి పెద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరినీ కలుపుకొంటూ పార్టీ అన్ని స్థానాల్లో గెలుపొందటానికి కృషి చేస్తానన్నారు. మండల టిడిపి అధ్యక్షులు ఎన్నికల్లో వివాదాలకు తావులేకుండా చూసిన నియోజకవర్గ ఇన్ చార్జి శ్రీనివాస్ యాదవ్‌కు పెద్దిరాజు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, చెక్కా పండు, విద్యాకమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, జెట్టి మధుశేఖర్ పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీకమాసం రెండవ సోమవారం పూజలు

**అరకులోయ, నవంబర్ 3, ప్రభాతవార్త**



అరకులోయ లోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)లో కార్తీకమాసం రెండవ సోమవారం పూజలు ఆలయ ప్రధాన అర్చకులు వెంకన్న ఆధ్వర్యంలో అర్చకులు మూర్తి మంత్రార్చనల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. శివుడు కి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసం కావడంతో, పరమేశ్వరుని అనుగ్రహం కోసం భక్తులు అధిక సంఖ్యలో శివాలయం కు చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయాన్నే చన్నీటి స్నానం ఆచరించి, శివాలయం కి వెళ్లి శివునికి పూజలు జరిపి, నేతి దీపాలు ఉసిరి దీపాలు వెలిగించారు. అలాగే కార్తీకమాసం ను పురస్కరించుకుని భక్తులు ఆలయ ప్రధాన అర్చకులకు దీపదానం, సాలగ్రామదానాన్ని అందించారు. శివాలయం శివ నామస్మరంతో మారుమ్రోగింది. అలాగే అరకులోయ మండలంలోని శివాలయాలు భక్తులతో కిట కిట లాడాయి.

## దొన్నుదొర కృషితో ఆదివాసి మ్యూజియం ఆటోస్టాండ్ ఏర్పాటు

**అరకులోయ, నవంబర్ 3, ప్రభాతవార్త**



అరకులోయ గిరిజన మ్యూజియం సమీపంలో సోమవారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర గిరిజన ఆటో కార్మికుల సౌకర్యార్థం ఆదివాసి మ్యూజియం ఆటో స్టాండ్‌ను ప్రారంభించారు. గిరి యువత ఉపాధి నిమిత్తం నడుపుకుంటున్న ఆటోల స్టాండ్ లేకపోవడం తో ఆటో కార్మికులు స్టాండ్ నిమిత్తం చైర్మన్ దొన్నుదొర ను ఆశ్రయించారు. దీంతో స్పందించిన చైర్మన్ ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని , గిరిజన మ్యూజియం సమీపంలో ఆదివాసి మ్యూజియం ఆటో స్టాండ్ ను ప్రారంభించారు. దీని వలన మండలంలోని చినలబుడు, అరకు సంతబయలు, బట్టి వలస, సుంకరమెట్ట తదితర గ్రామాలకు చెందిన ఆటో కార్మికులు ఈ స్టాండ్ ఏర్పాటు ద్వారా ఉపాధి పొందనున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ ఆదివాసి మ్యూజియం ఆటో స్టాండ్ ద్వారా ఆటో కార్మికులు స్థానికులకు, అరకులోయ కు వచ్చే పర్యాటకులకు మెరుగైన సేవలు అందించి ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు ఇంచార్జీ శెట్టి చిరంజీవి, జన సేన సీనియర్ నాయకులు సమర్ది రఘునాథ్, ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్ మండల ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, యూనిట్ ఇంచార్జి నూకరత్నం, మండల మహిళా అధ్యక్షులు, సీనియర్ నాయకులు భీమన్న, యువ నాయకులు కిల్లో శ్యామ్, వంతల వెంకట రావు, అరకు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు సియ్యారి అజయ్ దొర, సీతారాం, సిద్దు, గొల్లోరి రాజు, మడగడ పంచాయితీ యువనాయకుడు రామచందర్ పంచాయితీ యువకులు కాశీ, అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలు దొర, మడగడ ఆటో యూనియన్ పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగి నశివాలయాలు

- శ్రీ ఉమా నేలకంటేశ్వ రస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు: పోలీస్ బందోబస్తు:

**పాడేరు, నవంబర్ 3, ప్రభాతవార్త**





కార్తీక మాసం రెండవ సోమవారంతో శివాలయాలు తెల్లవారు జాము నుంచే భక్తులతో కిక్కిరిసి పోయింది. పాడేరు పట్టణంలో ఉన్న కైలాస గిరిక్షేత్రంలో శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం లోపల బయట బారులు తీరారు. శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారిని దర్శించు కోవడానికి వచ్చిన భక్తులు ప్రత్యేక అభిషేకాలను భక్తుల పేరిట అర్చనలు, పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు రామం అందజేశారు. భక్తుల ప్రత్యేక పూజలతో ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది. దర్శనానికి వచ్చిన భక్తులకు అలయ ధర్మకర్త మండలి సభ్యులు సి హెచ్ రమాదేవి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ఆధ్యాత్మిక బృంద సభ్యులు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా కాశీబుగ్గ ఆలయంలో భక్తులు తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన దృష్ట్యా కూటమి ప్రభుత్వం శివాలయాల్లో ముందస్తు జాగ్రత్తలో భాగంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసింది. దీంతో పాడేరు శివాలయాల్లో పోలీస్ బందోబస్తును సి ఐ దేనబంధు, ఎస్ఐ సురేష్ బందో బస్తును పర్యవేక్షించారు.

## గ్రామ,వార్డ్ వాలంటీర్‌కి ఇచ్చిన హామీ నెరవేర్చండి

- రణభేరి రిలే నిరాహార దీక్షలు చేపట్టిన గ్రామ,వార్డ్ వాలంటీర్లు

**పాడేరు,నవంబర్3, ప్రభాతవార్త**



గ్రామ వార్డు వాలంటీర్లు కి ఎన్నికలు ముందు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం పాడేరు జిల్లా కేంద్రంలో వాలంటీర్లు నిర్వహిస్తున్న రణభేరి రిలే నిరాహార దీక్షలు ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. గత ప్రభుత్వం హయములు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఇంటింటికి తిరుగుతూ 36 శాఖల 503 రకాలు పనులు చేస్తూ ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా వాలంటీర్లు పనిచేశారని అయన అన్నారు గత ప్రభుత్వం వాలంటీర్ను 5000 రూపాయలు గౌరవ వేతనం ఇస్తే ఇది సరిపోదు కూటమి అధికారం కు వస్తే పదివేల రూపాయలు వేతనం చెల్లిస్తూ వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని ఎన్నికల హామీలు ప్రకటించారని నేటికీ 18 నెలలు గడుస్తున్న విధుల్లోకి తీసుకో పోగా బకాయి వేతనాలు చెల్లించలేదని ఫలితంగా వాలంటీర్లు రోడ్డున పడ్డారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట మార్చి గత ప్రభుత్వం వైసిపి ఆధ్వర్యంలో వాలంటరీ వ్యవస్థ చట్ట విరుద్ధమని చెప్పి తప్పించుకుంటున్నారని అయన అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ రణభేరి పేరుతో ఏడో తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తూ ఏడో తేదీన జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ప్రదర్శన చేస్తూ కలెక్టరేట్ వద్ద రణభేరి కార్యక్రమం ఉంటుందని వాలంటీర్లు అందరూ జయప్రదం చేయాలని ప్రజాసంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే రాజధాని కేంద్రంలో ఆందోళనకు సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి చిట్టిబాబు పాల్గొన్నారు.




## రేబాకలో నూతన శివాలయానికి శంకుస్థాపన

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గ్రామంలో సోమవారం నూతన శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షులు గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు, పంచారామాలు, పంచభూత లింగాలు, అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలతో శివాలయాన్ని నిర్మించనున్నారు. అనకాపల్లికి చెందిన ప్రముఖ వేద పండితులు బంకుపల్లి సత్యనారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ రాయవరం మండలానికి చెందిన పండితులు ఇరుకు సోంబాబు, అరుణ దంపతులు పూజలు చేశారు. ఈ శివాలయం నిర్మాణం పూర్తయితే మెరక గ్రామాల భక్తులకు అందుబాటులో వుంటుందని శ్రీహరి రాజు చెప్పారు. అమ్మవారి ఆలయం వున్నందున, శివుని ఆలయాన్ని కూడా నిర్మిస్తే రేబాక గ్రామానికి మరింత గుర్తింపు లభిస్తుందని చెప్పారు.. కార్యక్రమంలో సాదిరెడ్డి వర ప్రసాద్, త్రిపురాల రాము, విజయ్, తాతాజీ, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హోంమంత్రి అనితకు స్వాగతం పలికిన అధికారులు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయానికి సోమవారం వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు పాయకరావుపేట నియోజకవర్గం లో ఉన్న మండల స్థాయి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు .స్వాగతం పలికిన వారిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సచితాదేవి ,మండల ప్రత్యేక అధికారి విజయ, ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ కే .చలపతిరావు, ఉప తాసిల్దార్ జీవి నారాయణరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ఎంఈఓ నరేష్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పీవీపీ రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, నర్సి ంగరావు, నరసింహరాజు, సత్యనారాయణ, జయ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## హాకీ క్రీడాకారులు ర్యాలీ.!

నక్కపల్లి, ప్రభాతవార్త



భారత మహిళా క్రికెట్ క్రీడాకారులు ప్రపంచ కప్ తొలిసారి సాధించిన సందర్భంగా భారత మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు తెలుపుతూ బియస్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పట్నంలోని ర్యాలీ నిర్వహించారు. హాకీ క్రీడాకారులు ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. మొదటి సారి భారీ విజయాన్ని సాధించి ప్రపంచ కప్ గెలవడం తో భారత మహిళా క్రికెట్ జట్టుకు బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, రామచంద్ర రావు, రాంబాబు, రంజిత్, నానాజీ, అభినందనలు తెలిపారు.

## తుఫాను బాధితులకు రేషన్ పంపిణీ.!

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలో ఉన్న చేనేత కాలనీలో తుఫాను బాధిత చేనేత కుటుంబాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు ఆర్. నరసింహమూర్తి, పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ల చేతుల మీదుగా రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు 50కేజీలు బియ్యము,ఒక కేజీ బంగాళదుంప, ఒక కేజీ ఉల్లి పాయలు, ఒక కేజీ పప్పు, ఒక కేజీ పంచదార సోమవారం అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ వీసం రాజు టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, జనసేన నాయకులు బద్రి డీలర్లు, కొత్త శ్రీనివాసరావు, సందీప్ దేవరపు నూకరాజు, టిడిపి నాయకులు పచ్చిపులుసు నాగేశ్వరరావు, నడిగట్ల నరేష్ నానేపల్లి రాఘవులు,స్కూల్ చైర్మన్ శ్రీను పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో బిజెపిని బలోపేతం చేయాలి..

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో బిజెపిని బలోపేతం చేసే విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని నక్కపల్లి మండల పరిశీలకులు షేక్ ఇబ్రహీం భాషా, ఆంధ్రప్రదేశ్ దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ నూర్ భాషా లు పిలుపునిచ్చారు. సోమవారం మండల మైనార్టీ కమిటీ సమావేశం మండల బిజెపి అధ్యక్షులు పోలినాటి నానాజీ అధ్యక్షతన పార్టీ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో బిజెపి సంస్థాతగా పార్టీ గ్రామస్థాయి అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 14 పథకాలు విషయమై గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. గ్రామస్థాయిలో బిజెపి బలోపేతం గూర్చి శక్తి కేంద్రాలు బూత్ కమిటీలు ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు ఉన్న గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల కమిటీ పటిష్టంగా వేసి మోడీ పథకాలు పట్ల ప్రజలకు అవగాహన అవగాహన కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు గెట్టం నానాజీ ,ఈగల వెంకటేష్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ మండల మోర్చా షేక్ ఖాదర్ వలీ, షేక్ రంజాన్ బి . షేక్ దరియా, షేక్ మదీనాలు పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి.. హోం మంత్రి అనితకు వినతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట పంచాయితీ కార్యదర్శితో పాటు సచివాలయ సిబ్బందిపై జరిగిన దాడి విషయంలో భయంతో గురైన ఉద్యోగులకు రక్షణ కల్పించాలని దాడికి పాల్పడిన వాడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శి సంఘం, సచివాలయ ఉద్యోగుల సంఘం సంయుక్తంగా వినతి పత్రం అందజేశారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకపోతే మండలంలో ఉన్న ఉద్యోగులు పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హోంమంత్రికి తెలిపారు. కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో పలువురు కార్యదర్శులు ఉన్నారు.

## గోడిచర్ల పాఠశాలలో స్కిల్స్ డే .!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యు కేషన్లో భాగంగా సోమవారం స్కిల్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ అభ్యశిస్తున్న విద్యార్థులు వర్కింగ్ మోడల్ ప్రాజెక్ట్స్ తయారుచేసారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్య కుమార్ మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సెస్ ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. వృత్తి విద్య ఉపాధ్యాయులు యం. సాయి చందు, బి. లలిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి: కలెక్టర్ విజయక్రిష్ణన్

*- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్*

అనకాపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అర్జీలను పరిష్కరించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ఇంచార్జి డి ఆర్వో ఎస్. వి ఎస్ సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. లో 292 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, గడ్వామా పథక సంచాలకులు పూర్ణిమ దేవి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామరావు,జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా సర్వే మరియు భూ రికార్డు ల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



మునగపాక లో శ్రీ సాంభమూర్తి స్వామి శూలాల మహోత్సవం ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పరిశీలించారు. పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, మునగపాక ఎస్సై ప్రసాదరావు ఆధ్వర్యంలో చేసిన చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ సాంబమూర్తి స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భద్రతా చర్యలను విస్తృతంగా చేపట్టారు. "శూలాల మహోత్సవ ప్రదర్శన సందర్భంగా వలు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తారు కాబట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని" ఎస్పీ తెలిపారు.

## ధారమఠంలో పోలీస్ హెచ్చరిక...

గొలుగొండ, నవంబర్ 3, ప్రభాతవార్త

> **పోలీస్ వారి హెచ్చరిక**
> శ్రీ ధారమల్లేశ్వర స్వామి వారి దేవస్థానం దారపాలెం, ఆలయ పరిసర ప్రాంతంలో మద్యపానం మరియు మాంసాహారం అసాంఘిక కార్యక్రమములు నిషేదించడమైనది అట్టి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును.
> సాయంత్రం 5:00 గం॥లు దాటిన తరువాత ఆలయ పరిసర ప్రాంతనందు ఎవ్వరు ఉండరాదు.
> గొలుగొండ పోలీస్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దారమఠం శ్రీ ఉమా దార మల్లేశ్వర స్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలపై పోలీస్ పలు సూచనలతో హెచ్చరికలు జారీ చేశారు. సందర్భంగా ఎస్ ఐ రామారావు మాట్లాడుతూ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మికంగా భక్తి భావం కలిగిందని, కొంతమంది ప్రాంతాన్ని టూరిస్ట్ పేరుతో వచ్చి పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ మద్యం, మాంసం తో పాటు ఇతర నిషేధిత కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఎంతోమంది శివాలయానికి విచ్చేసి భక్తి భావంతో పరమేశ్వరుడికి పూజలు అందిస్తున్నారని కొంతమంది విలాసాలకు వినోదాలకు నిలయాలుగా మారుస్తున్నారని అన్నారు. ఎన్ని హెచ్చరికలు చేసిన వ్యక్తులు కొంతమంది శక్తులు మధ్య మార్పు లేదని విలాస ప్రాంతంగానే పరిగణించి నిషేదించ కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. కఠినమైన హెచ్చరికలతో చేస్తున్న సూచనగా భావించి పుణ్యక్షేత్రాన్ని అపవిత్రక్కతకు గురి చేయవద్దని హెచ్చరించారు. మందుబాబులు మద్యం ప్రియులు మాంసాహారంతో జలపాతాల వద్ద విలాసాలకు పాల్పడుతున్నారని,, గాజు సీసాలను అక్కడే జలపాతాల్లో పగలగొట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని భక్తులకు ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నాయని అన్నారు. పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలి తప్ప ఇలా అపవిత్రమైన చేష్టలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దార మల్లేశ్వర స్వామి ఆలయం ఈ ప్రాంత ప్రజలకు బహు ప్రీతిపాత్రమైనదని ఇతర ప్రాంతాలు వారు గమనించాలని సూచనలు చేశారు. మండల వాసులు కూడా అటువంటి సంఘటనలకు ప్రోత్సహించకుండా వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని కోరారు.

## కమిటీగా రండి.. సీఎం దగ్గర తీసుకెళ్తా..

- మత్స్యకారులతో హోం మంత్రి "అనిత"!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట కేంద్రంగా బల్క్ పార్క్ వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళన భాగంగా 52వ రోజు మత్స్యకారులు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ను కలసి బల్క్ డ్రగ్స్ నిలుపుదల చేయాలని వినతి పత్రం సోమవారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులతో మంత్రి అనిత నక్కపల్లిలో సమావేశం అయ్యారు. బల్క్ పార్క్ విషయమై మత్స్యకారులకు మంత్రి మధ్య కొంతసేపు చర్చలు జరిగాయి. అనంతరం మంత్రి అనిత మాట్లాడారు. మీపై కోపం లేదు.. మీ సమస్య పరిష్కారానికి సిద్ధంగా ఉన్నాను. చర్చల ద్వారా ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి.. ఇప్పటికైనా మీరంతా సిద్ధంగా ఉంటే ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి మాట్లాడిస్తా.. తగు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. మీ మీద అభిమానంతోనే నన్ను అడ్డుకున్న, హైవే ఎక్కిన ఏమి ఏమాత్రం కూడా మీ పరిస్థితిని అర్థం చేసుకున్నాననే తప్ప నేనేం చేశానని వారితో మాట్లాడారు. వేట లేకుండా ఎలా ఎన్నాళ్ళు ధర్నా చేస్తారు చాలా బాధగా ఉందని ఆమె అన్నారు. మీ ప్రాంతంలో సగభాగం వరకు స్టీల్ ప్లాంట్ వస్తుంది. పోర్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. దీనిద్వారా ఎంతో అభివృద్ధి జరుగుతుందని దీని ద్వారా యువతకు ఉద్యోగాలు వస్తాయని, ఇటువంటి తరుణంలో రాజకీయాలు వద్దు అంతా మాట్లాడుకుని అభివృద్ధికి సిద్ధమవుదామని ఆ విషయంలో అందరూ కలిసికట్టుగా వస్తే మంచిదని మత్స్యకారులకు సూచించారు. ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్తానని మత్స్యకారులకు మంత్రి అనిత భరోసా ఇచ్చారు. తాము సీఎంను కలవడానికి సిద్ధమేనని కమిటీ ఏర్పాటు చేసుకుంటామని అంతవరకు పనులు ఆపాలని మత్స్యకారులు కోరారు. మీరు త్వరగా కమిటీ ఏర్పాటు చేసుకోవాలని మత్స్యకార నాయకులకు మంత్రి సూచించారు. రాజయ్యపేట రెవెన్యూ పరిధి వరకు పనులు జరగకుండా చూసుకుంటానని తెలిపారు. మంత్రి అనితని కలిసిన వారిలో గోసల స్వామి, పిక్కి స్వామి ,బాబ్జి, మహేష్ లతోపాటు పలువురు ఉన్నారు.

## ఓపెన్ హౌస్‌ను ప్రారంభించిన: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



పోలీసు అమరవీరులు విధి నిర్వహణలో చూపిన త్యాగాలకు నివాళులర్పిస్తూ, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమంను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసులు సమాజ రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను ధారపోసిన మహానుభావులు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులకు పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగించే అత్యాధునిక ఆయుధాలు, పరికరాల గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం," అని పేర్కొన్నారు. పోలీసు శాఖపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యాలు, శిక్షణ, క్రమశిక్షణల ప్రాధాన్యతపై అవగాహన ఏర్పడుతుందన్నారు. "పోలిసు శాఖ ప్రజల సేవకే అని యువత గుర్తించాలి. భవిష్యత్తులో పోలీసులు కావాలనుకునే ప్రతిభావంతులు ముందుకు రావాలి," అని జిల్లా ఎస్పీ వివరించారు. ఆయుధాలు పరికరాలు ఏకె47, పిస్టల్ గ్లోక్17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, మల్టీ గ్యాస్ గన్ లాంచర్, గ్రెనేడ్, భద్రతా పరికరాలు రైట్ గేర్ సెట్స్, బాంబ్ డిఫ్యూజల్ పరికరాలు, నైట్ విజన్, సెర్చ్ మెటల్ డిటెక్టర్లు, కమ్యూనికేషన్ పరికరాలైనా శాటిలైట్ ఫోన్, స్కానర్, వి.హెచ్.ఎఫ్ సెట్స్, రోబో సూట్ తదతర అంశాలను విద్యార్థులు ఆశక్తిగా గమనించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, గఫూర్, రామకృష్ణరావు, మన్మధరావు, అనకాపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ విజయ, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండువాహనాలు ఢీకొని ఇద్దరు మృతి: 16 మందికి గాయాలు

ఎలమంచిలి, నవంబర్ 3, ప్రభాతవార్త



జాతీయ రహదారి కొక్కిరాపల్లి సమీపంలోని ప్రేమ సమాజం వద్ద సోమవారం ఉదయం టాటా మ్యాజిక్ వాహనం ఆటోని ఢీ కొట్టిన ప్రమాదంలో 16 మందికి గాయాలు ఇద్దరు మరణించినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి వైపు నుండి తుని వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటో కొక్కిరాపల్లి సమీపంలోని ప్రేమ సమాజం వద్ద ఆగి ఉన్న సమయంలో వెనుక నుండి అదే రోడ్డు మార్గాన తనువైపు వెళుతున్న టాటా మ్యాజిక్ వాహనం డీకొండంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది టాటా మ్యాజిక్ వాహనంలో ప్రయాణిస్తున్న పదిమందికి తీవ్ర గాయాలయ్యాయని, వీరిని ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఆటోలో ప్రయాణిస్తున్న గొంది పెంటయ్య (56) కసింకోట మండలం తిడ గ్రామానికి చెందిన వ్యక్తి, నర్సీపట్నం కి చెందిన బాదంపూడి లక్ష్మీ (65) అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించే మార్గంలో మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన వారికి అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన పెంటయ్య తమ్ముడు మాణిక్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

## 80వ రోజుకు చేరిన బాబా నగర సంకీర్తన.!

నక్కపల్లి, ప్రభాతవార్త



సత్య సాయి బాబా 100 వపుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతిరోజు ఉదయకాల సమయంలో నిర్వహిస్తున్న నగర సంకీర్తన కార్యక్రమం సోమవారం నాటికి 80వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్నంలో నగర సంకీర్తన నిర్వహిస్తూ కొత్త భగవాన్ ఇంటివద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వందవ పుట్టినరోజును పట్నంలో ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచి భజన మండలి పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తుంది.

## కృష్ణ ఆలయ పున :నిర్మాణానికి శంకుస్థాపన

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చిన దొడ్డి గల్లు యాదవ వీధిలో శ్రీకృష్ణ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారము శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.

# తమలపాకుల తోటలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలి



*- మాజీ మంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్*

*- తుఫానుకు పాడైన 300 ఎకరాలలోని తోటలు పరిశీలన*

పాయకరావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

ఇటీవల ఏర్పడిన మొంథా తుఫాన్ కు మండలంలోని ఏడు గ్రామాలలో నేలమట్టమై నతమల పాకులతో పాటు నీట మునిగిన తోటలకు కూడా నష్టపరిహారం ఇచ్చి బాది తరైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండలంలోని సత్యవరంలో ఇటీవల తుఫానుకు నేలమట్టమై నతమలపాకుల తోటలను సోమవారం ఆయన జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట ఇంచార్జ్ కంబాల జోగులు,



వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శులు చిక్కాల రామారావు,వీసం రామకృష్ణ సహా వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైసీపీ అధ్యక్షులు.గుడివాడ అమర్నాథ్ మొంథా తుఫాన్‌కు నష్టపోయిన తమలపాకుల రైతులతో మాట్లాడిన మీదట క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కు పాడైన 300 ఎకరాల తమలపాకుల తోటలకు బాధిత రైతులందరూ నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సుమారు 300 ఎకరాలలో.పంట నష్టం వాటిల్లితే అధికారులు కేవలం 100 ఎకరాలు మాత్రమే పంట నష్టం జరిగినట్టు ధ్రువీకరించడం సమంజసం కాదన్నారు. నేలమట్టమైన తోటలతో పాటు పూర్తిగా నీట మునిగి ఎందుకు పనిచేయకుండా పోయిన మిగతా 200 ఎకరాలలోని తమలపాకుల తోటలను కూడా గుర్తించి తక్షణం బాధి తరైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తుఫానుకు నీట మునిగిన తమలపాకులు తోటలు ఎందుకు పనికి రావని బాధిత రైతులు వాపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుడివాడ గుర్తు చేశారు.మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు వెళ్తారని తెలియ జేశారు. రైతుల అండగా వైఎస్ఆర్సీపీ ఉంటుం దని, బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు వైసిపి పోరాడుతుందని మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, నక్కపల్లి వైస్ ఎంపిపి వెలగా ఈశ్వరరావు, సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, రాష్ట్ర మత్స్యకార సంస్థ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాస్ రావు, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల వైస్సార్సీపీ అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు,శీరం నరసింహ మూర్తి,పాయకరావుపేట ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస్,దేవవరపు వెంకటేశ్వరావు, వైసీపీ మండల ఉపాధ్యక్షులు యజ్జల సత్యనారాయణ, రామాల శ్రీను,మండల వ్యాప్తంగా ఆ పార్టీ ఎంపీటీసీలు సర్పంచ్ లు,వైసిపి అనుబంధ విభాగాల సభ్యులు,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/3/2025 11:03 PM Page 1



## విదేశీ పర్యటన ముగించుకొని విశాఖకు చేరుకున్న "బోడపాటి"

నక్కపల్లి, ప్రభాతవార్త





జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్ సోమవారం రాత్రి విదేశీ పర్యటన ముగించుకొని విశాఖకు చేరుకున్నారు. చైనా, వియత్నా దేశాల్లో 15 రోజులు పాటు శివ దత్ పర్యటించారు. ఐటీ అనుభవాలు శివ దత్ కు ఉండడంతో పలు కంపెనీలు తన సేవలను ఉపయోగించుకునేందుకు ఆహ్వానించడంతో ఆ దేశాల్లో పర్యటించారు. అక్కడ ఐటీ కంపెనీ పెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బోడపాటి శివ దత్ మాట్లాడుతూ ఈ రెండు దేశాల్లో పర్యటించి ఐటి రంగానికి సంబంధించిన పలువురు తో మాట్లాడిన సందర్భంలో మంచి అనుభవాలు వచ్చాయని ,ఈ అనుభవాలు ఏపీలో ఉపయోగించుకునేందుకు అవగాహన కలిగిందని చెప్పారు. విశాఖ చేరుకున్న ఆయనకు జనసేన కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు.

## డిఫారం సాగు భూములకు, తోటలకు నష్టపరిహారం ఇవ్వాలి

నక్కపల్లి, ప్రభాతవార్త



విశాఖ చెన్నై కారిడార్ కోసం చేపట్టిన భూసేకరణలో నక్కపల్లి మండలం రాజయ్యపేట, డి.ఎల్.పురం, చందనాడ, వేంపాడు, బుచ్చిరాజుపేట గ్రామాలకు చెందిన డిఫారం సాగు భూముల యజమానులు తమ భూముల్లో ఉన్న తోటలకు, చెట్లకు ఇప్పటి వరకు నష్టపరిహారం అందలేదని పరిహారం అందజేయాలని కోరుతూ మాజీ ఎంపిటిసి గింజల వెంకటరమణ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ప్రధాన కార్యదర్శి యువరాజుకి వినతి పత్రం అందజేశారు. భూసేకరణలో భాగంగా జిరాయితీ భూములతో పాటు డిఫారం సాగు భూములు తీసుకున్నారని వారికి వివరించారు. బంగారమ్మ పేట గ్రామంలో చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రం (ప్రత్యేక భూమి) కొరకు సేకరించిన భూముల తోటలకు కూడా నష్టపరిహారం ఇచ్చినట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## చేనేత కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం

**- మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్‌పట్టణశాఖ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు**

**- పట్టణంలోని చేనేత కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ**

పాయకరావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త





ఇటీవల ఏర్పడిన మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోనే నేతన్నలకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ అన్నారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణశాఖ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబుల సారధ్యంలో పట్టణంలోని వీవర్స్ కాలనీలో గల 6వ నెంబర్ రేషన్ షాప్ వద్ద సోమవారం జరిగి నకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొ న్నఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన సీనియర్ నాయకులు తోట నగేష్ పట్టణంలోని తుఫాను ప్రభావిత చేనేత కార్మికులకు ఉచిత నిత్యావసర వస్తువులను అందజేశారు.స్థానిక ఎమ్మార్వో ఎస్ఎ మహేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఒక్కో తుఫాను బాధిత చేనేత కుటుంబానికి 50 కిలోల బియ్యం, కిలో చొప్పున నూనె,పంచదార, కందిపప్పు ఉల్లిపాయలు, బంగాళదుంపలు తదితర నిత్యావసర సరుకులు రేషన్ డిపోల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ పట్టణశాఖ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు లు తమ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం మొంథా తుఫాన్ ప్రభావానికి గురైన నేతన్నల కష్టాలను గుర్తించి అందజేసిన ఉచిత నిత్యవసర వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను,మలిపెద్ది వెంకట రమణ, పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను,వంకా రమణ,జూరెడ్డి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,పెద్దిరెడ్డి పండు, యూనిట్ ఇంచార్జ్ రాజాన ఆది, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు చెరుకూరి పేర్రాజు,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బంగారయ్య,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీను,బోడపాటి శ్రీను, జనసేన నాయకులు పెద్దిరెడ్డి పద్మ, శివలంక నాగమల్లి, ఇంజరపు సూరిబాబు, డి.మంగాదేవి,శ్రీదేవి, వార్డు సభ్యులు పెంకి గోవింద్,తాటిపాక లోవరాజు,ముకడపల్లి దాసు,చేనేత కార్మిక నాయకులు యర్ర మగ్నెస్,బల్ల దొంగ బాబు,జయ ప్రకాష్, సహ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఇందులో పౌర సరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దార్ టి.గణపతి రావు, ఆర్ఐ.టి.త్రినాథ్ సహ రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## మొంథాతుఫానులో తహసిల్దార్ మహేశ్వరరావు సేవలు ప్రశంసనీయం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్**

పాయకరావుపేట, నవంబర్3, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన మొంథా తుఫానులో తహసిల్దార్ మహేశ్వరరావు మండల వాసులకు అందించి నసేవలు అమోఘం, అనన్య ప్రశంసనీయమని రాష్ట్ర జనసేన నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ప్రస్తుతించారు. మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణశాఖ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబుల సారధ్యంలో పట్టణంలోని వీవర్స్ కాలనీలో గల 6వ నెంబర్ రేషన్ షాప్ వద్ద సోమవారం జరిగిన చేనేత కార్మికుల నిత్యావసరకులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొ న్నఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన సీనియర్ నాయకులు తోట నగేష్ సహా కూటమి నేతలు తుఫాన్ కి మండల వాసులకు విశేష సేవలు అందించిన తహసిల్దార్ మహేశ్వరరావును ఉచిత రీతిన శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను,మలిపెద్ది వెంకట రమణ, పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను,వంకా రమణ,జూరెడ్డి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,పెద్దిరెడ్డి పండు,యూనిట్ ఇంచార్జ్ రాజాన ఆది, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు చెరుకూరి పేర్రాజు,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బంగారయ్య,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీను,బోడపాటి శ్రీను, జనసేన నాయకులు పెద్దిరెడ్డి పద్మ, శివలంక నాగమల్లి, ఇంజరపు సూరిబాబు , డి.మంగాదేవి,శ్రీదేవి, వార్డు సభ్యులు పెంకి గోవింద్,తాటిపాక లోవరాజు,ముకడపల్లి దాసు,చేనేత కార్మిక నాయకులు యర్ర మ్నరేష్ ,బల్ల దొంగ బాబు,జయ ప్రకాష్, సహ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఇందులో పౌర సరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దార్ టి.గణపతి రావు, ఆర్ఐ.టి.త్రినాథ్ సహ రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌మహేశ్వరరావుకు ఘనసత్కారం

పాయకరావుపేట, నవంబరు 3, ప్రభాతవార్త



ఇటీవల సంభవించిన మొంథా తుఫానులో విశేష సేవలు అందించి ఉత్తమ అధికారి పురస్కారం స్వీకరించి నతహశీల్దార్ మహేశ్వర రావును మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది సోమవారం ఘనంగా సత్కరించారు. తుఫాను సమయంలో మండల వాసులకు ఉత్తమ సేవలందజేసిన స్థానిక తహశీల్దారు ఎస్ఎ మహేశ్వరావును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంశపత్రంతో సత్కరించి అభినందించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా గత తుఫానులో మండల వాసులకు అందించిన విశే షసేవలకు గాను రాష్ట్ర ఉత్తమ అధికారిగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకున్న తాసిల్దార్ మహేశ్వరరావుకు కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సంధర్భంగా తహశీల్దారు మహేశ్వరరావు మాట్లాడుతూ తుఫాను సమయంలో తనకు అన్ని విధాల సహకరించడంతో పాటు తనతో కలిసి పనిచేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ గణాంక అధికారి షేక్ అక్బర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి త్రినాథ్, సీనియర్ అసిస్టెంట్ వేణు బాయి, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్,విఆర్వోలు,వి ఆర్ఎ లు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం వాగుపై వంతెన కోసం కథం తొక్కిన గిరిజనలు

వి.ఆర్.పురం, నవంబర్ 3,ప్రభాతవార్త



మండలంలోని అన్నవరం వాగుపై వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తు, సోమవారం సుమారు 40 గ్రామాల గిరిజనులు రాజకీయ పార్టీలకు అతీతంగా కథం తొక్కారు. అన్నవరం వాగుపై పూర్వం నిర్మించిన చప్టా గోదావరి వరదలకు కూలిపోయింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి నిర్మించిన తాత్కాలిక చప్టా సైతం గత ఏడాది కూలిపోయింది. దీంతో గత ఏడాదిగా వి.ఆర్.పురం చింతూరు రెండు మండలాల నడుమ ఆర్.టి.సి బస్సు జాడేలేదు. ఇక అత్యవసర చికిత్సలు వగైరా ఏ అవసరాల కోసం మండల కేంద్రం వి.ఆర్.పురం వెళ్ళి రావాలంటే, వాగులో ప్రవహించే నీటిలో దిగి వాగు దాటాల్సి వస్తుంది. దీంతో విసిగిపోయిన 40 గ్రామాల ప్రజలు పార్టీలకు అతీతంగా కదిలారు. అన్నవరం వాగు వద్దే టెంటె వేసి ధర్నా చేపట్టారు. ఉన్నత స్థాయి అధికారులు వచ్చి హామి ఇచ్చే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని పట్టు బట్టారు. దీంతో అన్నవరం వాగు ఇరువైపుల పెద్ద సంఖ్యలో కొన్ని గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంతోష్ కుమార్ పోలీస్ సిబ్బందితో ధర్నా శిబిరం వద్దకు చేరుకొని శాంతి భద్రతలను పర్యవేక్షించారు. స్థానిక తహసీల్దార్ సరస్వతి ధర్నా శిబిరం వద్దకు వచ్చి, ఆందోళన విరమించాలని నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు వాగుపై వంతెన లేమితో ప్రజలు పడుతున్న బాధలను అధికారుల ముందు ప్రస్తావించారు. జిల్లా అధికారులు స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప, తాము ఆందోళన విరమించమని వారు తహసీల్దార్ కు తెగేసి చెప్పారు. తహసీల్దార్ సరస్వతి విషయాన్ని చరవాణి ద్వారా చింతూరు ఐటిడిఎ పిఓ. శుభం.నక్వాల్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. వెంటనే స్పందించిన ఐటిడిఎ పిఓ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. అక్కడి సమస్యను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పిఓ ద్వారా తెలుసుకున్న కలెక్టర్ ఈనెల 10వ తేదీలోగా శాశ్వత హైలెవల్ వంతెన నిర్మాణ పనులు చేపట్టిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ హామి తో ఆందోళన కారులు తమ ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మీ, స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, ఎంపిటిసి బంధం. విజయలక్ష్మీ, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం.ప్రతీప్ కుమార్, సర్పంచ్ లు పిట్టా.రామారావు, సవలం.మారయ్య, కారం.బుచ్చమ్మ, వెట్టి.లక్ష్మీ, శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం మండల కార్యదర్శి,పులి.సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ పాయం.లక్ష్మణరావు, మాజీ ఎంపిపి సున్నం.నాగమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, ఆ పార్టీ నాయకులు సోయం.చినబాబు, పంకు.సత్తిబాబు, పొడియం.శ్రీరామమూర్తి, వఝ్లాడి.రమేష్, కమ్మచిచ్చు.సత్తిబాబు, కారం.సుందరయ్య, కారం.సత్తిబాబు, గుండుపూడి.లక్ష్మణరావు, కుంజా.కన్నయ్య, సోడె.మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అండిమేని.లీలాకృష్ణ నాగేంద్రప్రసాద్, మడకం.జానయ్య, కుంజా.రమేష్, వైసిపి నాయకులు మడకం.కన్నారావు, మొట్టుం. రమేష్, గుజ్జ,రాజేశ్వరి,నిరుద్యోగ సంఘం నుండి బీరబోయిన గౌతమ్ కుమార్,గొర్రె నితిన్,కురసం ఆదిత్య, పూనేమ్ కిరణ్, గొర్రె రాజు, చిక్కాల రామారావు,చిక్కాల.పద్మారావు, పండ వెంకటేశ్వర్లు, చింటూ, గొర్రె వెంకటేశ్వర్లు ,పాండు, ఐద్వా కార్యదర్శి సోడి రమాదేవి, కారం.చిన్నక్క,సాయిలక్ష్మి, శాంతకుమారి తదితరులు పాల్గొనారు.

## గంజాయి వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం: ఎస్.ఐ శివకుమార్

రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త



గంజాయి వల్ల కుటుంబాలు చిన్నా భిన్నం అవుతాయని రాజవొమ్మంగి ఎస్.ఐ శివ కుమార్ ప్రజలకు సూచించారు. సోమవారం రాత్రి తంటికొండ పంచాయితీ డి. మల్లవరం గ్రామంలో గంజాయిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా శివకుమార్ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం కూడా నేరమన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కాని, 9440900764, 9440900765 కు తెలుపవచ్చునని అన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. సమాచారం ఇచ్చిన వారికి పారితోషికం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ శివకుమార్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## వంద వైకాపా కుటుంబాలు టీడీపీలోకి చేరిక..

ఎటపాక, నవంబర్ 3, ప్రభాతవార్త




మండల పరిధిలోని గౌరి దేవి పేట గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తుర్రం చిట్టిబాబు తో పాటు వంద కుటుంబాల వారు సోమవారం టీడీపీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు ఆధ్వర్య లో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సమక్షంలో ఆపార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయ్యారు అని ప్రజా సంక్షేమం అభివృద్ధి మర్చిపోయారు అని అందుకే టీడీపీ పార్టీలోకి వలస బాట పడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర వరపు రాము, బాచినేని మల్లయ్య, అప్క రాంబాబు, నలజాల శ్రీను,వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్ర వినాయక గుడిలో కార్తీక మాస దీపోత్సవం

కొయ్యూరు నవంబర్ 3 ప్రభాతవార్త



మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లోని వినాయక గర్భగుడిలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం నిర్వహించిన దీపారాధన కార్యక్రమం భక్తులను, స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. రాజేంద్రపాలెం వినాయక గుడిలో ప్రత్యేకంగా చేపట్టినటువంటి ఈ కార్తీకమాస సోమవారం దీపారాధన కార్యక్రమంలో భక్తులు, అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సాంప్రదాయంగా కార్తీక మాస దీపారాధోత్స వ కార్యక్రమాలు నిర్వహించి అటువై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వాలయాలు వద్ద పోలీస్ బందోబస్తు

రాజవొమ్మంగి, నవంబరు 03, ప్రభాతవార్త



రాజవొమ్మంగి, జడ్డంగి శివాలయాలు వద్ద సోమవారం తెల్లవారు జామున నుండే పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్. ఐ లు శివకుమార్, చినబాబు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆలయాలు భద్రతా చర్యలు చేపట్టామని ఎస్. ఐ లు అన్నారు. జడ్డంగి శివాలయం సమీపంలో జలపాతాలు వద్ద సిబ్బంది భాస్కర రావు రాంబాబు,లావణ్య, విధులను నిర్వహించారు. జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద సోమవారం వట్టూరి కాంప్లెక్స్ ఓనర్ వట్టూరి నాగేశ్వరరావు, రత్నం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బారీగా భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



## తుపాన్ వల్ల మడేరు ఆనకట్ట నుండి సాగునీరు వృధాగాపోతుంది... నీటి సంఘ చైర్మన్ కె. సుందరం

రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త



మెందా తుపాన్ వల్ల జడ్డంగి మడేరు ఆనకట్టలో నీటి నిల్వకు ఉపయోగించే తొమ్మిది షటర్లు పూర్తిగా దెబ్బతినడంతో 2,500 ఎకరాల సాగు భూమికి వెళ్లాల్సి న నీరు వృధాగా బయటకు పోతుందని జడ్డంగి మడేరు ఆనకట్ట నీటి సంఘం చైర్మన్ కాళ్ళకూరి సుందరం సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మడేరు కుడి కాలువ ద్వారా 1,400 ఎకరాలకు నీరు వెళ్లే ప్రాంతంలో రేవటిపాలెం గ్రామం వద్ద ట్రప్పు దెబ్బతిని అక్కడ సాగునీరు వృధా అవుతుందని మెంబర్ వెలిశెట్టి శేషగిరిరావు అన్నారు. చిన్నతరహా నీటి పారుదల శాఖ అధికారులు సాగునీటి సమస్యను పరిష్కరించాలని గిరిజన రైతు కుంజం ప్రకాశం కోరుతున్నారు. ఈ విషయంపై చిన్నతరహా నీటి పారుదల శాఖ ఏ. ఇ హరిని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా షటర్లు, ట్రప్పులు, రెండు కాలువలకు ఒక్కో వైపు ఏడు కిలోమీటర్లు వంతున శుభ్రం చేయడానికి రూ. 60 లక్షలు ఎస్టిమేషన్ వేసి ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారికి ఇచ్చామన్నారు. రంపచోడవరం ఐ. టి. డి ఏ నిధులు రూ. 9.50 లక్షలతో కుడి కాలువ 2 కి. మీ, ఎడమ కాలువ 5 కి.మీ పనులను జూన్ నెలలో చేయడం జరిగిందని అన్నారు.

## పోలవరం నిర్వాసితుకలు నగదు జయ

**- రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకం**

కూనవరం, నవంబర్ 3, ప్రభాతవార్త



పోలవరం నిర్వాసిత గ్రామాలలో అవార్డు ఎంక్వయిరీ అయిన కూనవరం మండలంలోని టేకుబాక, కొండ్రాజుపేట గ్రామాలలో నిర్వాసితుల స్ట్రక్చర్ వేల్యూ (ఇంటి విలువ)కు సంబంధించి వారి వారి బ్యాంకు ఎకౌంట్లలోకి నగదు జమ అవుతున్నాయి. శనివారం రోజున ఈ రెండు గ్రామాలలోని లబ్ధిదారులకు అకౌంట్లోకి నగదు జమ కావడంతో నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, పునరావాసంకు సంబంధించి 1000 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఈ మేరకు ఏలూరు జిల్లా వేలేరుపాడు గ్రామంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రావడం, నిర్వాసితుల సభను నిర్వహించడం తెలిసిందే.ఇది ఇలా ఉండగా అవార్డు అయిన గ్రామాలలోని నిర్వాసితుల కుటుంబాలకు కూడా త్వరలోనే స్ట్రక్చర్ వేల్యూకు సంబంధించి వారి బ్యాంకు ఎకౌంట్లోకి నగదు జమ కానున్నాయని సంబంధించిన అధికారి తెలిపారు. కూనవరం, టేకులబోరు, గ్రామాలకు అవార్డు ఎంక్వయిరీ పూర్తయిందని, నిర్వాసితుల ఖాతాలలోకి త్వరలో నగదు జమ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 10 కోట్ల రూపాయల మేరకు లబ్ధిదారుల అకౌంట్లోకి జమ కావడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం కూటమి నాయకులు గ్రామస్తులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల తెలుగుదేశం అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ మాట్లాడారు. నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి భాస్కర్ మొట్టమొదటిసారిగా పోలవరం నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని, ముంపు మండలాల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. గత 2022 వరదల సమయంలో చంద్రబాబు పర్యటనలో నిర్వాసితులందరికీ పూర్తి న్యాయం చేస్తానని ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా హామీని అక్షరాల అమలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ట్రెజరర్ సోమక సత్యనారాయణ, టేకుబాక సర్పంచ్ బొల్లి లక్ష్మి, సీనియర్ నాయకులు ఇంటి భాస్కరరావు, కర్రి సుదర్శన రావు, బట్టు భాస్కరరావు,సాయిం బుచ్చిరాజు, వెల్లంకి వెంకన్న, గడేశుల ప్రేమ్చంద్, బర్ల నాగరాజు, మారపాక శ్రీను, మునగల కృష్ణ, దాసరి శ్రీను, మామిడి రాజు, ఇచ్చు రాము, హెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మతులకు జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం

పాడేరు, నవంబర్ 3, ప్రభాతవార్త



పెదబయలు మండలం వన్నాడ గ్రామం లో గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులు కొరకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పలాసి నవీన్ కుమార్, మాతృభాష వాలంటీర్ కొర్ర రాంబాబు జిల్లా కలెక్టర్ ను కలిశారు. పాఠశాల భవనం మరమ్మత్తులకు గురైనందున గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కొంత మేరకు ఆర్థిక సహాయం అందించారని, మరి కొంత నగదు డొనేషన్ రూపంలో అందిందని కలెక్టర్‌కు వివరించారు. విద్య పట్ల, విద్యార్థుల పట్ల ఆసక్తి ఉన్న కలెక్టర్ స్పందిస్తూ వెంటనే కొంత ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మరమ్మత్తులు కొరకు గ్రామస్తుల స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషకర మని, విద్యార్థుల కోసం, వారి భవిష్యత్ కోసం గ్రామస్తులు అందిస్తున్న సహకారం అందరికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు నవీన్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరలోనే మారమ్మత్తులు పూర్తి చేస్తామని హామీ ఇస్తూ పాఠశాల పునః ప్రారంభానికి ఆహ్వానించారు.

## రైతులకు పంట రుణాలు... ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్‌కి వినతి

ఎటపాక, నవంబర్ 3, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో గల ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ కు రైతులకు వ్యవసాయ రుణాలు అలాగే డ్వాక్రా మహిళలకు ఎస్ ఎచ్ .జీ రుణాలు తో పాటు మంజూరు అయిన ఇతరత్ర రుణాలు సకాలం లో అందేలా కృషి చేయాలి అని బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు కణితి మధు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎటపాక మండల పరిధిలో ఉన్నటువంటి రైతులకు పంట రుణాలు అలాగే డ్వాక్రా మహిళలకు శీబీబి రుణాలు మంజూరు విషయంలో బ్యాంక్ అధికారులు ఆలసత్య వహిస్తున్నారని అలాగే లబ్ధిదారులు బ్యాంకులు చుట్టూ తిరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఈ విషయం పై అధికారులు పునరాలోచన చేయాలి అని అన్నారు.ఇటువంటి ఇబ్బందులు మళ్ళీ రాకుండా చూడాలి అని లేని పక్షం లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారి లో గుగులోత్ శీను, తెల్లం దుర్గారావు తదితరులు ఉన్నారు.

## మండలంలో 98.72 శాతం పింఛన్లు పంపిణీ..

**- 81 పింఛన్లు నిలుపుదల.. ఎంపిడిఓ**

రాజవొమ్మంగి, నవంబరు 3, ప్రభాతవార్త



మండలంలో సోమవారం మధ్యాహ్నం కు 6,233 మంది పింఛను దారులకు సొమ్ములను అంధించి 98.72 శాతం పూర్తి అయినట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 6,314 మంది మొత్తం లబ్ధిదారుల్లో మరణాలు, తాత్కాలిక వలసలు వల్ల 81 మంది పింఛన్లు నిలుపుదల జరిగిందని వెల్లడించారు. రాజవొమ్మంగి. 1, రాజవొమ్మంగి. 2, వంచంగి, వాతంగి, గడుఓకుర్తి సచివాలయాల పరిధిలో నూరు శాతం పింఛన్ల పంపిణీ అయ్యిందన్నారు. మిగిలిన సచివాలయ వివరాల్లో నిలుపుదల జరిగిన ఇలా ఉన్నాయి. చికిలింత.. 1, అమినాబాద్. 2, లబ్బర్తి. 6, లోదొడ్డి. 2, జడ్డంగి.. 7, శరభవరం. 6, దూసరపాము.. 6, బడదనాంపల్లి.. 9, చేరుకుంపాలెం. 10, తంటికొండ.. 14, కింద్ర. 18 పింఛన్లు నిలుపుదల జరిగాయన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..!

కొయ్యూరు, నవంబరు 3, ప్రభాతవార్త

మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో జీవనవృక్ష చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్ట్ అధ్యక్షులు కొరుప్రోలు రమణబాబు తెలియజేశారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రొబ్బసింగి, గదబపాలెం గ్రామాలలోని రైతులకు ఉచితంగా జీడిమామిడి మొక్కలను అలాగే పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా జామ మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవ దానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రొబ్బసింగి, గదబపాలెం పాఠశాలల ఉపాధ్యాయులు గోరా పంతులుబాబు, కూడా పద్మ, ట్రస్ట్ కార్యదర్శి గోరా సూరిబాబు, సర్పంచ్ ఉల్లి నరసమ్మ, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తజనం



**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు : దేవస్థానం ఈ ఓ బండ్లమూడి శ్రీనివాస్**

గరుగుబిల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయంభు ఉత్తరవాహిని ఒడ్డున తిరుపతిగా పేరుగాంచిన శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్తీకమాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, అభిషేక ములు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా భారీ క్యూలైన్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ పర్యవేక్షణలో చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా స్థానిక ఎస్ ఐ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. తోటపల్లి టెంపుల్ డెవలెప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మర్రోంద్ తొట్లు పారినాయుడు, పకీరునాయుడు, మొనంగి ప్రకాష్ రావు, తామడ దుర్గారావు, మర్రోంద్ వాసుదేవ రావు, సంభంగి సత్యం మాస్టారు, మర్రోంద గౌరునాయుడు, సుమారు 200 మంది శ్రీవారి సేవ కులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణకు అనూహ్యస్పందన



మెరకముడిదాం, నవంబర్ 2, ప్రభాతవార్త:

మండలంలో ఇటీవల పలు గ్రామాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు చేపడుతున్న కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. మండలంలో యాడిక, సిరిదేవి పురం, గాదెల మర్రి వలస గ్రామాల్లో చేపట్టిన ఈ సంతకాల సేకరణ ఎన్నికల కోలాహలాన్ని తలపిస్తోంది. దీంతో వైసిపి శ్రేణుల్లో జోష్ నిండుకుంది. ఈ సంతకాల సేకరణలో సర్పంచులు, సర్పంచ్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నాయి అన్న సంకేతం ప్రజల్లో బలంగా వెళుతుంది. మండల పార్టీ అధ్యక్షులు కోట్ల విశ్వేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో మండల వైసీపీ శ్రేణులు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూర్లె నరేష్ కుమార్, గాదెల మర్రివలస సర్పంచ్ అట్టాడ దేవదాస్, యాడిక సర్పంచ్ ప్రతినిధి బొత్స మోహన్ రావు, సిరిదేవిపురం సర్పంచ్ దేవర అప్పలనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాడికలో క్లోరినేషన్



మెరకముడిదాం, నవంబర్ 2, ప్రభాతవార్త:

మండలంలో యాడిక గ్రామంలో సర్పంచ్ బొత్స పార్వతి ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ఉన్న బోరు బావుల్లో క్లోరినేషన్ చేశారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. తుఫాన్ అనంతరం పారిశుద్ధ్య పనులతో పాటు గ్రామంలో ఉన్న బోరుబావుల్లో క్లోరినేషన్ చేపడుతుండడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ ప్రతినిధి బొత్స మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీను, గ్రామ కార్యదర్శి ఎస్. కె.నూర్ అహ్మద్, పారిశుద్ధ్య కార్మికులు పైడితల్లి పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో జడ్పీ ఛైర్మన్..



శృంగవరపుకోట,నవంబర్3,ప్రభాతవార్త

మండలంలోని విరనారాయణం గ్రామంలో వాటర్ ట్యాంక్,ట్యాప్ ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనువాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం నాయుడు తండ్రి మెరపల నాయప్ప జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ ట్యాప్‌లను ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడుబాబు, జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి,ఎంపీపీ గెదెల శ్రీనువాసరావు,వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ,వైసీపీ నాయకులు వాకాడ రాంబాబు,మండల వైసీపీ అధ్యక్షుడు ఎం.కుమార్,దొగ్గ సత్యవంతండు,గ్రామ సర్పంచ్ ఎం.సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానంపై నమ్మకం ఉంది..



**నిర్వాసితులకు మేలు జరుగుతుంది : ఎమ్మెల్సీ రఘురాజు ఆశాభావం**

శృంగవరపుకోట,నవంబర్3,ప్రభాతవార్త

జిందాల్ నిర్వాసితులకు త్వరలోనే మేలు జరుగుతుందని మాకు న్యాయ స్థానంపై నమ్మకముందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమ వారం మండలంలో బొడ్డవరలోని తన నివాసంలో ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ గతంలో జిందాల్ సంస్థకు రైతులు ఇచ్చిన భూములను అప్పటి ప్రభుత్వం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిందని పరిశ్రమ ఏర్పాటు చేయలేనపుడు తిరిగి రైతులకు భూములు అప్పగించాలని డిమాండ్ చేశారు.గ్రామ సభలు నిర్వహించకుండా తీర్మానాలు లేకుండా రైతులు అనుమతులు తీసుకోకుండా రైతుల భూముల్లో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. సమస్యలు పరిష్కరించాలని గత 135రోజులుగా నిరసనలు నిరాహారదీక్షలు చేస్తున్నా ప్రభుత్వం,జిందాల్ యాజమాన్యం పట్టించుకోకపోవడంపై ఆయన మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించే వరకు రైతులకు అండగా ఉంటూ పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు హైక్ ప్రోగ్రాం



నెల్లిమర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు శిక్షణలో భాగంగా ఒకరోజు హైక్ కార్యక్రమాన్ని నెల్లిమర్ల నగర పంచాయతీ శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్ విద్యార్థులు కు, జిల్లా స్కౌట్ ట్రైనింగ్ కమిషనర్ డాక్టర్ వి.ఎస్.నారాయణ (సూరిబాబు), గైడ్ స్టేట్ హెడ్ క్వార్టర్ కమిషనర్ వి. పుష్పలత అమృత ఆధ్వర్యంలో సారిపల్లి చంపావతి నది ఒడ్డు ఉన్న దిబ్బేశ్వర ఆలయాన్ని సోమవారం సందర్శించారు.అనంతరము విజయనగరం నగరవరం లో విద్యార్థులకు హైక్ ప్రోగ్రామ్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు రకాల ఆయుర్వేదిక్ మొక్కలపై డాక్టర్ రవి వర్మ చే అవగాహన కార్య క్రమం నిర్వహించి ఆటపాటలతో విద్యార్థులను ఉల్లాసంగా గడిపారు. అనంతరం వనభోజ నిర్వహించారు. జిల్లా స్కౌట్ సెక్రటరీ వాక చిన్నమనాయుడు, సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ఘనంగా స్వామి వారికి అన్నకూటోత్సవ కార్యక్రమం..



శృంగవరపుకోట,నవంబర్3,ప్రభాతవార్త..

ఎస్.కోట పట్టణ పరిధిలో శ్రీ దత్తసాయి మందిర ప్రాంగణంలోని శ్రీమహ కాళేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి అన్నకూటోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చకులు భాస్కరశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీసాయి సంకీర్తన సేవా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్.కోట సోసైటీ చైర్మన్ జీఎస్ నాయుడు భక్తులు పాల్గొన్నారు.

## మహాసభలలో సర్కార్‌తో తాడోపేడో తేల్చుకుంటాం..



సాలూరు నవంబర్ 3 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు అమలు చేసినంత మాత్రం కార్మిక సమస్యలు పరిష్కారం అయిపోయినట్లు కాదని ఏపి మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి ఎన్.వై.నాయుడు అన్నారు. ఆయన సోమవారం పురపాలిక సంఘం కార్యాలయం ఆవరణలో మాట్లాడుతు రాష్ట్రంలో మున్సిపల్ ఇంకా కార్పొరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి సర్కార్ కృషి చేయాలని లేదంటే ఈనెల15 ఇంకా 16 తేదీ ఒంగోలులో జరిగే మహాసభలలో తాడోపేడు తేల్చుకుంటామని స్పష్టం చేశారు.అలాగే లక్షలాదిమంది ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మికవర్గం 12వ పిఆర్సీ కమిటీ కోసం ఎదురుచూస్తోందని గుర్తుచేసారు. లేదంటే కనీసం ఐ.ఆర్.ప్రకటించి కార్మికుల వేతనాలు పెంచేందుకు తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో 279 జీవోఅమలు చేసినప్పుడు వచ్చే సమస్యలే మరల అమలుచేయాలని చూస్తే కార్మికవర్గం కోపాన్ని సర్కార్ చూడాల్సివస్తుందని హెచ్చరించారు. టౌన్ కమిటీ నాయకులు శంకర్,రవి,రాముడు, శ్రీను, పోలరాజు పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కర్రోతు బంగార్రాజు జన్మదినోత్సవ వేడుకలు



భోగాపురం , నవంబర్ 3, ప్రభాతవార్త

ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు జన్మదినోత్సవ వేడుకలు ఆయన స్వగ్రామం పోలిపల్లి గ్రామంలో సోమవారం అట్టహాసంగా జరిగాయి. జిల్లాకు చెందిన పలువురు ఉన్నతస్థాయి ప్రజాప్రతి నిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యోగులు వందల సంఖ్యలో చేరుకుని బంగారు రాజుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజాసేవ చేయాలని వారంతా ఆకాంక్షించారు. గ్రామం లోని సువిశాలమైన ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై బంగార్రాజుకు పుష్పగుచ్ఛాలు, మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బంగారు రాజుకు శుభాకాంక్షలు తెలిపెందుకు అధిక సంఖ్యలో అక్కడకు చేరుకోవడంతో వేదిక ప్రాంతం కిటకిటలాడింది. తొలుత బంగార్రాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్యేక వేదిక వద్దకు చేరుకున్నారు. బంగార్రాజు కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో పాటు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ప్రసాద్ దంపతులు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, తెలుగుదేశం, జనసేన కూటమి పార్టీల సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్, కడగల ఆనంద్ కుమార్, కర్రోతు సత్యనారాయణ, కంది చంద్రశేఖర్, చనమల్లు వెంకటరమణ, మహంతి చిన్నమనాయుడు, పతివాడ తమ్మి నాయుడు, గేదెల రాజారావు,పతివాడ అప్పలనారాయణ, లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ,అట్టాడ శ్రీధర్ (బుజ్జి ), రెడ్డి వేణు,ఎం ఎం నాయుడు, ఎస్ పి ఎల్ రెడ్డి, తాతారావు, పిడుగు తోటరావు, దుక్క రాజు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నత స్థాయి నాయకులు ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ పార్క్ తీసుకొచ్చి గిరిజన ప్రజల జీవితాలు నాశనం చేయొద్దు : బలస శ్రీను



రామభద్రపురం,నవంబర్ 2, ప్రభాతవార్త:

మిర్తి వలస పంచాయితీ కొట్టక్కి రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి కాకర్లవలస, పుల్లేరు గుడ్డి వలసలో గిరిజన ప్రజలు సాగు చేస్తున్నటువంటి భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. ఎంఎస్ఎమ్ఈ పార్క్ అనే పేరుతో మేము సాగు చేసుకుంటున్నా భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయం. అభివృద్ధి పేరుతో గిరిజన కుటుంబాల జీవితాలు రోడ్డుపై పడి వేయవద్దని సిపిఎం పార్టీ ఖండిస్తుంది. వారి సాగు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. కొండకేంగువ, తంగేడు గుడ్డి వలస ,జీలుగు వలస గొల్లలపేట, జోగేంద్ర వలస లో గిరిజనులు దళితులు సాగు చేసే భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని, కాకర్లవలసలో సాగు చేసే పోడు భూములు సర్వే నంబర్ 537 (పాతది) కొత్త సర్వే నంబర్ 777లో ఎంఎస్ఎంఈ పార్క్ రద్దు చెయ్యాలి. కొండకేంగువలో సుమారు 20 ఎకరాలు రాంబాబు అనే వ్యక్తి సర్వే నంబర్ 96-102 కబ్జా చేశారు. గొల్లలపేట సర్వే నంబర్ 210 (20 ఎకరాలు) డిమానిస్ట్ కబ్జా చేశారు. వెంటనే ఈ భూములు పేద దళిత గిరిజనులకు పంచి పెట్టాలని సిపిఎం పార్టీ నాయకులు బలస శ్రీను డిమాండ్ చేశారు. మన్యం జిల్లా పార్వతీపురం డివిజన్ మర్రి. శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు లెంక. ఎర్రం నాయుడు. లక్ష్మణ, తౌడమ్మ, గంగరాజు ,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలుదారుల నమ్మకమే వ్యాపార విజయరహస్యం : ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర



పార్వతీపురం మన్యం, నవంబర్ 2, ప్రభాతవార్త:

వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలంటే కస్టమర్ల నమ్మకం గెలుచుకోవాలని అదే వ్యాపార విజయ రహస్యమని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లో సాయిస్ అమోఘ రెస్టారెంట్ ను ఆయన చేతుల మీదుగా ప్రారం భించారు. ముందుగా యాజమాన్య దంపతులు ప్రభాకర్ రావు, పుష్పలత, రాష్ట్ర హొటల్స్ యాజమాన్య అసోసియేషన్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారంలో పెట్టుబడి తో పాటు నమ్మకం కూడా ప్రధాన పాత్ర పోషిస్తాయని ఆ విషయంలో ప్రభాకర్ రావు రాజీలేని మార్గంలో కస్టమర్లకు సంతృప్తికర ఆహార పదార్థాలను అందించడం ద్వారా దశాబ్ద కాలంగా జిల్లా కేంద్రంలో హొటల్ రంగంలో సుస్థిర స్థానాన్ని సంపాదించగలిగారని అన్నారు. ఆ నమ్మకం మీదనే భవిష్యత్తులో కూడా రెస్టారెంట్ కస్టమర్లకు మరింత చేరువుగా ఉండి వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సీనియర్ టిడిపి నాయకులు బార్నాల సీతారాం పలువురు శ్రేయోభిలాషులు ప్రజలు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు.

## నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన



కురుపాం,నవంబర్3ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 2 కోట్ల 75 లక్షలతో పీఎం జన్ మన్ నిధులతో మంజూరైన నూతన పాఠశాల భవన నిర్మాణ పనులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురు పాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి భూమి పూజ చేసి సోమవారం ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాల భారత్ స్కౌట్స్, గైడ్స్ అల్లూరి సీతారామరాజు ట్రూప్‌ను పరిశీలించారు. ఏఎంసి చైర్ పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, రాష్ట్ర ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, మండల పార్టీ అధ్యక్షులు కె.వి.కొండయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంప టాపు భారతి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జి.ఎల్.పురం మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్, పిఎసిఎస్ చైర్మన్ దోల్లుకిషోర్, నాయకులు సుకేష్ చంద్రపండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అధికారులు పాఠశాలల్లో, వసతి గృహల్లో రాత్రి బస చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, నవంబర్ 3, ప్రభాతవార్త :

జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల డెప్యూటీ అధికారులు సిబ్బంది సకాలంలో వస్తున్నదీ, లేనిదీ పరిశీలించాలని, అలాగే తరచూ పర్యటనలు చేయాలని జిల్లా కలక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వర్కషాప్ నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాలల్లో, వసతి గృహల్లో రాత్రి బస చేయాలని తేల్చిచెప్పారు. ఏ పని మీద క్యాంపు వెళ్లినా కూడా అక్కడ ఉండే పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలను పర్యటించాల్సిందేనని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, మండల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కౌముది విద్యార్థులు



శృంగవరపుకోట,నవంబర్3,ప్రభాతవార్త

ఎస్.కోటలోని మోహంతి కౌముది స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.తొమ్మిదివ తరగతి చదువుతున్న మహ్మద్ నిషాద్ ఫాతిమా అండర్ 17 జిల్లా స్థాయి బ్యాడింటన్, గోగాడ సుష్మిత లాంగ్ జంప్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా రని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శాంతి మోహంతి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్భుతమైన క్రీడాప్రతిభను కనబరిచిన విద్యార్థినిలను ప్రత్యేకంగా అభినందిచారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్న విద్యార్థినీలకు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పాచలవలసలో పారిశుధ్య పనులు



దత్తరాజేరు నవంబరు 3 ప్రభాతవార్త

మండల పరిధిలో గల పాచలవలస గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టటం జరిగిందని వైయస్సార్ పార్టీ జిల్లా యాక్టివిటీ మెంబర్‌సు మళ గోవింద్ తెలిపారు సోమవారం గ్రామపంచాయతీ కాలువలో పేరుకుపోయిన చెత్తను కార్మికులు గెడ్డపారతో కాలువ అంచున సిమెంట్ రోడ్డు మీద మురుగునీరు చెత్త వేశారు అన్ని వీధుల్లోఉన్న కాలువలు అన్ని తీసి శుభ్రం చేశామన్నారు గ్రామంలో ఎక్కడ చెత్త లేకుండా శుభ్రం చేసామన్నారు రోడ్డుమీద వేసిన బురద చెత్త.ఆరాక ట్రాక్టర్లోకి ఎక్కించి చెత్త సంపద కేంద్రానికి తరలిస్తామన్నారు దీనివల్ల దోమలు చేరకుండా ఉంటాయని ప్రజలుకు అనారోగ్యాలు బారిన పడకుండా ఉంటారన్నారు.


## షాక్‌కి గురిచేసిన విద్యుత్తు బిల్లు

**కోనూరులో గృహ వినియోగదారునికి 30 వేలు కరెంటు బిల్లు**

గరివిడి నవంబర్,3 ప్రభాతవార్త

మండలంలోని కోనూరులో దుక్క రామస్వామి పేరిట ఉన్న గృహ విద్యుత్తు కనెక్షన్ కి 30 వేలు బిల్లు రావడంతో ఆ గృహ నివాసితుడు, రామస్వామి కుమారుడు దుక్క రమణ హతాశుడయ్యాడు. నెలకు వంద లోపు వచ్చే కరెంటు బిల్లు ఒక్కసారిగా 30,119 రూపాయలు రావడంతో ఖంగుతిన్నాడు. 30 వేలు పైచిలుకు కరెంటు బిల్లు రావడం పట్ల రమణ ఆందోళన వ్యక్తం చేసి,గ్రామ నాయకులు దృష్టి కి తీసుకు వెళ్లారు. సమస్య విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకు వెళతానని,గ్రామ పెద్దలు, విద్యుత్తు అధికారులు తనకు న్యాయం చేస్తారని నమ్మకంతో ఉన్నానన్నారు.

## దేవాలయం బందోబస్తులో పాల్గొన్న ఎస్ఐ సింహాచలం



బలిజిపేట నవంబర్ 3 ప్రభాతవార్త

బలిజిపేట మండలం నారాయణపురం గ్రామము మరియు గళావెల్లి గ్రామాల్లో వెలిసినటువంటి పురాతనమైనటువంటి దేవాలయంలో ప్రసిద్ధిగాంచినవి ఈ గ్రామాలకి 100 ఏళ్ళు చరిత్ర ఉన్నది ఈ ఆధ్యాత్మిక సమయాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా బలిజిపేట స్థానిక ఎస్సై, సిబ్బంది కలిపి బందోబస్తు ఏర్పాటు చేశారు మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న అవాంఛనీయ సంఘటన పునరా వతం కాకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## పంటల నష్టపరిహారం చెల్లింపునకు సామాజిక తనిఖీ



గజపతినగరం నవంబర్ 3( ప్రభాతవార్త)

"మొంతా"తుఫాన్ కారణంగా పంట నష్టం జరిగిన రైతులు జాబితాలను సోమవారం వ్యవసాయ అధికారులు సామాజిక తనిఖీ చేపట్టారు. మండలంలోని శ్రీరంగరాజపురం, గజపతి నగరం, పురిటిపెంట, కాలంరాజుపేట, కొనిస, కొత్తబగ్గం, ఎం.కొత్తవలస గ్రామాలను స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.నిర్మల జ్యోతి, వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ సందర్శించి నష్టపరిహారం రాసిన రైతుల జాబితాలను పరిశీలన కోసం రైతు సేవ కేంద్రాల్లో వేలాడదీశారు. సర్పంచ్ గిడిజాల కామునాయుడు, బెల్లాన అచ్చమనాయుడు, రైతులు, వ్యవసాయ సహాయకులు అప్పల నాయుడు, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## సహకరిస్తాం : కిమిడి నాగార్జున



విజయనగరం, నవంబర్ 3, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) చైర్మన్ కిమిడి నాగార్జున సోమవారం గాజులరేగ ప్రాధమిక సహకార సంఘ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గాజులరేగ సంఘానికి అన్ని విధాలా మౌలిక సదుపాయాలను సమకూర్చి, స్వయం ప్రతిపత్తి కలిగిన ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు డిసిసిబి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ క్రమంలో రూ.5.00 కోట్ల కొత్త రుణాల మంజూరుకు హామీ ఇచ్చారు. దేశంలోనే అత్యుత్తమ సంఘంగా గాజులరేగ నిలవాలన్నది తమ లక్ష్యమని పేర్కొంటూ, "సంఘం నగర పరిధిలో ఉండటంతో, పెద్దలు,స్థానికులు సంఘంలో డిపాజిట్లు పెట్టి, సంఘ ఆర్థిక బలాన్ని పెంపొందించేందుకు సహకరించాలని నాగార్జున పిలుపునిచ్చారు. ముఖ్యంగా గాజులరేగ సంఘంలో సుమారుగా 6, 834 మంది సభ్యత్వం కలిగి ఉండగా ఆధార్ అనుసంధానం కేవలం 108 మంది సభ్యులకు మాత్రమే ఉండటం అబ్బుర పరిచిందని, దీనిపై తప్పకుండా దృష్టి సారిస్తామని తెలియచేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## మోటార్ సైకిల్ వెళ్తు గోతిలో పడి మహిళ మరణం.. ఒక వ్యక్తికీ గాయాలు



రామభద్రపురం, నవంబరు 3 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిధిలో బాడంగి రోడ్డు పై గ్యాస్ గుడౌన్ వద్ద ఒక మహిళ ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ గోతి లో పడి వాహనం నడుపుతూన్న వ్యక్తికీ తీవ్ర గాయాలు అయ్యి మహిళ మృతి చెందినట్లు రామభద్రపురం పోలీస్ వారు తెలియచేసిరి పోలీస్ వారి కథనం ప్రకారం నిన్న 2:00 గంటలకు బోను గౌరమ్మ, అనే మహిళ పరిచయం ఉన్న వ్యక్తితో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తూ ఒక గుమ్ములో పడిపోగా నడిపినవ్యక్తికి తీవ్ర గాయాలు గౌరమ్మ కు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి ఇరువురుని 108 లో బాడంగి హాస్పిటల్ కు తరలించగా అక్కడ డాక్టర్లు కేజీహెచ్ కు రెఫెర్ చేసిరి ఈదినము తెల్లవారి జామున 3: గంటలకు బోను గౌరమ్మ వైఫ్ అఫ్ పైడియ్య 48- సంవత్సరాలు,కోడూరు గ్రామం యాదవ కులస్తురాలు మరణించి నట్లు పోలీస్ వారు తెలిపారు. ఈమె కుమారుడు బోను విశ్వనాధం ఫిర్యాదు మేరకు ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## మారిక గిరిజనులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.. సబ్ స్టేషన్ వద్ద ధర్నా



వేపాడ, నవంబరు 3 ప్రభాతవార్త

వేపాడ మండలంలోని మారిక గిరిజనులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని స్థానిక సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. వేపాడ ఎలక్ట్రికల్ కార్యాలయం తలుపులు వేసి ఆందోళన నిర్వహించిన అనంతరం సిపిఎం నాయకుడు చల్లా జగన్ మాట్లాడుతూ ఉచిత బిల్లు ఇవ్వాల్సిన చోట 12 వేలు, ఏడు వేలు బిల్లులు ఇచ్చి కట్టమని లేకుంటే కనెక్షన్ కట్ చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అంటూ నిలదీశారు. గిరిజనులందరికి 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడితే ఉచిత కరెంటు ఇవ్వాలని వేపాడ మండలం మారికలో మాత్రం ఉచిత కరెంటు విధానం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు తీసుకున్న గిరిజనలు ఇప్పటికే ఆందోళన చెంది వేల రూపాయలు బిల్లులు చెల్లించారని, ఇప్పటికే చెల్లించని గిరిజనులందరికి తక్షణమే బిల్లులు తిరిగి ఇవ్వాలని జగన్ డిమాండ్ చేశారు తలుపులు వేసి ఆందోళన నిర్వహిస్తున్న విషయాన్ని ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ కుమార్ పై అధికారులకు తెలియజేయడంతో ఇన్చార్జి ఏఈ సూరిబాబు సిపిఎం నాయకులు చల్లా జగన్ కి ఫోన్ చేసి మారిక గిరిజనులకు ఇచ్చిన బిల్లులు వెంటనే వెనక్కి తీసుకుంటామని, బిల్లు వశీలు చేయమని చెప్పడంతో ఆందోళనకారులు శాంతించారు,మారిక సర్పంచ్ పోయిన పెంటమ్మ గెమ్మల బాబురావు, అప్పలనాయుడు వెంకట్రావు,అసు, కుమార్, శ్రీను పాత పోయిన రాము, దేముడు,,బుజ్జి శోభన్ బాబు రమేష్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా డివిజనల్ స్థాయి కోకో పోటీలు..



గజపతినగరం ,నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని గంగచొల్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం బొబ్బిలి డివిజన్ స్థాయి అండర్ బి14, అండర్ బి17 బాలుర మరియు బాలికల స్కూల్ గేమ్స్ కోకో పోటీలు ఉత్సాహంగా.. ఉల్లాసంగా జరిగాయి. జిల్లా కోకో సంఘం కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు చింత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. డివిజన్ స్థాయిలో గల ఏడు మండలాల జట్లు పాల్గొనగా, వారి మధ్య పోటీలు నిర్వ హించారు. అనంతరం వీరిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను డివిజన్ స్థాయి జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన ఈ జట్లు ఈనెల 5వ తేదీన విజ్జి స్టేడియంలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వెంకటనాయుడు, గ్రామ పెద్దలు కనకల పైడన్న, బోని సంగమయ్య, కనకల మురళి, గౌరీ, ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోపాడ బంగారురాజు, వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## పాఠశాలలు పరిశీలించిన లీగల్ సర్వీస్ ఆథార్టీ జిల్లా కార్యదర్శి



కురుపాం, నవంబర్3 ప్రభాతవార్త

స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల, ఏకలవ్య పాఠశాలలను లీగల్ సర్వీస్ ఆథార్టీ జిల్లా కార్యదర్శి కృష్ణ ప్రసాద్ కురుపాం కోర్టు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, మండల లీగల్ సర్వీస్ ఆథార్టీ చైర్మన్ జె.సౌమ్య జోస్ఫిన్స్ సోమవారం సందర్శించారు. ఎంపీడీఓ, డిప్యూటీ తశీల్దార్, ఎస్ఐ, వైద్యాధికారులు తడిరులు పాల్గున్నారు. కురుపాం కోర్టు ఆవరణలో న్యాయ అవగాహన సదస్సు వీరి ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయవాది బరాటం చంద్రమౌళి,కుమారస్వామి న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏరుని తలపిస్తున్న పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల



పాచిపెంట, నవంబర్3 ప్రభాతవార్త

గత కొద్దిరోజులుగా తుఫాన్ కారణంగా ఎగువన కురిసిన అధిక వర్షాలు వలన పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నీరు ఉధృతంగా ప్రవేశించి ఏరుని తలపించుతుంది. మొంత తుఫాన్ ప్రభావం వలన కళాశాల నుండి నీరు కుమ్మర గెడ్డ లో కలుస్తుంది. కళాశాల లోపల నీరు ఉండడం వలన విద్యాభ్యాసానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. కళాశాల ఆవరణ చుట్టూ ప్రహరీ ఉన్నప్పటికీ ఎగును కురుస్తున్న వర్షాలు వలన గత వారం రోజులుగా నీరు ఏర్లే పారుతుంది.

## ప్రజా వైద్యం ప్రజల హక్కుకు కోటి సంతకాల సేకరణ : మాజీ ఎమ్మెల్యే జోగారావు



బలిజిపేట నవంబర్ 3 ప్రభాతవార్త

బలిజపేట మండలం బస్టాండ్ ఆవరణంలో సోమవారం ఉదయం పార్వతిపురం మాజీ శాసనసభ్యులు కోటి సంతకాలు శాఖలో పాల్గొన్నారు. ప్రజా వైద్యము ప్రజల హక్కు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు బలిజపేట మండలం ప్రధాన కేంద్రంలో బస్టాండ్ వద్ద ఆయన సారధ్యములో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది కేవలము రెండు గంటల వ్యవధిలో వేల సంఖ్యలలో ప్రజలు వచ్చి సంతకాలు చేసి ప్రైవేటీకరణ ఉద్యమ నిర్ణయానికి వ్యతిరేకముగా నిరసన తెలిపారు జోగారావు మాట్లాడుతూ ప్రజా వైద్యము ప్రజల హక్కు వైద్య విద్యను వ్యాపారముగా మార్చే కోటమి కుట్రలను ప్రజాశక్తి బలముతో తిప్పికొడదాం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాలను నవంబర్ 25న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ కు సమర్పించనున్నారని తెలిపారు. మండల ఎంపీపీ గుడివాడ నాగమణి మరియు వైస్ ఎంపీపీ వెలితి సాయిరాం మరియు జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్ వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ మండల ఎంపీటీసీ సభ్యులు గ్రామ సర్పంచులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో గడువు దాటవద్దు...



**ప్రీ ఆడిట్ ఖచ్చితంగా జరగాలి -మండల ప్రత్యేకాధికారులు వారానికి నాలుగు సచివాలయాలు సందర్శించాలి : జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశం**

విజయనగరం, నవంబర్ 3 (ప్రభాతవార్త ప్రతినిధి)

పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీలను గఫువు లోపే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రెండు శాఖల వద్ద రెండు అర్జీలు గడువు దాటి ఉన్నాయని, పిజిఆర్ఎస్ అర్జీలు గడువు దాటకుండా చూడాలని అధికారుల కు సూచించారు. అర్జీదారులకు స్పీకింగ్ ఆర్డర్‌లో సమాధానాలు ఇవ్వాలని తెలిపారు. సోమవారం సాయంత్రం పిజిఆర్ఎస్ అర్జీల ఆడిట్‌పై ఆయన సమీక్షించారు. ప్రీ ఆడిట్‌లో ప్రవర్తనాపరమైన లోపాలు, పద్ధతిని అనుసరించే విధానంపై కలెక్టరేట్ కాల్ సెంటర్ నుండి ఆడిట్ టీమ్ అర్జీదారులతో మాట్లాడి ఫోన్ ద్వారా తెలుసుకుంటున్నామని, వారు చెప్పిన విషయాల్ని వాస్తవంగా నమోదు చేయాలని తెలిపారు. అసంతృప్తి శాతం ఎక్కువగా ఉన్న మండలాల తహశీల్దార్ల వద్ద నున్న అర్జీలను మండల ప్రత్యేకాధికారులు సమీక్షించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారులు వారంలో నాలుగు సచివాలయాలను సందర్శించాలని, అర్జీదారుల నుండి అందిన అర్జీలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారనే అంశాలను కూడా తనిఖీ చేయాలని తెలిపారు. వి.ఐ.పి ల నుండి అందే అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని, సరైన విధంగా పరిష్కరించాలని ఆదేశించారు.

**టెండర్ ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం, విజయనగరం జిల్లా
R.C.No. 42/2025 తే. 03-11-2025
వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం కార్యాలయమునకు అవసరమైన స్టేషనరీ సామానులు మరియు ప్రింటింగ్ మెటీరియల్ 2025-26 సం॥నకు సరఫరా చేయుటకు Shield Tender లు తేది. 04-11-2025 నుండి 12-11-2025 మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు స్వీకరించి అదే రోజు అనగా తేది. 12-11-2025 సాయంత్రం 4గంటలకు హాజరైన టెండర్‌దారుల లేదా వారి ప్రజాప్రతినిధుల సమక్షములో Shield Tender లు తెరవబడును. గడువు తేది తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. తేది 12-11-2025 లోపు షెడ్యూల్స్ కొరకు దరఖాస్తు చేయుగోరు అర్జీదారులకు తేది 12-11-2025 ను॥ 12గం॥ల వరకు షెడ్యూల్స్ సరఫరా చేయబడును. షెడ్యూలు ఒక్కంటికి రూ. 50/- చొప్పున చెల్లించి షెడ్యూలు పొందవలెను. టెండర్‌ను రద్దు పరుచుటకు గాని లేదా Re - Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం కార్యాలయము ఆఫీస్ పనివేళలయందు సంప్రదించగలరు.
సం/- కార్యదర్శి,
వ్యవసాయ మార్కెట్ కమిటీ, గజపతినగరం

శ్రీకాకుళం వార్త



## కాశీబుగ్గ దుర్ఘటన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



కవిటి, నవంబర్ 3 ప్రభాతవార్త
కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా గుడ్డిపద్ర గ్రామానికి చెందిన రంగాల రూప కుటుంబాన్ని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ సోమవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే అశోక్ ప్రభుత్వం తరపున రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఘటన బాధాకరమైందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో చీకటిపేట ఎమ్మెల్యే సతీమణి మీనా దయాన్ సుమంత్ రాయ్, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ దాసరి రాజు, కవిటి మండల తహసిల్దార్ మురళి పట్నాయక్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ



కంచిలి, నవంబర్ 3 ప్రభాతవార్త
కంచిలి మండలం జాడుపూడి, పెద్దకొజ్జిరియా, చిన్నకొజ్జిరియా, కత్తివరం, అంపురం, మఖరాంపురం, పెద్ద శ్రీరాంపురం పంచాయతీలలో వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, దేవదాస్‌రెడ్డి ఎంపిపి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ దుర్గాసి ధర్మారావు, ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బెందాళం శోభన్ బాబు, యువజన అధ్యక్షులు మడ్డు అభి యాదవ్, రత్నాల సారధి చౌదరి, మునకాల వీరాస్వామి, స్థానిక సర్పంచ్‌లు, సర్పంచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కూటమితోనే సాధ్యం



మెళియాపుట్టి, నవంబర్ 3 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా చాపరలో నిర్మించిన నూతన కేజీబీవీ పాఠశాల వసతి గృహ ప్రారంభ కార్యక్రమాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందంజలో ఉందని, ప్రజలకు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పన సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, జెసి ఫార్మాద్ అహ్మద్ ఖాన్, ఐటిడిఏ పీఓ, టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వంతో బాధిత కుటుంబానికి అండ

### రూ.5లక్షల చెక్కును అందించిన ఎంపీ 'కలిశెట్టి'



రణస్థలం, నవంబర్ 3 ప్రభాతవార్త :
దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. రణస్థలం మండలంలో వేల్పురాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలి సింహాచలం ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయాన్ని గ్రామ నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎంపీ వెంటనే పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు మెచ్చి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేవలం 100 రూపాయలతో సభ్యత్వాన్ని పొందారన్నారు. ఒకేసారి కోటి మందికి బీమా క్లెయిమ్ చేసిన ఘనత జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్‌దని అన్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లెంక శ్యామ్, ఉమ్మడి సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీనాయిడు, సర్పంచ్ బాలి శ్రీను, బాలి రామునాయుడు, బాలి సత్యనారాయణ, కోట్ల ఈశ్వరరావు, తాతినాయిడు, రామ్మూర్తి, గోవిందా, కోటి, నారాయణరావు,రమణ, టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై కఠిన చర్యలు... 36 మందిపై బైండోవర్ కేసులు




రాజాం, నవంబర్ 3 ప్రభాతవార్త:
అక్రమ మద్యం అమ్మకాలను నియంత్రించే చర్యలలో భాగంగా, రాజాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గతంలో అనధికార మద్యం అమ్మకాలు (బెల్ట్ షాపులు) నిర్వహిస్తూ పట్టుబడిన 18 మంది పాత నేరస్తులను బిఎన్ఎస్ఎస్ చట్టం 2023 లోని సెక్షన్ 129 కింద, నేరయుతంగాలో భాగంగా 18 మంది అనుమానిత వ్యక్తులను బిఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 128 కింద సోమవారం వంగర మరియు సంతకవిటి తహసిల్దార్లు మరియు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేయడమైనది. ఈ బైండోవర్ ప్రక్రియలో ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల అపరాధ రుసుం పూచీకత్తుపై ఒక సంవత్సర కాలవ్యవధికి బైండోవర్ చేయడమైనది. ఈ సందర్భంగా, రాజాం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ, బెల్ట్ షాపులు నిర్వహించడం అనేది చట్టరీత్యా నేరమని భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కోవెల జంక్షన్‌లో మురికి నీరుని పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో

### భవనం యజమానికి నోటీసులు

వార్త ప్రభావం



సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త :
సంతబొమ్మాళి మండల కేంద్రం కోవెల జంక్షన్‌లో రహదారి పైకి మురుగు నీరు రావడంపై సంత బొమ్మాళి డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. పవిత్ర ఆలయాల సముదాయం వద్ద జ్యోతి భా పూలే పాఠశాల నుంచి మురుగు నీరు రహదారి పైకి రావడం దుర్గంధం వెదజల్లుతుందంటూ వార్త దినపత్రికలో 'రహదారి పైకి మురుగునీరు...పట్టించు కోని అధికారులు' అనే శీర్షికతో శనివారం వార్త వెలువడిన విషయం తెలిసిందే. దీనిపై డిప్యూటీ ఎంపీడీఓ స్పందించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బందికి, భవనం యజమానికి నోటీసులు ఇచ్చామన్నారు. రహదారి పైకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని వారికి చెప్పామని తెలిపారు.

## పేదల కడుపు కొడుతూ వైకాపా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసింది



కోటబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త:
పేదల కడుపు కొడుతూ అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. కోట బొమ్మాళి మండల కేంద్రంలో సోమవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేకపోయినా స్థానిక శాసనసభ్యులు, దాతల సహకారంతో పేదలకు అన్నం పెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వాలు మారిన పేదలకు ఉపయోగపడే పథకాలు కొనసాగించాలని అన్నారు. గత ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించి అన్నా క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకాలలో అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభానికి సంతకం చేశారని విషయాన్ని గుర్తు చేశారు. 2014-2019 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన అన్న క్యాంటీన్లను గత వైకాపా ప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసింది. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. పేదోడికి మళ్లీ పట్టెడన్నం అందిస్తోంది. 207 క్యాంటీన్ల ప్రారంభించామని చెప్పారు. నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి మండల కేంద్రంలో రూ.39 లక్షల జిల్లా సహకార బ్యాంకు నూతన భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రాథమిక పరపతి సంఘాలు, సెంట్రల్ బ్యాంకులను కంప్యూటీకరణ చేశామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కో ఆపరేటివ్ సొసైటీ నిర్వహణ ఇష్టానుసారంగా నిర్వర్తించారని వారిపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, దేశం నేతలు బోయిన గోవిందరాజులు, రమేష్, పూజారి శైలజ, బాగాది శేషగిరి, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

## ఐటిడిఏ గ్రీవెన్స్‌కు 123 వినతులు



సీతంపేట, నవంబర్ 3 ప్రభాతవార్త
సీతంపేట ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు 123 వినతలు వచ్చినట్లు ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ స్పష్టం చేశారు.కొత్తగూడ గ్రామానికి చెందిన ఆరిక రమణమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని టిటుకుపాయి గ్రామానికి చెందిన శ్యామలరావు వరద గోడ నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. గేదెలగూడ గ్రామానికి చెందిన బిడ్డిక సలోమి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఈఈ రమాదేవి, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమా సోమలింగేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు



సరుబుజ్జిలి, నవంబర్ 3 ప్రభాతవార్త
మండలంలో సరుబుజ్జిలి గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ ఉమా సోమలింగేశ్వర ఆలయంలో కార్తీకమాసం రెండవ సోమవారం శివారాధనకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు పోటెత్తడంతో కొద్ది రోజుల క్రితం కాశీబుగ్గలో జరిగిన ఘటనను అనుసరించి ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా రద్దీగా ఉన్న భక్తులను గ్రామస్తులు క్రమబద్ధీకరించి వరుసగా తొక్కిసలాట లేకుండా పూజలకు పంపించారు. భక్తులతో సాఫీగా శివారాధనలు అర్చకులు లోకనాథం జరిపించారు. గ్రామస్తులు భక్తులకు ఎలాంటి తొక్కిసలాట చేయకుండా ప్రాధేయపడి వరుస క్రమంలో పంపించారు. సాయంత్రం అర్చకుల సమక్షంలో దీపారాధన, తెప్పోత్సవాలు, ఆకాశ దీపాలు కార్యక్రమం జరిపించారు. తదానంతరం శివాలయంలో ఎండ అప్పలనాయుడుచే కార్తీక పురాణ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో అధికంగా భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషించాలి.. ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ 'కూన'




ఆముదలవలస, నవంబర్ 3 ప్రభాతవార్త:
రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషించాలని ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని విద్యుత్ సౌదా భవనంలో ఏపీ ట్రాన్స్‌కో విభాగం వార్షిక నివేదికపై సోమవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ, ఉత్పత్తి, ప్రసారం రంగాల్లో మరింత సామర్థ్యంతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంస్థ ఆదాయ వ్యయాల సమతుల్యతపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమీక్షలో ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు, పియుసి కమిటీ సభ్యులు, ఆర్థిక విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ ప్రాజెక్టుల పురోగతి, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పనితీరు, నిర్వహణ వ్యయాలు, ఆదాయ వృద్ధి వ్యూహాలపై ఛైర్మన్ రవికుమార్ అధికారులతో చర్చించారు.

## హరనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



కోటబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త:
కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా కోటబొమ్మాళి మండలంలోని శివాలయాల్లో భక్తులు ఓంకారం, హరనామస్మరణతో మార్మోగాయి. స్థానిక ఉమా మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున 3 గంటల నుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు రద్దీని చూసి ఆలయ కార్య నిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్తపేటలో గల శివకేశవ పంచాయతన క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు బి.గౌరీశంకరశర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అలాగే జర్జంగి, యలమంచిలి ఉన్న శివాలయాల్లో రెండో సోమవారం సందర్భంగా భక్తులతో రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అలాగే సుబ్బరావుపేట, చవితిపేట, చిట్టేవలస, దంత, లఖందిడ్డి, కురుడు, హరిశ్చంద్రపురం తదితర గ్రామాల్లో గల శివాలయాల్లో భక్తులు అభిషేక పూజలతో శివనామస్మరణ చేశారు.

## కూటమి పాలనలోనే రజకుల అభివృద్ధి సాధ్యం



రణస్థలం, నవంబర్ 3 ప్రభాతవార్త :
విజయవాడ బీసీ భవన్‌లో సోమవారం రాష్ట్ర బీసీ మంత్రి సవిత ఆదరణ-3 పై వివిధ రకాల కార్పొరేషన్ ఛైర్మన్లు,డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రజక కార్పొరేషన్ ఛైర్మన్ సావిత్రి, డైరెక్టర్లు గురజాపు రాము, మధు, గణేష్, చంద్ర, సతీష్, రామ కృష్ణ, మెంతారావు, సూర్యారావు, పల్లపరావు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు ఆదరణ3 కి ప్రభుత్వం రూ.1000 కోట్లు నిధి ఏర్పాటు చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 5న సీతంపేటలో శ్రీనివాస కళ్యాణోత్సవం

సీతంపేట, నవంబర్ 3 ప్రభాతవార్త
తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 5న శ్రీనివాస కల్యాణోత్సవం సీతంపేట ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల ఈ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తి పారవశ్యంతో, వైభవంగా జరగబోవు శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆలయ నిర్వాకులు కోరారు.

## రైతులకు ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలి



కోటబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త:
రైతులకు ప్రయోజనం చేకూరేలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి పీఏసీఎస్ ఛైర్మన్ వెలమల విజయలక్ష్మి, సభ్యులు సాసుమంతు ఆనందరావు, సకాలభక్తులు రాంకుమార్‌లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం :

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతలు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా అధికారులు పని చేయాలని సూచించారు.

## నిరుపేద విద్యార్థులకు వి ఫర్ నీడి సంస్థ ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త



టెక్కలి మండలం అక్కవరం గ్రామానికి చెందిన మురపాల భవాని డిగ్రీ ప్రథమ సంవత్సరం, తమ్ముడు దుర్గాప్రసాద్ ఇంటర్ చదువుతున్నాడు. చిన్నతనంలోనే తండ్రికి దూరం అయ్యారు. తల్లి సిమెంట్ పనికి వెళ్లి వస్తుండగా ఇటీవల సంతబొమ్మాళి మండలం వడ్డీవాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయింది. తల్లితండ్రులకు దూరమైన పిల్లలు ఇప్పుడు ఒంటరిగా ఉన్నారు. ఒకవైపు చదువు, మరోవైపు ఎలా బ్రతకాలో ఇబ్బందిపడుతున్నారు. విషయం తెలుసుకున్న అమెరికాకు చెందిన వి ఫర్ నీడి సంస్థ 15,000 రూపాయలు వారి చదువుల కొరకు ఆర్థిక సహాయం చేసింది. ఈ మొత్తాన్ని మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టార్ మరియు ఆర్థిక కార్యదర్శి ఇప్పిలి అప్పన్న అందించారు.

## శ్రీముఖ లింగేశ్వర స్వామి దర్శనములు సందర్శన




జలుమూరు, నవంబర్ 3 ప్రభాతవార్త:
దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని శ్రీకాకుళం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ సోమవారం క్యూలైన్‌లో ఉన్న భక్తులకు దర్శనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈవో టి.ఏడుకొండలు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా వేకువజాము నుంచే వంశధార నదీ తీరంలో భక్తులు స్నానలు చేసి మూడు గంటలకే ఆలయంలో క్యూలైన్‌లో దర్శనం గురించి నిలబడ్డారు. విశాఖపట్నం చెందిన కొత్తూరు ప్రసాదరావు రమాదేవి దంపతులు సుమారు ఎనిమిది వందలకు పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణను కల్పించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా సేవలు అందించారు. త్రాగునీరు కూడా భక్తులకు సరఫరా చేశారు. భక్తులకు ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు విషయంలో స్థానిక ఎస్సై అశోక్ బాబు పర్యవేక్షణలో సుమారు 60 మందికి పైగా తమ సేవలను అందించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోరిక మేరకు పులిహోర ప్రసాదంను ఆన్లైన్ ద్వారా ఎక్కడ తీసుకున్న వారికి అందుబాటులో ఉంచారు. ఈవో ఆధ్వర్యంలో నాణ్యత విషయంలో పరిశీలిస్తున్నారు. స్వామివారి సేవా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ తర్ర బలరాం, యోగేశ్వరరావు, సత్యసాయి సేవా సమితి వారు, అచ్యుతాపురం వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, సిబ్బంది వైద్యం విషయంలో భక్తులకు అందుబాటులో ఉన్నారు.

## శివాలయాలలో పోటెత్తిన భక్తులు

### పోలీసులు బందోబస్త్ నడుమ ప్రశాంతంగా దర్శనాలు



సంతబొమ్మాళి, నవంబర్ 3 ప్రభాతవార్త
కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. హరహర మహాదేవ శంభో శివశంకరా అంటూ శైవ క్షేత్రాలు మార్మోగాయి. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో వేకువ జాము నుంచి శివునికి పూజలు ప్రారంభమయ్యాయి. భక్తి శ్రద్ధలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం ఆధ్వర్యంలో పోలీసులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా దర్శనాలు జరిగాయి. అలాగే కాపుగోదాయవలస శివసన్నిధి ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగం, శివకోటి శివ లింగ, శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వరస్వామి ఆలయంలో, నౌపడ, బోరుభద్ర, డిజి పురం, కొల్లిపాడు, ఎన్.జగన్నాథపురం, వల్లేవలస, వడ్డివాడ తదితర గ్రామాల్లో శివాలయాలలో విశేష పూజలు నిర్వహించారు. మొదటి సోమవారం రోజున మండలం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు రావివలస తరలి వెళ్లి ఎండల మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు.

## కామేశ్వరరావు మాస్టార్ సేవలు వెల కట్టలేనివి



ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త
స్థానిక సురంగిరాజా హైస్కూల్‌లో 1977-84 మధ్య కాలంలో పని చేసిన ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్. కామేశ్వరరావు మాస్టారి సేవలు వెలకట్టలేనివని ఆయన పూర్వ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కామేశ్వరరావు మాస్టారి సంతాపసభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగి శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఢిల్లీరావు, మోహనరావు, వెంకటరావు, ధనుంజయ, పద్మనాభం, హెచ్ఎం కె.సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా చంద్రశేఖరస్వామి ఆలయ తిరువీధి

ఇచ్ఛాపురం, నవంబర్ 3 ప్రభాతవార్త
స్థానిక 6వ వార్డు గిలాయివీధి చంద్రశేఖరస్వామి ఆలయం తిరువీధి కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్తీకమాసం సందర్భంగా నందిపై శివపార్వతులను ఊరేగించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ గాలికి... వైద్య కళాశాలలు ప్రైవేట్‌కు...

### కూటమి ప్రభుత్వంపై రెడ్డి శాంతి ఫైర్



కొత్తూరు, నవంబర్ 3 ప్రభాతవార్త
రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలను ప్రైవేటుపరం చేయడం, కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయకపోవడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో కొత్తూరు మండలంలోని బలద, కడుమ గ్రామాలలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ రంగ వైద్య సేవలను ప్రైవేటుపరం చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రులను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించడం పేద, మధ్యతరగతి ప్రజలపై పెను భారం మోపుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు పేదల ఆస్తి. వాటిని ప్రైవేటుపరం చేస్తే నాణ్యమైన వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండదు. వైద్య విద్య కూడా ధనవంతులకే పరిమితం అవుతుంది. పేదలకు ఆరోగ్య భద్రత లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. అలాగే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయని, వాటి అమలులో జాప్యం ఎందుకు జరుగుతోందని వైసీపీ నాయకులు నిలదీశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం పనిచేస్తోందని తీవ్రంగా ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ కేసులు, అధికార దుర్వినియోగం రాష్ట్రంలో సాధారణమైపోయాయని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే రాజకీయ ప్రత్యర్థులపై దాడులు, వేధింపులు పెరిగాయి. చట్టానికి బదులు, వ్యక్తిగత కక్షలకు సంబంధించిన రెడ్ బుక్‌తో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం అని రెడ్డి శాంతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గండివలస ఆనంద్, సారిపిల్లి ప్రసాద్, చింతాడ సూర్యనారాయణ, మఠం పూర్ణ వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 15 రోజులకే మరమ్మతులకు గురైన సెంట్రల్ లైటింగ్



వీరఘట్టం, నవంబర్ 3 ప్రభాతవార్త:
మండల కేంద్రం వీరఘట్టంలో ఎంతో సుందరంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన 15 రోజులుకే మరమ్మతులు గురైంది. మండల ప్రజల చిరకాల వాంఛ అయిన సెంట్రల్ లైటింగ్ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సుడా ఛైర్మన్ కోరికాన రవికుమార్‌ల పుణ్యమా అంటూ వాటిని ఏర్పాటు చేశారు. వీరు సెంట్రల్ లైటింగ్‌ని గత నెల 17వ తేదీన ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. అయితే అంబేద్కర్ జంక్షన్ సమీపంలో రెండు స్తంభాలకు మరమ్మతులు గురై లైటింగ్ వెలగడం లేదు. దీంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులకే మరమ్మత్తులా అంటూ ప్రజలు నోరెల్ల పెడుతున్నారు. ఇదిలా ఉండగా మెయిన్ రోడ్ మలుపుల వద్ద లైటింగ్ లేకపోవడంతో చీకటి మయంతో ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అగ్రహారం వీధికి వెళ్లే జంక్షన్‌లోనూ, మండల కేంద్రం వీరఘట్టానికి అత్యంత పెద్ద జంక్షన్ అయిన అంబేద్కర్ కూడలి వద్ద అలాగే కొట్టుగుమడ గ్రామానికి వెళ్లే జంక్షన్ మలుపు వద్ద విద్యుత్తు లైట్లు లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిమయమై ఇటు పాదచారులు అటు వాహనదారులు పలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఎంతో రద్దీగా ఉండే ఈ మలుపులు వద్ద సరైన విద్యుత్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే, సుడా ఛైర్మన్, పంచాయతీ అధికా రులు దృష్టి సారించి మంచి కాంతులతో విద్యుత్తులైట్లును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

4-11 pg 9.qxd:4-11 pg 9.qxd 1/1/02 6:02 AM Page 1



## మహిళా డాక్టర్లే మేలు !



వివిధ కారణాలతో అత్యవసర సేవల కోసం హాస్పిటల్‌లో చేరిన 7.5లక్షల మందికి డేటాను పరిశీలించారు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు. ఫిజీషియన్లుగా మహిళలు ఉంటే. పేషెంట్లు చనిపోవడం, తిరిగి హాస్పిటల్‌లో చేరడం లాంటివాటికి ఆస్కారం తక్కువని పేర్కొన్నారు. ఇది మహిళ లూ, పురుషులూ ఇద్దరి విషయం లోనూ వాస్తవమని తేలింది. మహిళా పేషెంట్ల విషయంలో ఇంకాస్త మెరుగైన ఫలితాలున్నా యట. డాక్టర్ల జెండర్ ఎందుకు వైద్య నిపుణులు కచ్చితంగా చెప్పకపోయినా, మహిళా వైద్యులు మహిళా పేషెంట్లతో బాగా మాట్లాడి వివరాలు ఎక్కువగా తెలుసుకుంటారనీ, దీనివల్ల వ్యాధి నిర్ధారణ, మెరుగ్గా ఉంటాయనే అంచనాకు వచ్చారు. □

## అటుకుల జంతికలు



**కావాల్సినవి :** బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం- టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూన్, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** అటుకుల్లో నీళ్లు పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి, అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు. ★

## మహిళా ప్రపంచ కప్ స్వప్నసాకారం



**ఎత్తు తక్కువ, బక్క పలచని శరీరం. కానీ ఇంట్లో క్రీడల వాతావరణం, పొరుగింట్లో సచిన్ నివాసం... దానితో తన బలహీనతల గురించి కాకుండా క్రికెటర్ కావడం గురించి బలంగా ..ఆలోచించింది జెమీమా రోడ్రిగ్స్. తన అసాధారణ బ్యాటింగ్ టీమ్ ఇండియాను ప్రపంచ కప్ స్వప్నం నెరవేరింది. మీమా... తన కెరియర్, ఇష్టాలు, అలవాట్ల గురించి ఏం చెబుతుందంటే..**

చిన్నప్పుడు క్రికెట్‌తో పాటు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ ఆడేదాన్ని. 11 ఏళ్లకే హాకీలో మహారాష్ట్ర అండర్17కి ఎంపికయ్యా. క్రికెట్‌లో వెస్ట్‌జోన్ అండర్ 17కి ఆడాను. ఏదో ఒకటి వక్త్రామే అన్నప్పుడు... క్రికెట్‌లో ఒక అడుగు ముందున్నానని హాకీని వదిలేశా. అది కష్టమైన నిర్ణయమే. భిన్న క్రీడల నేపథ్యం నన్ను శారీరకంగా, మానసికంగా దృఢం చేశాయి. ఏ జట్టులోకి వెళ్లినా అందరిలోకి నేనే చిన్నదాన్ని. అందరూ నన్నొక బేబీలా చూసేవారు. ఆటేదైనా దేశానికి ఆడాలనే



లక్ష్యంతోనే ఉండేదాన్ని. ఇప్పటికీ హాకీలోనూ దేశానికి ప్రాధాన్యం వహించాలని ఉంది. అన్నయ్యలతో కలిసి క్రికెట్ చూసేదాన్ని. అలా సచిన్ తెందూల్కర్ ఆటను చూస్తూ పెరిగా. ముంబయిలో సచిన్ ఇంటి వెనకాలే మా ఫ్లాట్ 2011 ప్రపంచకప్ గెలిచిన తర్వాత మా వీధిలో ఆయన్ని చూసేందుకు పెద్ద మొత్తంలో అభిమానులు ఇచ్చారు. నేను మా బాల్కనీ నుంచి చూశా. రోహిత్ శర్మ. మిథాలీ రాజ్‌లకు అభిమానిని. ఇతర క్రీడాకారుల్లో పివి సింధు ఇష్టం.

**స్మృతి అక్కలాంటిది:** ఎప్పుడూ అండగా మనకు ఉండే ఒక వ్యక్తి అవసరం. నా విషయంలో ఆమె స్మృతి మంధాన. మంచి స్నేహితురాలు. తననో అక్కలాగా. నేను తుంటరి పనులు చేస్తే హెచ్చరిస్తుంది. ఆమె భుజంమీద తలపెట్టి ఏడ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. అరుంధతి (రెడ్డి) కూడా మంచి స్నేహితురాలు.

**అవకాశాలకు సిద్ధం:** టీమ్ నుంచి తప్పించుకున్నప్పుడు కుంగిపోకూడదని ఓ సందర్భంలో సచిన్ చెప్పాడు. అవకాశం రావాలంటే ఏం చేస్తావో అది చెయ్యి. మైదానంలో అడుగుపెట్టి బ్యాటింగ్ ప్రాక్టీసు, రన్నింగ్... ఇలా ఏదో ఒకటి చెయ్యి అంటూ సూచించారు. రోహిత్ భామిని అడిగితే... తర్వాత నిల్వ దక్కించుకోవడానికి, దాన్ని సద్వినియోగం చూడాలి' అని సలహాలు పాటిస్తా. క్రికెట్‌లో నా ప్రదర్శన, ప్రతిభ పరంగా ఇప్పటిదాకా 8085 శాతానికే చేరుకున్నా. త్వరలోనే 100 శాతానికి చేరుకుంటా.

**డబ్ల్యూపీఎల్:** మనదేశంలో మహిళల క్రికెట్ లీగ్(డబ్ల్యూపీఎల్) రావడం... ఎంతో సంతృప్తినిచ్చింది. ఐపీఎల్ వచ్చినప్పట్నుంచీ దీని గురించి చర్చ నడుస్తోంది. మేం టీమ్‌లో ఉండగా డబ్ల్యూపీఎల్ రావడం గొప్ప విషయం. ఇది ఎంతోమంది కల. ఫ్రీగా ఆడటానికైనా రెడీ, అన్నట్లుగా ఉండేది మాకు. లీగ్కు స్పందన కూడా అద్భుతం.

**గిటార్ ఉండాల్సిందే:** ఆటవిడుపు కోసం గిటార్ వాయిస్తా. సంగీతం వింటా. నాతోపాటు ప్రతి పర్యటనకు ఒక చిన్న గిటార్ తీసుకువెళ్తా. తీరిక దొరికినప్పుడు దాన్ని ప్లే చేస్తూ ఫ్రెండ్స్‌లో కాలక్షేపం చేస్తా.

**షవర్మ తినాల్సిందే:** మ్యాచ్‌కు ముందు చీజ్ ఆమ్లెట్, జ్యూస్లు తీసుకుంటా. నేను ఎక్కువగా పర్యటనల్లో ఉంటా. ఇంట్లో ఉంటే బాంద్రాలోని కార్టర్ రోడ్‌లో షవర్మ తినడానికి అన్నయ్యలు, కాజిన్స్‌తో వెళ్తారు.

నా కళ సాకారం అయినందుకు సంతోషగా ఉంది. □

## బిల్వంతో శివపూజ

'త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం త్రియాయుధం త్రిజన్మ పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణం" అంటూ మహా దేవుడిని పూజిస్తారు. ఈ త్రిదళ బిల్వ పత్రంలో కుడివైపు విష్ణువు, ఎడమవైపు బ్రహ్మ, మధ్యలో శివుడు కొలువై ఉంటారట. హిందూ ధర్మంలో బిల్వ పత్రానికి అత్యంత విశిష్ట స్థానం ఉంది. దీనిని మారేడు దళం అని కూడా అంటారు. బిల్వపత్రం మహాదేవుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. సాధారణంగా ప్రతి శివాలయంలో బిల్వ వృక్షం ఉంటుంది. వ్యాస మహర్షి రచించిన శివమహాపురాణం ప్రకారం కార్తికమాసంలో బిల్వ దళంతో శివుని అర్చిస్తే మూడు జన్మల్లో చేసిన పాప దోషాలు తొలగిపోతాయని తెలుస్తోంది. యుద్ధంలో గెలవడానికి ఆయుధాలు ఎంత అవసరమో, పాపాలను తొలగించుకోవడానికి బిల్వ దళంతో శివారాధన చేయడం కూడా అంతే ముఖ్యం. పరమశివునికి ప్రీతికరమైన బిల్వ వృక్షానికి ఎంతో విశిష్టత ఉంది. సాధారణంగా అన్ని వృక్షాలు మొదట పువ్వు పూచి, తర్వాత అది కాయగా మరుతుంది. కానీ బిల్వ వృక్షం మాత్రం మొదట కాయగానే మనకు కనిపిస్తుంది. హిందూ సంప్రదాయం ప్రకారం కాడ లేని పుష్పాలు, కాయలు, ఆకులు మాత్రమే దేవుని పూజలో ఉపయోగిస్తాం. కానీ బిల్వ దళాలను మాత్రం కాడ తోనే బిల్వ వృక్షం నుంచి సేకరించి శివున్ని ఆరాధిస్తే శుభ ఫలితాలు అందు తాయని శివ పురాణం ద్వారా తెలుస్తోంది. కోటికన్యా మహాదానం ఏకబిల్వం శివార్పణమ్ సాధారణంగా పూలు కానీ, ఆకులు కానీ ఎండితే పూజకు పనికిరావు కానీ మారేడు దళం ఆకులు ఎండినా కూడా పూజకు ఉపయోగి స్తారు. కోటి ఏనుగుల దాన ఫలం, నూరు యజ్ఞాల ఫలం, కోటి కన్యాదానాల వల్ల కలిగే ఫలం ఒక్క బిల్వపత్రం శివపూజకు సమర్పించడం వల్ల లభిస్తుందని శాస్త్రవచనం.

## బఫే ల్యాడర్

కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు. కూర, చారు, పచ్చడి, రసం.. ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు.. అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయనుకోండి. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందించే 'బఫే ల్యాడర్'. ఇందులో అన్నం, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫూట్స్ ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు.. అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా.. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

## వాల్‌నట్స్‌తో ఆరోగ్య రక్షణ

గింజధాన్యాలతో చాలా లాభాలుంటాయని తెలుసుకదా! వాటిలో వాల్నట్స్ మహిళల ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుంది. ఎలాగంటే.. వీటిలో వృక్ష ఆధార ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు. అధిక మోతాదులో ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు. బరువు నియంత్రణకూ సాయపడతాయి.



◆ క్యాన్సర్ నిరోధంలో వీటి కీలక పాత్ర. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ ముప్పును నిలువరిస్తుంది.

◆.వాల్నాట్స్ ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మ పోషకాలు.. శరీరంలోని అతి పెద్ద అవయవమైన చర్మ ఆరోగ్యానికి సాయపడతాయి.

◆.ఆఫీసులో, ఇంటి దగ్గర రెండు షిఫ్టుల్లో పనిచేసే మహిళలకు నిద్ర తక్కువ. దీనికి నిద్రలేమి సమస్య తోడైతే ప్రమాదం. నిద్ర సరిగ్గా పట్టనివాళ్లు వాల్నట్ను రాత్రి భోజనం తర్వాత స్నాక్స్‌గా తీసుకుంటే సులభంగా నిద్రలోకి జారుకుని, హాయిగా నిద్రపోతారు.

◆ జీర్ణ వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోతే, ఆ ప్రభావం ఆరోగ్యంపైన పడుతుంది. ముఖ్యంగా మహిళల్లో ఇది సంతాన సాఫల్యతపైన ప్రభావం చూపుతుంది. వాల్నట్స్ జీర్ణవ్యవస్థకు కారణంగా ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. □

## అపూర్వ స్నేహాబంధం



బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో 1975 లో నారాయణ్‌గూడ రెడ్డి కాలేజీలో చదువుకున్న స్నేహితులు రాధ 70వ పుట్టిన రోజు సందర్భంగా కలుసుకున్న శశి,ఉమా శశి, అనురాధ మరియు మోహిలరాణిలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## తెర

## 'ఆంధ్ర కింగ్ తాలూకా' షూటింగ్ పూర్తి



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన ప్రమోషనల్ మెటీరియల్‌తో ఈ సినిమా భారీ బజ్‌ను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్, పాటలు, టీజర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ఉత్సాహాన్ని పెంచింది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. చివరి పాట చిత్రీకరణతో సినిమా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో హైదరాబాద్‌లోని సెట్‌లో రామ్, భాగ్యశ్రీ బోర్సే పై దీనిని చిత్రీకరించారు.

ఈ సందర్భంగా హీరో రామ్ ఒక స్పెషల్ నోట్ షేర్ చేశారు. షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా. మనమందరం గర్వపడే సినిమా..! నా కెరీర్‌లో ఈ అందమైన సినిమా ఇచ్చిన మహేష్ కి ధన్యవాదాలు. నవంబర్ 28న ఆంధ్ర కింగ్ తాలూకా మీ ముందుకు వస్తోంది. ఇప్పుడు సినిమా టీమ్ మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషనల్ క్యాంపైన్‌పై ఫోకస్ చేస్తోంది. రామ్‌తో పాటు మొత్తం టీం ఈ చిత్రం కోసం చాలా ఉత్సాహంగా పనిచేశారు. కొన్ని సన్నివేశాలు చిత్రీకరించడానికి చాలానే సవాళ్లు ఎదురైనా, వారు ఆ ప్రాసెస్ ఆస్వాదించారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్‌స్టార్‌గా కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్ మెర్విన్ సంగీతం అందిస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు.

'ఆంధ్ర కింగ్ తాలూకా' నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: మహేష్‌బాబు నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రొడక్షన్ హౌస్: మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్ గిసిరీస్ ఫిలిమ్స్ సిఇఒ: చెర్రీ, సంగీతం: వివేక్ , మెర్విన్ సినిమాటోగ్రఫీ: సిద్ధార్థనుని, ఎడిటర్: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరితుమ్మల, పిఆర్ఓ: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



కృతిశెట్టి

## మోస్ట్ స్టైలిష్ క్లైమాక్స్ ఫైట్ 'మన శంకర వరప్రసాద్ గారు'



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేష్ ఇటీవలే ఈ సెట్ లో జాయిన్ అయ్యారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈరోజు నుండి చిరంజీవి గారు, ఫైటర్స్ బృందం పాల్గొనే స్టైలిష్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను హైదరాబాద్‌లో చిత్రీకరించడం ప్రారంభించారు. ఇది ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా విజువల్‌గా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో ప్రతి సన్నివేశం గ్రాండ్ గా రూపొందుతోంది. చిరంజీవి గారి చరిష్మా, గ్రేస్, అనిల్ రావిపూడి టచ్ కలిసిన ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం చిత్ర నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వి.టి.వి. గణేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సమకూర్చిన ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ సమీర్ రెడ్డి, ఎడిటింగ్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్షన్ ఏ.ఎస్. ప్రకాష్. ఎస్.కృష్ణ, జి.ఆది నారాయణ సహరచయితలు. ఎస్.కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ప్రేక్షకులు ముందుకు రానుంది.


## 'ది గర్ల్ ఫ్రెండ్'



రాహుల్

ఈ సినిమాలో విక్రమ్ క్యారెక్టర్ ఎలా ఉండాలో దర్శకుడు రాహుల్ కు పూర్తి క్లారిటీ ఉంది. విక్రమ్ ఎలా ఉంటాడు, అతని బాడీ లాంగ్వేజ్ ఏంటి, ఎలా మాట్లాడుతాడు అనేది రాహుల్ వివరంగా చెప్పేవారు. ఆయనకు ఉన్న క్లారిటీ వల్ల విక్రమ్ క్యారెక్టర్‌ను పర్ ఫార్మ్ చేయడం నాకు ఈజీ అయ్యింది. అనేక లేయర్స్ ఉన్న ఈ పాత్ర కోసం చాలా ప్రిపేర్ అయ్యాను. విక్రమ్ క్యారెక్టర్ లో ఏదో నెగిటివ్ ఉంది, ఇతను టాక్సిక్ బాయ్ ఫ్రెండ్ అనే ఇంప్రెషన్ ట్రైలర్ రిలీజ్ తర్వాత అందరిలో కలుగుతోంది. అయితే విక్రమ్ నెగిటివ్ క్యారెక్టర్ అనేది ఎప్పుడూ ఫీల్ కావొద్దని రాహుల్ చెప్పేవారు. నేను స్టేజ్, ఫిలిం స్కూల్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చాను కాబట్టి ఈ పాత్రకు ఎలా సన్నద్ధమవ్వాలో అలా అయ్యాను. ఏ సినిమా చేసినా స్క్రిప్ట్ నాకు పర్సనల్ గా నచ్చాలని భావిస్తా. ఇప్పటిదాకా మనం ఒక తరహాలో సాగే ప్రేమ కథా చిత్రాల్ని చూసి ఉంటాం. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రేమ కథని మరో కోణంలో చూపిస్తుంది. మనం ఎంటర్ టైన్ మెంట్ కోసం సినిమాలు చూస్తుంటాం. కానీ కొన్ని సినిమాల్లోని ఫీల్ మనతో పాటే క్యారీ అవుతుంది. మనం ఆ సినిమా నుంచి ఏదో ఒకటి తీసుకెళ్తాం. అలాంటి సినిమా ఇది. లార్జర్ దేన్ లైఫ్ మూవీస్ చూడటానికి బాగుంటాయి కానీ వాటిని మన రియల్ లైఫ్ తో రిలేట్ చేసుకోలేం. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాలోని పాత్రలు, సందర్భాలు మనం మన లైఫ్ లో రిలేట్ చేసుకునేలా ఉంటాయి. రశ్మిక ఈ సినిమా కోసం ఇచ్చిన ఇంటర్వ్యూస్ లో "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి సినిమా కొన్నేళ్ల కిందట తాను చూసి ఉంటే తన జీవితం పట్ల తన దృక్పథం మరోలా ఉండేది అని చెప్పారు. 18 నుంచి 25 ఏళ్ల యూత్ ఈ సినిమా చూస్తే తమ లైఫ్ లో కొన్ని విషయాలు నేర్చుకుంటారు. రశ్మిక పర్ ఫార్మెన్స్ చూశాక "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు మరో నాయిక న్యాయం చేయలేదేమో అనిపించింది. తను అంత బాగా పర్ ఫార్మ్ చేసింది. మీరు మూవీ చూస్తున్నంత సేపు రశ్మిక కనిపించదు, భూమా అనే పాత్రనే కనిపిస్తుంది.

## 'ప్రేమంటే ఫన్' ఫుల్ టీజర్



స్ట్రాంగ్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తున్న ప్రియదర్శి రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటే తో రాబోతున్నారు. ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. సుమకనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నరంగ్ నిర్మాణంలో, శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ ట్రిబ్యూట్‌గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ చిత్ర టీజర్‌ను ఈ రోజు లాంచ్ చేశారు. టీజర్‌లో కొత్త పెళ్లి జంట జీవితంలోని సరదా, ప్రేమ, గిల్లికజ్జాల మేళవింపు హిలేరియస్‌గా చూపించారు. పెళ్లి తర్వాత కలల ప్రపంచంలో ఊహించిన ప్రేమకథ, వాస్తవ జీవితంలోని చిన్న చిన్న సమస్యలతో ఎలా మలుపులు తిరుగుతుందో ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. ప్రియదర్శి, ఆనంది జంటగా కనిపించి, కొత్త దంపతుల జీవితంలో జరిగే సన్నివేశాలని అలరించేలా చూపించారు. సుమ కనకాల పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా ఎంట్రీ ఇవ్వడంతో కథలో కొత్త మలుపు వస్తుంది. ఆమె పాత్ర హ్యూమర్ ని మరింత ఎలివేట్ చేసింది. డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ ఈ చిత్రాన్ని సిట్యువేషనల్ హ్యూమర్, మనసుని హత్తుకునే ఎమోషన్స్ తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రేమంటే అనే టైటిల్‌కు తగ్గట్లుగానే, ప్రేమలోని కలలు, వాస్తవాల మధ్య తేడాను చూపిస్తూ టీజర్ ప్రేక్షకులను ఇన్స్టంట్ గా కనెక్ట్ అయ్యింది. ప్రియదర్శి-ఆనంది జంట మధ్య కెమిస్ట్రీ సహజంగా, చూడముచ్చటగా వుంది. సుమ కనకాల ప్రజెన్స్ కట్టిపడేసింది. వెన్నెల కిషోర్ తన సిగ్నేచర్ టచ్‌తో నవ్వులు పంచారు.

04-11pg10.qxd:04-11pg10.qxd 1/1/02 6:05 AM Page 1






# మహిళల వరల్డ్ కప్‌లో.. రన్నింగ్ హీరోయిన్స్

## అగ్రస్థానంలో న్యూజిలాండ్ హోక్లీ

## రెండో ప్లేస్‌లో భారత్ మిథాని

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల ప్రపంచ కప్ అంటేనే అద్యాంతరం ఉత్కంఠ. పరుగులు, ఫోర్లు, సిక్స్‌లు. ఈ వరల్డ్ కప్ టోర్నీలో అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళల వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్ 10లో భారత్ నుండి ఇద్దరికే అవకాశం లభించింది. వీరిలో మిథాలీ రాజ్ రెండో ప్లేస్‌లో ఉండగా, హర్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో ఉంది. ప్రపంచ కప్ చరిత్రలో న్యూజిలాండ్‌కు చెందిన డిఎ హోక్లీ అత్యధిక పరుగులు సాధించి అగ్రస్థానంలో ఉంది. మహిళల క్రికెట్ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన పేర్లలో డెబ్బీ హోక్లీ ఒకరు. హోక్లీ 45 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో పాల్గొని, 42.88 సగటు మరియు 57.16 స్ట్రైక్ రేట్‌తో 1501 పరుగులు చేసింది. ఆమె రెండు సెంచరీలు చేయగా, అత్యధిక స్కోరు అజేయంగా 100. ఆమె 1500 కంటే ఎక్కువ పరుగులు చేసిన మరియు 40 కంటే ఎక్కువ ప్రపంచ కప్ మ్యాచ్‌లలో కనిపించిన మొదటి మహిళగా నిలిచింది. రెండో స్థానంలో ఉన్న మిథాలీ రాజ్ వన్డే ప్రపంచ కప్‌లలో 38 మ్యాచ్‌ల్లో 47.17 సగటుతో 1321 పరుగులు చేసి, 67.67 స్ట్రైక్ రేట్ కలిగి ఉంది. 109 పరుగుల అత్యధిక స్కోరు మరియు బహుళ మ్యాచ్ విన్నింగ్ హాఫ్ సెంచరీలతో సహా రెండు సెంచరీలతో, ఆమె కీలక టోర్నమెంట్లలో భారత బ్యాటింగ్‌కు గుండెకాయగా నిలిచింది.

ముఖ్యంగా, 2005, 2017 లో భారతదేశాన్ని రెండు ఒవిడి ప్రపంచ కప్ ఫైనల్స్‌కు నడిపించిన ఏకైక భారత కెప్టెన్ (పురుష లేదా మహిళా) మిథాలీ. 2017 ప్రపంచ కప్‌లో, ఆమె 409 పరుగులు చేసి, భారతదేశపు టాప్ స్కోరర్‌గా, టోర్నమెంట్‌లో మొత్తం మీద రెండవ అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణిగా నిలిచింది. ఇక 9వ స్థానంలో ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ వన్డే ప్రపంచ కప్‌లలో భారత్ తరపున అతిపెద్ద మ్యాచ్ విన్నర్లలో ఒకరు. ఆమె 26 మ్యాచ్‌లు ఆడి 22 ఇన్నింగ్స్‌లలో 51.52 సగటుతో 876 పరుగులు చేసింది. ఆమె స్ట్రైక్ రేట్ 94.39 ఆమె ఎంత త్వరగా స్కోర్ చేస్తుందో చూపిస్తుంది. ఆమె మూడు సెంచరీలు మహిళల క్రికెట్‌లో అత్యంత ప్రసిద్ధ నాక్‌లలో ఒకటి.

# ఫుట్‌బాల్ పిఎల్.. మాంచెస్టర్ సిటీపై హాలండ్ డబుల్ పవర్



**న్యూఢిల్లీ:** ప్రీమియర్ లీగ్ 2025-26లో బోర్న్‌మోత్‌ను ఓడించి మాంచెస్టర్ సిటీపై హాలండ్ డబుల్ పవర్‌ను సాధించింది. ఈ మ్యాచ్‌లో ఎర్లింగ్ హాలండ్ రెండు గోల్స్‌తో కఠినమైన ముగింపులో మరో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. మాంచెస్టర్ సిటీ 3-1 తేడాతో బోర్న్‌మోత్‌ను ఓడించి ప్రీమియర్ లీగ్‌లో రెండవ స్థానానికి చేరుకుంది. ఎతిహాద్ స్టేడియంలో జరిగిన మొదటి అర్ధభాగంలో విరామ సమయానికి ఈ నార్వేజియన్ రెండుసార్లు గోల్ చేసి, పెప్ గార్డియోలా జట్టుపై 19 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచింది. దీంతో ప్రీమియర్ లీగ్ స్కోరింగ్ చార్టులో 10 ఆటల్లో 13 గోల్స్‌తో అగ్రస్థానంలో ఉన్న హాలండ్, 17వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించింది. హాఫ్‌వే లైన్ దాటి బంతిని ముందుకు తీసుకెళ్లి, ఆపై గోల్‌పై బారెల్ చేసి జోర్జే పెట్రోవిక్‌ను దాటుకుని గోల్ చేశాడు. 25వ నిమిషంలో బోర్న్‌మోత్ టైలర్ ఆడమ్స్ ద్వారా తిరిగి కొట్టాడు. సిటీ గోల్ కీపర్ జియాన్‌లుయిగి డొన్నరుమ్మ బంతిపై క్లీన్ పంచ్ కొట్టలేకపోవడంతో అది ఆడమ్స్ చేతిలో గోల్‌గా నిలిచింది. ఎనిమిది నిమిషాల తర్వాత హాలండ్ సిటీ గోల్‌తో ఆధిక్యంలోకి వచ్చింది. 60వ నిమిషంలో ఫిల్ ఫోడెన్ ఇచ్చిన పాస్‌ను అందుకున్న నికో ఓఖిరైల్లీ, బాక్స్ లోపలి నుంచి గోల్ కొట్టి సిటీ తరపున మూడో గోల్ చేశాడు.

# ఫిడే ప్రపంచ కప్.. తొలి రౌండ్‌లో దివ్య ఓటమి



**న్యూఢిల్లీ:** ఫిడే ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ మొదటి రౌండ్‌లోనే ఓటమిపాలయింది. వైల్డ్‌కార్డ్ ఎంట్రీ పొందిన దివ్య గోవాలో జరిగిన ప్రపంచ కప్ నుండి మొదటి రౌండ్‌లో వరుసగా రెండో ఓటమితో నిష్క్రమించింది. తొలి గేమ్‌లో తెల్లటి పావులతో ఓడిపోయిన 19 ఏళ్ల దివ్య మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్‌కు దాదాపు దూరమైనట్లే. ప్రపంచ కప్ ఛాంపియన్‌లో సజీవంగా ఉండాలంటే గ్రీకు గ్రాండ్ మాస్టర్ స్టామాటిస్ కౌర్కౌలోస్ ఆర్డిటిస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. దేశ్‌ముఖ్ స్టామాటిస్‌ను అధిగమించడానికి తన శాయశక్తులా ప్రయత్నించినా కానీ చివరికి 73మూవ్‌ల మారథాన్ గేమ్‌లో ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది, ఎండ్‌గేమ్‌లో ఆమె ప్రత్యర్థి అదనపు బంటు తేడాను తెచ్చిపెట్టింది.

మరోపక్క అనుభవజ్ఞులైన సూర్య శేఖర్ గంగూలీ, గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వానీ, గ్రాండ్ మాస్టర్ కార్తీక్ వెంకట్రామన్ సునాయాస విజయాలు సాధించగా, ఎం ప్రాణేష్ డ్రాగా ఆడి రెండవ రౌండ్‌కు చేరుకున్నాడు. అలాగే ఐఎం అరోన్యక్ ఘోష్ పోలాండ్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్ మాటియుజ్ బార్టెల్‌ను ఓడించి మొదటి రౌండ్‌లో టైబ్రేకర్‌ను సాధించాడు. 42 ఏళ్ల గంగూలీ తిరిగి ఆడుతున్నప్పుడు, తొలి ఆటలో ఓడిపోయిన తర్వాత అహ్మద్‌జాదా స్కోరును సమం చేయడానికి రిస్క్‌లు తీసుకోవాల్సి వచ్చింది. కేవలం 28 కదలికల తర్వాత ప్రత్యర్థిని ఓడించి రెండవ రౌండ్‌కు చేరిన మొదటి భారతీయుడు అయ్యాడు.

# చెన్నై ఓపెన్ విజేత జానిస్



**న్యూఢిల్లీ:** చెన్నై ఓపెన్ 2025 విజేతగా జానిస్ ట్జెన్ తొలి డబ్ల్యూటిఎ టైటిల్ గెలుచుకుంది. ఓపెన్ చెన్నైలో జానిస్ తన తొలి డబ్ల్యూటిఎ టూర్ సింగిల్స్ ట్రోఫీతో తన బ్రేక్ అవుట్ సీజన్‌ను ముగించింది. 2002లో పట్టాయా సిటీలో ఏంజెలిక్ విడ్జాజా విజయం తర్వాత ఈ స్థాయిలో మొదటి ఇండోనేషియా ఛాంపియన్‌గా నిలవడం ఇదే మొదటిసారి. సరిగ్గా రెండు గంటల్లో నాల్గవ సీడ్ జెన్ 6-4, 6-3 తేడాతో ఏడో సీడ్ ఆస్ట్రేలియన్ కింబర్లీ బిరెల్‌పై గెలిచింది. 3 గంటల 24 నిమిషాల పాటు సెమీఫైనల్‌లో బిరెల్ చైనీస్ తైపీకి చెందిన జోవన్నా గార్లాండ్‌ను అధిగమించి, నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంది. థాయిలాండ్‌కు చెందిన లాన్లానా తరారుడీని రెండు గంటల 24 నిమిషాల్లో ఓడించిన జెన్, తన డబుల్స్ డ్యూటీని తన స్వదేశానికి చెందిన అల్డిలా సుట్జియాడితో కలిసి తెల్లవారుజామున 1 గంటలకు పూర్తి చేసింది. ఫైనల్ మొదటి సెట్‌లో, బిరెల్ యొక్క దారుణమైన బ్రేక్ పాయింట్ మార్పిడి -12 లో 1 మాత్రమే కావడం విశేషం. ఆమె వెంటనే సర్వ్‌ను వదులుకున్నా కానీ ట్జెన్ ప్రారంభ సర్వీస్ గేమ్‌లో ఆమెకు రెండు బ్రేక్ పాయింట్లు ఉండటంతో వెంటనే సమం చేసే అవకాశం లభించింది. అత్యంత కీలకమైన దశలో ఆమె ట్జెన్‌ను 0-40 నుండి 18 నిమిషాల పాటు సాగిన డ్యూస్‌లోకి లాగింది. ట్జెన్ నుండి డ్రాప్ షాట్‌ను బిరెల్ ఏకైక బ్రేక్ పాయింట్‌ను గోల్‌గా మార్చి 3-3తో సమం చేసింది. అయితే 65 నిమిషాల తొలి సెట్‌ను ముగించిన తర్వాత, ట్జెన్ రెండవ సెట్‌లో 4-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్‌లో నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసిన ట్జెన్ ఎనిమిదో గేమ్‌లో రెండు కీలకమైన మొదటి సర్వ్‌లను కనుగొని బ్రేక్ పాయింట్‌ను కాపాడుకుని 5-3తో విజయం సాధించింది.

# అఫ్ఘానిస్థాన్ విజయం.. జింబాబ్వేపై 3-0తో సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్తాన్ జట్టు జింబాబ్వేను వారి సొంత గడ్డపై ఊడ్చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. జింబాబ్వేలో జరిగిన నామమాత్రపు మూడో మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో ఆఫ్ఘన్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 210 పరుగులు చేసింది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (92), ఇబ్రహీం జద్రాన్ (60) చెలరేగారు. ఆఖర్లో సెదిఖుల్లా అటల్ (35, నాటౌట్) సైతం మ ఎరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే బౌలర్లలో ఈవాన్స్ 2, నగరవ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే సైతం అద్భుతంగా పోరాడింది. నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి 201 పరుగులకు ఆలౌట్ అయింది. సికందర్ రజా (51), బ్రియాన్ బెన్నెట్ (47), ర్యాన్ బర్ల్ (37), ముసేకివా (28) పోరాడారు. ఆఫ్ఘనిస్తాన్ బలర్లలో అహ్మద్ జాయ్ 3, ఫజల్ హక్ ఫరూఖీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ తలో 2 వికెట్లు, ముజీబ్, నబీ చెరో వికెట్ తీశారు. కాగా ఈ సిరీస్‌కు ముందుకు ఇరు జట్లు మధ్య జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.





# తులం బంగారం రూ.1.23 లక్షలు!



## అదేదారిలో వెండి ధరలూ తగ్గుముఖం

**ముంబయి, నవంబరు 3:** బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు వంటి అంశాలు పసిడి ధరల పతనానికి కారణమయ్యాయి. తులం (10 గ్రాములు) 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.25 లక్షలు దాటి రికార్డు సృష్టించగా, ప్రస్తుతం అది రూ.1.23 లక్షల వద్ద స్థిరపడింది. అక్టోబర్ నెలలో ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరిన తర్వాత ఈ తగ్గుదల నమోదైంది.

రష్యాఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడం, ట్రంప్‌జిన్‌పింగ్ చర్చలు సానుకూలంగా సాగడం, దేశంలో పండుగల సీజన్ ముగియడం వంటి పరిణామాలు స్వల్పకాలంలో బంగారంపై ప్రతికూల ప్రభావం చూపాయని పీఎల్ క్యాపిటల్ డైరెక్టర్ సందీప్ రైచురా విశ్లేషించారు. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర గరిష్ట స్థాయి నుంచి 4,000 డాలర్ల స్థాయికి పడిపోయిందని వెల్త్ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ సీఈఓ స్నేహ జైన్ తెలిపారు. డిసెంబర్ నాటికి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. రెండు వారాల పాటు ఒడిదుడుకులకు లోనైన వెండి, ఇప్పుడు స్థిరత్వం దిశగా పయనిస్తోంది. అక్టోబర్‌లో కేజీ వెండి ధర రూ.2 లక్షలు దాటగా, ప్రస్తుతం రూ. 1.66 లక్షలకు తగ్గింది. ఈ ధర మరింత తగ్గే అవకాశం ఉందని స్నేహ జైన్ అభిప్రాయపడ్డారు. అయితే, భవిష్యత్తులో ధరల తగ్గుదల అనేది స్థూల ఆర్థిక డేటాపై ఆధారపడి ఉంటుందని ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు లోహాల మార్కెట్‌ను ప్రభావితం చేశాయని వెంచురా కమోడిటీస్ హెడ్ ఎన్ఎస్ రామస్వామి పేర్కొన్నారు. అందువల్ల, పసిడి ధరలలో ఊహించని మార్పులు జరిగే ఆస్కారం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి బేస్ దిగుమతి ధరలను తగ్గించింది. బంగారం దిగుమతి ధరను 10 గ్రాములకు 42 డాలర్లు, వెండి దిగుమతి ధరను కేజీకి 107 డాలర్ల చొప్పున తగ్గించింది. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో ధరలను స్థిరంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఐటి రిటర్నులు జాప్యం అయితే జరిమానాతో చాన్స్




**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఆదాయపన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువు ముగిసింది. సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వం గడువును సెప్టెంబర్ 16 వరకు పొడిగించినప్పటికీ, చాలామంది ఆ సమయానికి రిటర్నులు సమర్పించలేకపోయారు. అయితే, అలాంటి వారికి ఆదాయపన్ను శాఖ మరో అవకాశం కల్పిస్తోంది. జరిమానాతో కూడిన బిలేటెడ్ రిటర్న్ దాఖలు చేయడానికి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు గడువు ఉంది. ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసేవారు తప్పనిసరిగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 234ఎఫ్ ప్రకారం, పన్ను చెల్లింపుదారుడి వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉంటే రూ.1,000, అంతకు మించితే రూ.5,000 జరిమానా విధిస్తారు. కేవలం జరిమానా మాత్రమే కాకుండా, చెల్లించాల్సిన పన్ను బకాయిలపై సెక్షన్ 234ఏ కింద నెలవారీగా 1 శాతం చొప్పున వడ్డీ కూడా కట్టాల్సి ఉంటుంది. గడువు ముగిసిన నాటి నుంచి రిటర్నులు దాఖలు చేసే తేదీ వరకు ఈ వడ్డీని లెక్కిస్తారని పన్ను నిపుణులు చెబుతున్నారు. జరిమానా, వడ్డీలే కాకుండా ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం వల్ల మరికొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. గడువులోగా ఫైల్ చేస్తే పన్ను చెల్లింపుదారులు తమకు అనుకూలమైన పాత లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. కానీ గడువు దాటితే తప్పనిసరిగా కొత్త పన్ను విధానంలోనే రిటర్నులు సమర్పించాల్సి ఉంటుంది. వ్యాపార, మూలధన నష్టాలను తర్వాతి ఆర్థిక సంవత్సరాలకు బదిలీ (క్యారీ ఫార్వర్డ్) చేసుకునే అవకాశాన్ని కూడా కోల్పోతారు. ఇప్పటికే రిటర్నులు దాఖలు చేసి, అందులో ఏవైనా తప్పులు దొర్లినా లేదా కొన్ని ఆదాయ వివరాలను పొరపాటున పేర్కొనకపోయినా వాటిని సరిదిద్దుకునేందుకు రివైజ్డ్ రిటర్న్ దాఖలు చేయవచ్చు. వీటికి కూడా డిసెంబర్ 31 వరకే గడువు ఉంది. ఈ సవరణ రిటర్నులను ఎన్నిసార్లయినా దాఖలు చేసుకోవచ్చు మరియు దీనికి ఎలాంటి జరిమానా ఉండదు. ఈఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అయి ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఒకవేళ డిసెంబర్ 31 గడువును కూడా అందుకోలేకపోతే అప్‌డేటెడ్ రిటర్న్ (ఐటీఆర్‌యూ) ఒక్కటే మార్గం. అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 48 నెలల వరకు దీన్ని దాఖలు చేయవచ్చు. అయితే, దీనికి చెల్లించాల్సిన అదనపు పన్ను, జరిమానాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఏదేమైనా, ఆలస్యమైనప్పటికీ రిటర్నులు దాఖలు చేయడం తప్పనిసరి. ఎందుకంటే రుణాలు, వీసా ప్రాసెసింగ్ వంటి వాటికి ఐటీఆర్ పత్రాలు కీలకమైన రుజువుగా పనిచేస్తాయి. రిటర్నులు దాఖలు చేయని వారికి ఆదాయపన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చే అవకాశం కూడా ఉంటుంది.

# మిల్లీనియల్స్‌లో కృత్రిమ మేథ భయాలు!

**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశవ్యాప్తంగా కార్యాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగుల్లో కొత్త ఆందోళన మొదలైంది. రానున్న మూడు నుంచి ఐదేళ్లలో ఏఐ కారణంగా తమ ఉద్యోగాలు కోల్పోతామని దేశంలోని దాదాపు 50 శాతం మంది మిల్లీనియల్స్ భయపడుతున్నట్లు గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సోమవారం ఒక నివేదిక విడుదలచేసింది. పని ప్రదేశాల్లో ఏఐ ప్రభావం, దానికి భారత ఉద్యోగులు ఎలా అలవాటు పడుతున్నారనే అంశంపై ఈనివేదిక సమగ్రంగా విశ్లేషించింది. ఆందోళనలు ఉన్నప్పటికీ, ఉత్పాదకతను, ఆవిష్కరణలను పెంచే సాధనంగా ఏఐను ఉపయోగించుకోవడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని, వారిలో సానుకూల దృక్పథం పెరుగుతోందని కూడా ఈ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని 54 శాతం ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలు ఏఐను పైలట్ లేదా మధ్యంతర దశలో అమలు చేస్తున్నాయని నివేదిక తెలిపింది. ఇది సాంకేతికత ఆధారిత సమర్థవంతమైన పని వాతావరణం వైపు సాగుతున్న ప్రగతిని సూచిస్తోంది. అయితే, ప్రతి పది మంది ఉద్యోగులలో నలుగురు (40శాతం) తమ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేయగలదని భావిస్తున్నారు. ఈ భయం కేవలం యువతకే పరిమితం కాలేదని, అనుభవంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఉద్యోగులలోనూ కనిపిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏఐ వల్ల ఉద్యోగం పోతుందని భయపడుతున్న వారిలో 40 శాతం మంది తమ ప్రస్తుత కంపెనీని విడిచి వెళ్లాలని ఆలోచిస్తున్నట్లు తేలింది. ఇది హెచ్‌ఆర్ విభాగాలకు, కంపెనీల ఉన్నత యాజమాన్యాలకు ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. ఈ నివేదికపై గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈఓ బల్బీర్ సింగ్ మాట్లాడుతూ, "సంస్థలు ఏఐ అమలులో ముందుకు సాగుతున్నప్పుడు, మానవ సామర్థ్యాలను దెబ్బతీయకుండా, వాటిని మరింత మెరుగుపరిచే వ్యూహాలను నాయకులు రచించాలి. సంస్థాగత ప్రతిఘటన, ఉద్యోగుల సంసిద్ధత ప్రస్తుతం ఎదురవుతున్న ప్రధాన అడ్డంకులని వివరించారు. ఆసక్తికరంగా ఏఐను ఇంకా ఏమాత్రం అవలంబించని కంపెనీలలో పనిచేస్తున్న 57 శాతం మంది ఉద్యోగులు అభద్రతాభావంతో ఉన్నట్లు నివేదిక గుర్తించింది. అదే సమయంలో ఏఐ వినియోగంలో ఆధునిక దశలో ఉన్న కంపెనీలలో కేవలం 8 శాతం మంది మాత్రమే అభద్రతతో ఉన్నట్లు తేలింది. "సంస్థలు తమ కార్యకలాపాల్లో ఏఐ కోసం వాస్తవ వినియోగాలను గుర్తించి, ఆ కార్యక్రమాలలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి. వారి నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ఈ మార్పును తట్టుకుని నిలబడగలరుని బల్బీర్ సింగ్ సూచించారు.





వాణిజ్యం

# టాటాట్రస్ట్ సభ్యునిగా మెహ్లీమిస్త్రీకి ఉద్వాసన

## న్యాయపోరాటానికి దిగిన మిస్త్రీ

**ముంబయి, నవంబరు 3:** టాటా గ్రూప్ దాతృత్వ సంస్థ టాటా ట్రస్ట్స్‌లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీకి టాటా ట్రస్ట్స్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. టాటా గ్రూప్‌నకు చెందిన మూడు కీలక దాతృత్వ ట్రస్ట్‌లకు జీవితకాల ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీని పునర్నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించలేదు. టాటా ట్రస్ట్స్ చైర్మన్ నియోల్ టాటా, మరో ఇద్దరు ట్రస్టీలు మిస్త్రీ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో మిస్త్రీ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ముంబై ఛారిటీ కమిషనర్ వద్ద కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీ 2022లో టాటా ట్రస్ట్స్‌కు ట్రస్టీగా నియమితులయ్యారు. అయితే, ఆయన మూడేండ్ల పదవీకాలం గతనెల 28తో ముగిసింది. దీంతో ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీ మూడేండ్ల పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన పునర్నియామకం చేపట్టారు. ఇందుకోసం అనుమతిని కోరుతూ ఇతర ట్రస్టీలకు టాటా ట్రస్ట్స్ సీఈఓ ఇటీవలే ఒక సర్క్యులర్ పంపారు. అయితే, ఈ ప్రతిపాదనను ట్రస్టీలు నోయల్ టాటా, టీవీఎస్ మోటర్ కంపెనీ చైర్మన్ ఎమిరేట్స్ వేణు శ్రీనివాసన్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి విజయ్ సింగ్‌లు వ్యతిరేకించారు.ఇదేసమయంలో సిటిబ్యాంక్ ఇండియా మాజీ సీఈవో ప్రమిత్‌ఝవేరి,ముంబైకి చెందిన న్యాయవాది డారియస్ ఖంబాట, పుణెకు చెందిన ఫిలంత్రోఫిస్ట్ జహంగీర్ హెచ్‌సీ జహంగీర్‌లు మిస్త్రీకి మద్దతు పలికారు.అయినప్పటికీ మిస్త్రీపునర్నియామకానికి ఆమోదం లభించలేదు.

# వరుస నష్టాలకు బ్రేక్

## బ్యాంకులు, రియాల్టీల మద్దతుతో సెన్సెక్స్, నిఫ్టీ ర్యాలీ

**ముంబయి, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండ్రోజుల వరుస నష్టాలకు సోమవారం బ్రేకులు వేశాయి. తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో చివరికి స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలనుంచి సూచీలు కోలుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈసెన్సెక్స్ 39.78 పాయింట్లు లాభపడి 83,978.49 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 41.25 పాయింట్ల లాభంతో 25,763.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలో నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్, ఆ తర్వాత కోలుకుని ఒక దశలో 84,127 గరిష్ఠ స్థాయిని కూడా తాకింది. నిఫ్టీ రోజంతా 25,700 నుంచి 25,800 పాయింట్ల శ్రేణిలో కదలాడింది. 25,66025,700 స్థాయి వద్ద బలమైన మద్దతు లభించడంతో నష్టాల నుంచి బయటపడింది. కీలక అంతర్జాతీయ గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మార్కెట్ సానుకూలంగానే ఉందని వారు విశ్లేషించారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో మారుతీ సుజుకీ 3 శాతానికి పైగా నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. టైటాన్ కంపెనీ, బీఈఎల్, టీసీఎస్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ వంటి షేర్లు కూడా నష్టపోయాయి. మరోవైపు, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధాన లాభాల్లో కొనసాగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.77 %, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.72 చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.92 % పెరిగి ర్యాలీకి నాయకత్వం వహించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా 5 % మేర లాభపడగా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా లాభాల్లో ముగిశాయి. మెటల్, రియాల్టీ సూచీలు కూడా 2% వరకు పెరిగాయి. దేశీయంగా కొత్త సానుకూల అంశాలు ఏవీ లేకపోవడంతో అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారని, అయినప్పటికీ కొన్ని రంగాలలో కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు గ్రీన్‌లో ముగిశాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.